


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

17-11-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 289 పేజీలు: 10+4 వెల: 8.00

ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు: వివేక్ రామస్వామి

5లో

శిరోమణి అకాలీదళ్ చీఫ్ సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా

# మానవవనరులు పెరగాలి



శనివారం ఢిల్లీలో జరిగిన లీడర్‌షిప్ సమ్మిట్‌లో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు

## ఇంటికి కనీసం ఇద్దరు పిల్లలుండాలి..

## 'బ్రేక్ సైలెన్స్.. టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్' అనే నినాదం ఇస్తున్నా

## ఎన్డీయేతో ప్రయాణం సుదీర్ఘంగా సాగుతుంది

## ఢిల్లీలో సీఎం చంద్రబాబు

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో,రాష్ట్రంలో మావనవనరుల పునరుత్పాదన అధికం కావాల్సి ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.ఇంటికి ఇద్దరు పిల్లలు తప్పని సరి అన్నారు.దేశరాజధాని ఢిల్లీలో జరుగుతున్న హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సదస్సులో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ టెలీకాం రంగంలో డీరెగ్యులేషన్ వల్ల పురోగతి ఉంటుందని రిపోర్ట్ ఇచ్చామని.. దాన్ని అమలు చేయడం వల్ల టెలీకాం రంగం వృద్ధి చెందిందని తెలిపారు.దక్షిణాది జనాభా అంశంపై సీఎం మాట్లాడుతూ గతంలో నేను బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌట్ ఎయిడ్స్ అనే నినాదాన్ని ఇచ్చాను. ఇప్పుడు బ్రేక్ సైలెన్స్ టాక్ ఎబౌట్ పాపులేషన్ మేనేజ్మెంట్ అని పిలుపునిస్తున్నాను. ఇప్పుడు చైనా, జపాన్ సహా అనేక ప్రపంచ దేశాల్లో వయోధికులు ఎక్కువైపోయారు. ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమస్య ప్రారంభమైంది. ఫెర్టిలిటీ రేటు ఇక్కడ తగ్గిపోతోంది. సాధారణంగా ఇది 2.1కంటే ఎక్కువగా ఉంటే సమస్య ఉండదు. ప్రస్తుతం బోర్డర్ లైన్‌లో జననాల రేటు ఉంది. ఇది కాస్త తగ్గితే జపాన్, చైనా మాదిరి సమస్య మొదలవుతుంది. భారతదేశంలో 145 కోట్ల జనాభా ఉంది. పాపులేషన్ మేనేజ్మెంట్ చేస్తే ప్రపంచంలో మనల్ని కొట్టేవారే ఉండరు. మనం సరిగా ప్లాన్ చేస్తే 3040 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలో అన్ని మూలలకు వెళ్లి పనులు చేస్తారు. భారతదేశానికి ఆదాయం తీసుకొస్తారు. బ్రిటీష్ వాళ్లు ఎలాగైతే భారత్‌కు వచ్చి పరిపాలించారో, మనం కూడా అలాగే ప్రపంచదేశాలకు వెళ్లి ఆ దేశాలను ఏలవచ్చు. ఒకప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయకుండా నిబంధనలు పెట్టాను. ఇప్పుడు ఆ నిబంధన తొలగించాను. కనీసం ఇద్దరు పిల్లలు ఉంటే తప్ప పోటీకి అర్హత లేదని పెట్టాలి ఇప్పుడు అంటూ నవ్వుతూ చెప్పారు సీఎం. సోషల్ మీడియాలో వేధించే సైకోలను నియంత్రించాల్సిన అవసరం >>2

# రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు



## మంత్రి గొట్టిపాటి రవికుమార్

**విజయవాడ, నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎన్డీయే అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో 40వేల విద్యుత్ కనెక్షన్లు ఇచ్చాం. శాసనసభ్యుల డిమాండ్ దృష్ట్యా మరిన్ని ఇస్తాం. ట్రాన్స్‌ఫార్మర్లు, మెటీరియల్‌కు టెండర్లు పిలిచాం. అవసరమైన చోట సబ్‌స్టేషన్లు నిర్మిస్తాం అని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం బిల్లు-2024పై శాసనసభలో జరిగిన చర్చకు మంత్రి సమాధానమిచ్చారు. అనంతరం ఈ బిల్లును సబ ఆమోదించింది. అనంతరం మంత్రి రవికుమార్ అసెంబ్లీ మీడియా పాయింట్ దగ్గర మాట్లాడుతూ చంద్రబాబు 2019లో మిగులు విద్యుత్తుతో రాష్ట్రాన్ని జగన్‌కు అప్పగించారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం ఒక్క మెగావాట్ కూడా కొత్తగా ఉత్పత్తి చేయలేదు. ఆ ప్రభుత్వంపై నమ్మకం లేక పెట్టుబడిదారులంతా వెళ్లిపోయారు. ఒప్పందాలు రద్దు చేసుకోవాలంటూ వారిని మారణాయుధాలతో భయపెట్టారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు అదనపు ఖర్చు కాకుండా చూస్తాం. ఫెర్రో ఎల్లాయిస్ పరిశ్రమకు రాయితీలిచ్చే అంశం పరిశీలనలో ఉంది. ఫైలు ముఖ్యమంత్రికి పంపాం అని మంత్రి వివరించారు. చర్చలో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ 2019లో జగన్ అధికారంలోకిరాగానే ప్రజల నడ్డివిరిచారు. అనేక సార్లు విద్యుత్‌ఛార్జీలు పెంచారు. అంతకు ముందు రూ.వెయ్యిబిల్లు చెల్లించేవారు >>2

# గరంగరంగా 'జీరో' అవర్



## ఎమ్మెల్యేల వ్యాఖ్యలు, విమర్శలతో వేడెక్కిన అసెంబ్లీ

## గత ప్రభుత్వంపై విరుచుకుపడిన పలువురు ఎమ్మెల్యేలు

## టిడ్కో ఇళ్లు శిథిలస్థితికి చేరాయని సభ్యుల విమర్శ



**విజయవాడ నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు శనివారం 5వ రోజు గరంగరంగానే సాగాయి.వివిధ బిల్లుపై చర్చలు, జీరో అవర్ తదితర సందర్భాల్లో ఎన్డీఏ కూటమి ఎంఎల్ఏలు గత ప్రభుత్వ విధానాలపై విరుచుకుని పడ్డారు. కొన్ని కీలక బిల్లులను ప్రభుత్వం ప్రవేశపెట్టింది. జీరో అవర్‌పై ఏపీ శాసనసభలో వాదోపవాదాలు జరిగాయి జీరో అవర్ డ్రైవర్ లేని కారులా తయారైందని తెదేపా ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సమస్యలను మంత్రులెవరు రాసుకుంటున్నారో తెలియడం లేదని ఆరోపించారు. దీంతో సమస్యలను తాను రాసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు సమాధానమిచ్చారు. వాటిని పరిష్కరించిన తర్వాత సభ్యులకు సమాచారమిస్తామని చెప్పారు. మరోవైపు కూన రవి కుమార్ ఆఖరి వరుసలో కూర్చోవడం వల్ల ముందు జరిగేది తెలియడం లేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు చమక్కులు విసిరారు. సభ్యులు వివిధ అంశాలపై ప్రశ్నించేటప్పుడు సుదీర్ఘ ఉపన్యాసాలు అవసరం లేదని స్పీకరు చింతకాయల అయ్యన్న పాత్రుడు వ్యాఖ్యానించారు.సభలో జీరో అవర్‌పై సభ్యులు ప్రశ్నలేవదీసినప్పుడు స్పీకరు అయ్యన్నపాత్రుడు చాలా హుందాగా వ్యవహరించారు.సమావేశం ప్రారంభం కాగానే ఆయా నియోజకవర్గాల సమస్యలను జీరో అవర్‌లో ప్రస్తావిస్తే,వాటిని తెలుసుకుని మంత్రులు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని వెల్లడించారు. ఇటీవల మరణించిన మాజీ సభ్యులకు సంతాపం తెలిపారు. 2024-25 బడ్జెట్ డిమాండ్స్, గ్రాంట్స్‌పై మంత్రులు ఈరోజు వివరణ ఇచ్చారు.. ఆర్ అండ్ బి ఇండస్ట్రీస్, జల వనరులు, వ్యవసాయం, సివిల్ సప్లై, హౌసింగ్ శాఖల గ్రాంట్స్‌పై ఆయాశాఖల మంత్రులు వివరణ ఇచ్చారు. అనంతరం ప్రధానమంత్రి అవాస్ యోజన ద్వారా ఏపీ టిడ్కో ఆధ్వర్యంలో నిర్మించిన ఇళ్లపై సభలో చర్చ జరిగింది. మండపేట నియోజకవర్గాన్ని రాజమహేంద్రవరం కేంద్రంగా ఏర్పాటు అయిన తూర్పుగోదావరి జిల్లాలో విలీనం చేయాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. శనివారం జీరో అవర్‌లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జిల్లాలు పునర్విభజన చేపట్టారన్నారు. అప్పట్లో మండపేటను అమలాపురం కేంద్రంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఏర్పాటు చేశారన్నారు. దీంతో ప్రజలు దీనిపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారన్నారు. వైసీపీ, టీడీపీ, బీజేపీ, జనసేన, తదితర పార్టీలు కలిసి అమలాపురంలో విలీనాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. తమను రాజమహేంద్రవరంలో విలీనం చేయాలంటూ పెద్ద ఎత్తున నిరసన ఆందోళనలు ఉద్యమాలు చేశారని అన్నారు. అప్పటి మండపేట వైసీపీ ఇంచార్జ్ స్వార్థంతో మండపేటను అమలాపురంలో కలిపారని ఆరోపించారు. అమలాపురంలో ఆయనకు ఆస్తులు ఉండడంతో ఈ నియోజకవర్గాన్ని ఆ జిల్లాలో విలీనం చేశారని విమర్శించారు. కాగా మండపేట నియోజవర్గం నుండి అమలాపురం వెళ్లాలంటే 70 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుందన్నారు. రాజమహేంద్రవరం అయితే కేవలం 18 కిలోమీటర్లు చేరుకోవచ్చని తెలిపారు.జీవన >>2



# గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ

## మంత్రి బిసి జనార్ధన రెడ్డి

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ధ్వంసమైన రహదారులన్నింటికి సంబంధించి మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం నిధులు కేటాయిస్తోందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి శాసనసభలో తెలిపారు. సీఎం చంద్రబాబు సూచనల మేరకు సంక్రాంతి నాటికి గుంతల రహిత రహదారులే లక్ష్యంగా మరమ్మతు పనులను వేగవంతం చేసేందుకు 3 జీవోలను సైతం విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. అదే సమయంలో వేగంగా రోడ్ల మరమ్మతులను పూర్తి చేయడానికి 7రోజుల వ్యవధిలో షార్ట్ టర్మ్ టెండర్లు కూడా ఆహ్వానిస్తోన్నట్లు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. రాష్ట్రంలో రోడ్లను గుంతల రహిత రహదారులు మార్చడానికి, అదే విధంగా రాష్ట్ర హైవేలు, జిల్లా ప్రధాన రహదారుల వెంబడి పెరిగిన ముళ్ల కంపలను తొలగించడానికి మొత్తంగా రూ.210 కోట్లు ఇప్పటికే కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే 1839పనులకు గానూ 198.84కోట్లు కేటాయించగా, >>2



# 3 దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 16:** మూడుదేశాల్లో ఐదు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు,సదస్సుల్లో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శని వారం బయలుదేరి వెళ్లారు. నైజీరియా, బ్రెజిల్, గయానాల్లో మోడీ పర్యటనకు వెళుతున్న సంగతి తెలిసిందే. అలాగే బ్రెజిల్‌లో జరిగే జి20సదస్సులో కూడా ఆయన >>2

# ర్యాగింగ్‌కు బిటెక్ విద్యార్థి బలి

## పుట్టపర్తి సంస్కృతి ఇంజినీరింగ్ కాలేజీలో ఘటన

## చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

## మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ధర్నా



ప్రేమ సాయి (ఫైల్)

**హిందూపురం టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త:** పుట్టపర్తిలోని సంస్కృతి ఇంజనీరింగ్ కాలేజీలో బీటెక్ సెకండియర్ చదువుతున్న ప్రేమ సాయి 20 ర్యాగింగ్ కు బలయ్యాడు ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి హిందూపురం పట్టణానికి చెందిన ప్రేమ సాయి పుట్టపర్తి లోని సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ సెకండియర్ చదువుతున్నాడు ప్రేమ సాయికి కుడి చేతికి దెబ్బ తగిలింది ఈ క్రమంలో కళాశాలలో తోటి విద్యార్థులు ప్రేమ సాయిని హేళన చేసి మాట్లాడగా దానికి ప్రేమ సాయి ఇలా మాట్లాడకండి అంటూ వారించాడు ఆ విద్యార్థులు అలాగే హేళన చేసి మాట్లాడుతుండడంతో ప్రేమ సాయి ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేశాడు ఈ క్రమంలో మాపై ప్రిన్సిపల్కు ఫిర్యాదు చేస్తావా అంటూ ముగ్గురు విద్యార్థులు ప్రేమ సాయిని కొట్టారు ఇరువురి మధ్య మరోసారి వాగ్వివాదం జరగడంతో రెండు రోజుల క్రితం ముగ్గురు విద్యార్థులు కలిసి ప్రేమ సాయిని దారుణంగా చితకబాదారు ఈ క్రమంలో ప్రిన్సిపాల్ కు వెళ్లి చెప్పగా నువ్వు హాస్టల్ కి వెళ్లి విశ్రాంతి తీసుకో అంటూ ప్రిన్సిపల్ సలహా ఇచ్చి పంపించేశాడు అయితే మూగదెబ్బలకు గురైన ప్రేమ సాయి నొప్పిని భరించలేక హిందూపురంలోని తల్లి దండ్రుల వద్దకు వచ్చేశాడు తల్లిదండ్రులు ఏమైందని ప్రేమ సాయిని ప్రశ్నించగా నాకు తలనొప్పిగా ఉందంటూ సమాధానం ఇచ్చాడు తల్లిదండ్రులు వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుడు దెబ్బలు తగిలాయి అంటూ చెప్పడంతో ప్రేమ సాయి అసలు విషయం బయటపెట్టాడు ఈ క్రమంలో చికిత్స పొందుతూ ప్రేమ సాయి మృతి శుక్రవారం మృతి చెందాడు అయితే విద్యార్థులు కొట్టిన దెబ్బలకే తమ కుమారుడు మృతి చెందాడు అని విద్యార్థి తల్లిదండ్రులు బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ శనివారం మృతదేహంతో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో ధర్నా నిర్వహించారు అనంతరం ప్రేమ సాయి తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద మీడియాతో మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే కళా శాలలో గొడవ జరిగిందని వారు ఆపి ఉంటే పరిస్థితి ఇంతవరకు వచ్చేది కాదని మా కుమారుడి మృతికి కళాశాల యజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ఆరోపిస్తూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలి అంటే కళాశాలపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షుడు బాబావలి ఆధ్వర్యంలో ఆసుపత్రి వద్ద మృతదేహంతో ధర్నా నిర్వహించారు.

# వైఎస్సార్సీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. సజ్జల గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహా దారుగా వ్యవహరించారు.దాదాపు జగన్ తర్వాత పార్టీపై పట్టు ఉన్న నేతగా గుర్తిం పులోకి వచ్చారు.పార్టీ,ప్రభుత్వం తీసుక్నా వివాదాస్పద నిర్ణయాల వెనుక ఆయన ఉన్నారనే విమర్శలు ఎదుర్కొన్నారు. ఈ నేప థ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి అనంతరం, వైకాంగ్రెస్ పార్టీ అధినేత జగన్ >>2



శనివారం హైదరాబాద్‌లోని ఎఐజి ఆసుపత్రిలో రామ్మూర్తి నాయుడు భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు, ఎన్వీ రమణ తదితరులు

# సిఎం చంద్రబాబు సోదరుడు రామ్మూర్తి నాయుడు కన్నుమూత

## మహారాష్ట్ర పర్యటన రద్దు చేసుకొని హైదరాబాద్ వచ్చిన చంద్రబాబు

## ఆసుపత్రికి వచ్చి నివాళులర్పించిన చంద్రబాబు, మాజీ సిజెఐ ఎన్‌వి రమణ, బాలకృష్ణ, లోకేష్, రోహిత్ ప్రభృతులు

## నేడు నారావారిపల్లెలో రామ్మూర్తి అంత్యక్రియలు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), నవంబరు 16 ప్రభాతవార్త:** ఎపి సిఎం నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడు అనారోగ్యంతో కన్నుమూశారు. గతకొంత కాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రామ్మూర్తి నాయుడు ఈనెల 14వ తేదీన గుండెపోటుతో గచ్చిబౌలిలోని ఎఐజి ఆసుపత్రిలో చేరారు. ఆసుపత్రిలో వెంటిలేటర్ మీద ఉండి చికిత్స పొందుతున్న రామ్మూర్తి నాయుడుకు శనివారం ఉదయం తీవ్ర స్థాయిలో గుండెపోటు రాగా, ఆయన్ను కాపాడేందుకు ఆసుపత్రి డాక్టర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. శనివారం మధ్యాహ్నం 12.45 గంటల ప్రాంతంలో రామ్మూర్తి నాయుడు తుదిశ్వాస విడిచారు. తమ్ముడి మరణవార్త తెలిసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఢిల్లీ నుంచి నగరానికి చేరుకొని,నేరుగా సాయంత్రం ఎఐజి >>2

# తమిళనటి కస్తూరి అరెస్టు

## గచ్చిబౌలిలో అజ్ఞాతంలో ఉండగా నిర్బంధించిన చెన్నై పోలీసులు



**హైదరాబాద్, నవం బరు 16, ప్రభాతవార్త:** తెలుగుజాతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసి, పోలీసు కేసుల్లో ఇరుక్కుని వారం రోజులుగా తప్పించుకు తిరుగుతున్న తమిళనటి కస్తూరి ఎట్టకేలకు అరెస్టయ్యింది. హైదరాబాద్‌లో ఆమెను శనివారం రాత్రి చెన్నై పోలీ సులు అరెస్టు చేశారు. గచ్చిబౌలిలో తన స్నేహితుల ఇంట్లో రహస్యంగా వుంటున్న ఆమె గురించి పక్కా సమాచారం అందుకున్న చెన్నై >>2

# వెంకన్న ఆస్తుల పరిరక్షణ కీలకం

## తొలి సమావేశంలోనే చర్చించి నిర్ణయం తీసుకునే దిశగా కార్యాచరణ



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ప్రపంచంలోనే అత్యంత సంపన్నవంతమైన దేవుడిగా ఖ్యాతిచెంది 5,100కోట్ల రూపాయలు వార్షిక బడ్జెట్ రూపొందించుకున్న హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తలమండలి దేవుని ఆస్తుల పరిరక్షణకు తొలి ప్రాధాన్యతగా అడుగులు వేయనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం దేశవ్యాప్తంగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా కానుకల రూపంలో విరాళంగా ఇచ్చిన ఆస్తులతోబాటు టిటిడి పరిధిలో ఉన్న ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నాయి, ప్రస్తుతం వాటి పరిస్థితి అనే కోణంలో నూతన ధర్మకర్తలమండలి ఆరా తీయనుంది. ఈ ఆస్తులు ఏమేరకు ఉన్నాయనే దానిపై దృష్టి సారిం చనున్నారు. ఇప్పటికే తిరుమల తిరుపతి దేవస్థానంకు సంబంధించి వడ్డీకాసులవేంకటేశ్వరస్వామికి చెందిన ఆస్తులు అన్యాక్రాంతమైన స్థలాల్లో భవనాలు నిర్మించుకున్న వాటిని, రిజిస్ట్రేషన్ చేయించుకున్న వాటిపై ప్రత్యేక నివేదిక తయారుచేయనున్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో 90వేలకోట్ల రూపాయలపైగా 960కిపైగా ఆస్తులు ఉన్నాయి. ఇందులో స్థిరాస్తులు (భూములు)7,123 ఎకరాలు ఉన్నాయి. 18టన్నుల బంగారు ఆభరణాలు ఉన్నట్లు టిటిడి గణాంకాలు. కాశ్మీరీ నుంచి కన్యా కుమారి వరకు అనేక రాష్ట్రాల్లో భక్తులు తమ కాను కలుగా శ్రీవారికి ఆస్తులను రాసిచ్చారు. ఆంధ్రప్రదేశ్,తెలంగాణా, తమిళనాడు, కర్నాటక, కేరళ, మహారాష్ట్ర,ఒరిస్సా ఇలా పలు ప్రాంతాల్లో వెంకన్న ఆస్తులు కలిగివున్నాడు. ఆపదమొక్కుల వాడు,అనాధరక్షకుడు, తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం నిత్యం దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తులు లక్షమంది వరకు ఉంటుండగా కానుకల రూపంలో హుండీకి సమర్పిస్తున్న ఆదాయం సరాసరి 4కోట్ల రూపాయల వరకు చేకూరుతోంది.దేవదేవుడు కొలువైన కొండ క్రింద తిరుపతి నగరంలోనూ టిటిడి ఆస్తులు ఎక్కువగానే ఉన్నాయి. ఈ ఆస్తుల్లో కరకంబాడి మార్గంలోని ఉపాధ్యాయనగర్, గ్రాండ్‌వరల్డ్ పరిసరాల్లో, రేణిగుంట మార్గంలో కొరమేనుగుంట, ఆటోనగర్ పరిసరాల్లో 322 ఎకరాల వరకు స్థలాలు, టిటిడి పేరు చెబితేనే గుర్తుకు వచ్చే తిరుపతిలోనికేశవాయనగుంట, బైరాగిపట్టెడ,రైల్వేకాలనీ, అలిపిరి మార్గం, ఎంఆర్‌పల్లి, ఉల్లిపట్టెడ వంటి చోట్ల ఇలా ఉన్న స్థలాలు టిటిడివన్నట్లు సర్వే నంబర్లతో సహా టిటిడి ఎస్టేట్ విభాగం జిల్లాలోని సబ్ రిజిస్ట్రేషన్‌శాఖ కార్యాలయాల అధికారులకు మూడేళ్ల క్రిందటే నివేదికలు ఇచ్చారు. ఈ స్థలాలు అధికశాతం టిటిడివి కావడంతో వాటిని నిషేధిత జాబితాలో పొందుపర్చాలని రిజిస్ట్రేషన్ శాఖకు జాబితా అందించారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో చాలావరకు పలువురు ఇళ్ళు, అపార్టుమెంట్లు నిర్మించుకుని కాపురాలు ఉంటున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు దేవాదాయశాఖకు చెందిన భూములను నిషేధిత జాబితాలో పొందుపర్చాలి. ఈ నిబంధన అనుసరించి ఆయా సర్వేనంబర్లను జాబితాలో పొందుపరచడం జరిగింది. కాగా దేవునికి సంబంధించి ఉన్న ఈ ఆస్తులను పూర్తిగా పరిరక్షించే విషయంలో జియోఫెన్సింగ్ కూడా చేపట్టినా పూర్తిస్థాయిలో జరగలేదనేది సమాచారం. 1974వ సంవత్సరం నుంచి 2014 సంవత్సరం మధ్య కాలంలో ఆయా సంవత్సరాల్లో అధికారంలో ఉన్న పలు రాష్ట్ర ప్రభుత్వాల హయాంలో టిటిడి దేశవ్యాప్తంగా 113 ఆస్తులను వదులుకున్నట్లు కూడా గతంలోనే గుర్తించారు. ప్రస్తుత టిటిడి నూతన బోర్డులో అవగాహన ఉన్న బోర్డు సభ్యులు కూడా ఉండటంతో దేవుని ఆస్తుల పరిరక్షణపై తొలి సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.



శనివారం న్యూఢిల్లీలో హిందుస్థాన్ టైమ్స్‌లీడర్‌షిప్ సమ్మిట్‌కు హాజరైన ప్రధాని మోడీ

# గరంగరంగా 'జీరో' అవర్

>> సరళి, సాంస్కృతిక సామాజిక చారిత్రక సంబంధాలన్నీ రాజమహేంద్రవరం తోనే మండపేటకు ముడిపడి ఉన్నాయన్నారు. విద్యా, వైద్య ,ఆరోగ్య, వాణిజ్య అవసరాల కోసం అనునిత్యం మండపేట నియోజవర్గ ప్రజలు రాజమహేంద్రవరం వెళ్లి వస్తూ ఉంటారన్నారు. ఈ నేపథ్యంలో రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పుగోదావరి జిల్లాలో మండపేట నియోజకవర్గాన్ని విలీనం చేయాలని కోరారు. ప్రశ్నోత్తరాల్లో భాగంగా ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 43 మంది జగన్ ప్రభుత్వంలో ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. పనులు చేసి డబ్బులు రాక పోతే అప్పులు చేసి, బ్యాంక్‌లు అప్పులు ఇవ్వక చనిపోయారన్నారు. ఈ భూమి మీద జగన్ అనే వ్యక్తి ఉన్నత కాలం ఈ రాష్ట్రం సర్వనాశనం అవుతుందంటూ వ్యాఖ్యలు చేశారు. 1983 నుండి నేను కాంట్రాక్టు చేస్తున్నాను. ఇంత దుర్మార్గమైన, రాక్షస రాష్ట్ర ప్రభుత్వం దగ్గర, జగన్ ప్రభుత్వం దగ్గర చేయలేదు. జగన్ పెట్టిన బాధలకు నేను అయితే 10 సార్లు సూసైడ్ చేసుకోవాలి. ఐదు సార్లు హార్ట్ ఎటాక్ వచ్చి బ్రతికిన వ్యక్తిని. ఈ జగన్ మోహన్ రెడ్డి ఎప్పుడు అసెంబ్లీకి వస్తాడా అని ఎదురు చూస్తున్న పిలిపించండి. 201924 వరకు రాక్షస పాలన జరిగింద్థి అంటూ విష్ణుకుమార్ రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో హౌసింగ్‌పై లఘు చర్చను విష్ణుకుమార్ రాజు ప్రారంభించారు. జగన్ చేసిన దోపిడీకి సంబంధించిన అంశంపై.. వైసీపీ నేతలు తాను చెప్పేది వింటే సిగ్గుతో చస్తారన్నారు. ప్రధాని ప్రతి ఇంటికి లక్షన్నర సబ్సిడీ ఇస్తాము అని చెప్పాక.. ఏపీకి 7 లక్షల 1 వెయ్యి 400 ఇళ్లను కేంద్రం కేటాయించిందని తెలిపారు. 5లక్షలు ఇళ్లకు అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ ఇవ్వడంతోపాటుప్రభుత్వం లక్షన్నర్ సబ్సిడీ ఇచ్చి టీడ్కో ద్వారా చేశారన్నారు. 5 లక్షలు ఇళ్లలో 4లక్షల 54 వేల 706 ఇల్లకు టెండర్‌లు పిలిచారన్నారు. 3 లక్షలు 13 వేలు ఇళ్లు గ్రాంట్ అయితే నా ఎస్సీలు, బీసీలు అని చెప్పిన జగన్ అధికారంలోకి వచ్చాక 2 లక్షల 38 వేల 360 ఇళ్లు క్యాన్సిల్‌చేశారని మండిపడ్డారు. ప్రభుత్వ మారాక కాంట్రాక్టర్‌లకు పేమెంట్‌లు ఆపేశారని విష్ణుకుమార్ రాజు సభలో పేర్కొన్నారు.

# గుంతలులేని రోడ్లు సంక్రాంతికి రెడీ

>> మిగిలిన రూ.11.16 కోట్లకు సంబంధించిన పనుల ప్రతిపాదనలు మరో దశలో కేటాయించనున్నారు. ఈ రూ. 198.84 కోట్లలో రాష్ట్ర హైవే పనులకు సంబంధించి రూ. 50.46 కోట్లు, జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి రూ.148.38 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. మొత్తం 1839 పనుల్లో 687 మైనర్ మరమ్మతులు, 473 తీవ్రమైన గుంతలు, 679 ముళ్ల కంచెలకు సంబంధించిన పనులు ఉన్నాయన్నారు. ఈ పనులను 3 దశల లో చేపట్టడానికి ఇప్పటికే ప్రతిపాదించడం జరిగిందన్నారు. అలాగే జిల్లా ప్రధాన రహదారులు, మరియు రాష్ట్రహైవేలకు డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ.140 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో జిల్లా ప్రధాన రహదారులకు సంబంధించి 1766 కి.మీ గానూ 350 పనుల కోసం రూ.92.75 కోట్లు, రాష్ట్ర హైవేలకు సంబంధించి 796 కి.మీ గానూ 128 పనుల కోసం రూ. 47.25 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఆగష్టు - సెప్టెంబర్ నెలల్లో వర్షాలు, వరదలవల్ల తీవ్రంగా ధ్వంసమైన రాష్ట్ర హైవేల్లో సీడీ వర్క్స్ మరియు జిల్లా ప్రధాన రహదారులను శాశ్వత ప్రాతిపదికన తిరిగి పునర్ నిర్మించడానికి డిజాస్టర్ మేనేజ్ మెంట్ కింద రూ. 220.41 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. ఇందులో రాష్ట్ర హైవేలకు సంబంధించి రూ. 102.30 కోట్లతో 75 పనులను జిల్లా ప్రధాన రోడ్లకు సంబంధించి 118.10కోట్లతో 145 పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. అలాగే ఇప్పటికే ప్రభుత్వం కేటాయించిన రూ. 290 కోట్లలో.. మంజూరైన రూ.283 కోట్లతో ప్రస్తుతం 1650 పనులను ప్రారంభించగా, దానిలో దాదాపుగా 700కి.మీ మరమ్మతులు పూర్తి చేశామన్నారు.

# మానవవనరులు పెరగాలి

>> ఎంతైనా ఉందన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ అనే విధానాన్ని తీసు కొస్తున్నామని దేశంలోనే ఇది తొలిసారిగా అమలు చేస్తున్నామన్నారు. తద్వారా ప్రజా సేవలను చివరి వ్యక్తి వరకు అందించాలన్నదే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ యుగంలో సమాచారమే ఓ పెద్ద నిధి అని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డీప్ టెక్నాలజీలను ఉపయోగించి అన్ని రంగాల్లో పరిష్కారాలు వెతకొచ్చని తెలిపారు. ఒక స్మార్ట్ ఫోన్ చేతిలో ఉంటే ప్రపంచంలో ఏ మూల ఉన్నా మన పనులు చేసుకుంటూ పోవచ్చు అని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. .పెద్ద ఎత్తున ఉద్యోగ కల్పన జరగాలని. మానవ వనరుల అభివృద్ధి, నైపుణ్యాల అభివృద్ధి జరగాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని 15 తరగతి నుంచే ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. నీటికి భద్రత సృష్టించుకోవా న్నారు. బీజేపీ వాజ్ పేయి పునాదులు వేస్తే, నరేంద్రమోడీ బలోపేతం చేశారన్నారు. మోడీ నేతృత్వంలో దేశం ఆర్థికంగా బలంగా తయారవుతుందన్నారు. రానున్న రోజుల్లో ప్రపంచంలో భారతదేశం రెండు, మూడు స్థానాల్లో ఉంటుందన్నారు. నరేంద్రమోడీ మా లీడర్, ఆయన ఆధ్వర్యంలో ముందుకు వెళ్తాం. హర్యానా సీఎం ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ప్రధాని ఆధ్వర్యంలో ఎన్డీయే కూటమి సీఎంల సమావేశం జరిగింది. నాలుగు గంటల పాటు జరిగిన సమావేశంలో 2029 ఎన్నికలకు ఏ విధంగా సమాయత్తం అవ్వాలనే విషయంపై మోడి అందరి అభిప్రాయాలు తీసుకున్నారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నాం. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారు. దాని ఫలితం ఇప్పుడు చూశాం. ఆంధ్రప్రదేశ్ ఫలితాలు ఏకపక్షంగా వీస్తాయని మేము ముందుగానే ఊహించాం. జాతీయ స్థాయిలో కూడా బీజేపీకి పూర్తి మెజారిటీ వస్తుందని అనుకున్నాం. కూటమిలో ఎటువంటి సమస్యలు లేవు, అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతాం. మా కూటమి దీర్ఘకాలం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఏపీలో కూడా 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం అవుతున్నామని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ పాలన పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత, అసంతృప్తి వచ్చిందని వివరించారు. ప్రభుత్వ వ్యతిరేకఓటు చీలకుండా పవన్ కళ్యాణ్ మూడు పార్టీలను కలిపారన్నారు. దాని ఫలితమే కూటమి ప్రభుత్వం ఏర్పాటు అని చెప్పారు.

# రామ్మూర్తి నాయుడు కన్నుమూత

>> ఆసుపత్రికి వచ్చారు. రామ్మూర్తి నాయుడుకు భార్య ఇందిర, కుమారులు నారా రోహిత్, నారా గిరీష్‌లు ఉన్నారు. నారా రోహిత్ తెలుగు సినీ పరిశ్రమలో ప్రముఖ హీరోగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడైన నారా రామ్మూర్తి నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి 1994 నుంచి 1999 వరకు చంద్రగిరి ఎమ్మెల్యేగా పనిచేశారు. గతకొన్ని సంవత్సరాలుగా శ్వాసకోశ సమస్యలతో రామ్మూర్తి నాయుడు ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పలుమార్లు ఆసుపత్రిలో చేరి వెంటిలేటర్ సపోర్ట్‌తో చికిత్స తీసుకున్నారు. అనారోగ్య సమస్యలతో రాజకీయాలకు సైతం దూరంగా ఉన్న రామ్మూర్తి నాయుడుకు ఈనెల 14వ తేదీన గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయమునుండే రామ్మూర్తి నాయుడు పరిస్థితి విషమంగా ఉండగా, కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకున్నారు. చివరికి డాక్టర్లు మధ్యాహ్నం ఆయన మృతిచెందినట్లు ప్రకటించారు. రామ్మూర్తి నాయుడు మరణవార్త తెలిసి ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్, రామ్మూర్తి నాయుడు కుమారుడు, సినీహీరో నారా రోహిత్‌లు ఆసుపత్రికి చేరుకొని డాక్టర్లతో సమావేశమయ్యారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సిఎం నారా చంద్రబాబు నాయుడు తన తమ్ముడి మరణవార్త తెలుసుకొని మహారాష్ట్ర ఎన్నికల పర్యటనను రద్దు చేసుకొని హుటాహుటిన నగరానికి చేరుకున్నారు. శనివారం సాయంత్రం నేరుగా ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన చంద్రబాబు నాయుడు తన తమ్ముడికి నివాళులర్పించారు. రామ్మూర్తి నాయుడు భౌతికకాయాన్ని తమ సొంతగ్రామం నారావారిపల్లెకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రామ్మూర్తి నాయుడు అంత్యక్రియలు ఆదివారం నారావారిపల్లెలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఏఐజీ ఆసుపత్రికి వచ్చిన వారిలో మాజీ సిజెఐ ఎన్వీ రమణ, సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతోపాటు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉన్నారు.

**పరిపూర్ణ మనస్సుతో ప్రజలకు సేవ చేసిన నాయకుడు : చంద్రబాబు నాయుడు:** తమ సోదరుడి మృతి తమ కుటుంబంలో విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడు ఆత్మకు శాంతి కలగాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన బాధను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. రామ్మూర్తి నాయుడు ప్రజా జీవితంలో పరిపూర్ణ మనస్సుతో సేవలు అందించారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతిపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామ్మూర్తి నాయుడు కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. తన చిన్నాన్న మృతి తీవ్ర విషాదాన్ని నింపిందని, రామ్మూర్తి నాయుడుతో తన చిన్ననాటి విషయాలను గుర్తు చేసుకుంటూ మంత్రి నారా లోకేష్ సంతాపం తెలిపారు. దుఃఖంలో ఉన్న తన చిన్నమ్మ, సోదరులు ధైర్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సంతాపం

**విజయవాడ,నవంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు, మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి. నారా రామ్మూర్తినాయుడు మృతి ఆయన కుటుంబంతో పాటు, చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మరో ధైర్యం ఇవ్వాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

## మంత్రి కందుల దుర్గేష్ సంతాపం

మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మరణంపై రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక సిని మాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్.తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసారు. రామ్మూర్తి నాయుడు మృతి బాధాకరమన్నారు. పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి పేర్కొన్నారు.

# కస్తూరి అరెస్టు

>> క్రైం బ్రాంచ్ పోలీసులు అరెస్టుచేసి చెన్నైకి తరలించారు. వివరాలు ఇలావున్నాయి. తెలుగు జాతి మహిళలు 300 సంవత్సరాల క్రితం తమిళనాడులో అంతఃపురంలో రాణుల వద్ద చెలికత్తెలుగా పనిచేసేందుకు వచ్చి అక్కడే స్థిరపడి, ఇప్పుడు తమిళనాడు తమదని అంటున్నారని కొన్ని రోజుల క్రితం కస్తూరి చెన్నైలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. ఈ వ్యాఖ్యలు అటు తమిళనాడు ఇటు తెలుగు రాష్ట్రాల్లో దుమారం రేపాయి. దీనిపై భగ్గుమన్న తెలుగువారు, తెలుగు భాషాభిమానులు కస్తూరిపై అటు తమిళనాడు ఇటు ఎపిలో పలుచోట్ల పోలీసులకు ఫిర్యాదులు చేయడంతో కొన్నిచోట్ల కేసులు నమోదయ్యాయి. అయితే దీనిపై కస్తూరి క్షమాపణలు చెప్పినా వివాదం సద్దుమణగలేదు. ఆమెపై ఆందోళనకారుల కోపం చల్లారలేదు. దీంతో ఆమె తనపై నమోదైన కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని మధురై కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు దీనిని తిరస్కరించింది. దీని తరువాత కస్తూరి పోలీసుల అరెస్టు నుంచి తప్పించుకునేందుకు అజ్ఞాతంలో వెళ్లింది. ఇదే సమయంలో ఆమెను అరెస్టు చేసేందుకు చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసులు అటు తమిళనాడు ఇటు ఎపిలో గాలింపు చేబట్టారు.

చివరగా ఆమె హైదరా బాద్‌లోని గచ్చిబౌలిలో వున్నట్లు సమాచారం అందడంతో చెన్నై క్రైం బ్రాంచ్ పోలీసు బృందం అక్కడికి వెళ్లి అరెస్టు చేసింది. ఈ సందర్భంగా గచ్చిబౌలిలో ఆమె వుంటున్న ప్రాంతంలో కొంత హైడ్రామా చోటు చేసుకుంది. అయితే స్థానిక పోలీసుల సహకారంతో చెన్నై పోలీసులు ఎలాంటి హంగామాకు తావివ్వకుండా చూసి కస్తూరిని తమ వెంట తీసుకుని చెన్నైకి తరలించారు.



శనివారం హైదరాబాద్‌లో రామ్మూర్తి నాయుడు కుమారులను ఓదార్చుతున్న సిఎం చంద్రబాబు నాయుడు

# 3దేశాల పర్యటనకు ప్రధాని మోడీ

>> ప్రత్యేక ఆహ్వానితునిగా వెళతారు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారిగా మోడీ ఆదేశంలో పర్యటిస్తున్నారు. అంతేకాకుండా ఆదేశ అత్యున్నత పురస్కారాన్ని కూడా అందుకుంటున్నారు. పశ్చిమాఫ్రికా ప్రాంతంలో భారత్‌కు కీలక భాగస్వామిగా ఉన్న నైజీరియాలోపర్యటనతో రెండుదేశాల బంధం మరింత పటిష్టం అవుతుందని శనివారం బయలుదేరేముందు ప్రధాని తన ఎక్స్ ఖాతాలో పోస్టుచేసారు. ప్రధానిమోడీ అక్కడే భారత సంతతితో కూడా ముఖాముఖి నిర్వహిస్తారు. జి20 సదస్సులో పాల్గొనేందుకు ప్రత్యేక ఆహ్వానితునిగా ప్రధాని బ్రెజిల్‌లో పర్యటిస్తారు. గత ఏడాది నిర్వహించిన జి20 సదస్సుతో భారత ప్రతిష్ట అంతర్జాతీయంగా ఇనుమడింపచేసింది. జి20 సదస్సుతోనే భారత్‌ప్రాధాన్యతలను కూడా ప్రపంచానికి చాటిచెప్పింది. ఈ ఏడాది బ్రెజిల్‌లో సజరిగే సదస్సులో కూడా భారత్ తన ప్రాధామ్యాలను వివరించనున్నట్లుతెలిపారు. ఒకేపుడమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు నినాదంతో భారత్ వ్యవ హరిస్తుందని ప్రధాని తన పోస్టులో వివరించారు. ఈసదస్సు సందర్భంగానే వివిధ దేశాల అధినేతలతో ప్రధాని ద్వైపాక్షిక భేటీ నిర్వహిస్తారు. ఆ తర్వాత గయానా దేశంలో పర్యటిస్తారు. ఆదేశ అధ్యక్షుడు మహ్మద్‌ఇర్ఫాన్‌ఆలీ ఆహ్వానంమేరకు మొట్టమొదటిసారి భారత ప్రధానమంత్రి పర్యటనకు వెళుతున్నట్లు విదేశాంగ శాఖప్రకటించింది. గడచిన 50 ఏళ్లలో భారత ప్రముఖులెవ్వరూ కూడా గయానాలో పర్యటించిన సందర్భాలులేవు. రెండుదేశాలమధ్య సంబంధాలు బలోపేతం అయ్యేందుకు ఇరుదేశాల సంస్కృతి, వారసత్వం విలువలను పరస్పరం మార్పిడిచేసుకునేందుకు ఈపర్యటన దోహదంచేస్తుందని అన్నారు.

ఈపర్యటనలోనే ప్రధానిమోడీ ఇతర కరీబియన్‌దేశాల ప్రముఖులను కలుసుకుంటారు. అక్కడే భారత్ కారికోమ్ రెండోసదస్సులో పాల్గొని ప్రసంగిస్తారు. ఈ బంధం కరీబియన్ దేశాలతో భారత్ సంబంధాలను మరింతశక్తివంతంచేస్తుందని ప్రధాని తన సోషల్‌మీడి ఆపోస్టులో పేర్కొన్నారు.

# రైతులకు మరిన్ని వ్యవసాయ కనెక్షన్లు

>> ఈ ఐదేళ్ల పాలనలో రూ.4 వేల చొప్పున కట్టాల్సిన దుస్థితికి తెచ్చారు. అవసరమైన మేర కొత్తగా 220 కేవీ సబ్‌స్టేషన్లు నిర్మించలేదు అని విమర్శించారు. భాజపా శాసనసభాపక్ష నేత విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ జగన్ హయాంలో జరిగిందంతా విధ్వంసమే . 30 ఏళ్లు అమల్లో ఉండాల్సిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేసుకున్నారు. అంతమంది సలహాదారులుండి రాష్ట్రానికి నష్టం కలిగించే ఇలాంటి సలహాలు ఇచ్చినందున వాళ్లు పొందిన జీతాలన్నీ రికవరీ చేయాలి అన్నారు. జగన్ అమలుచేసిన విద్యుత్ విధానాలు పీపీఏల రద్దు వల్ల ప్రజలపై భారం పడడంతో పాటు పెట్టు బడిదారుల ముందు రాష్ట్రం చులకనైపోయిందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు విమర్శిం చారు. త్వరగా హరిత విద్యుత్‌కు మారల్సి ఉందని, ఇందుకు సీఎం చర్యలు తీసుకుంటు న్నారన్నారు. కడప ఎమ్మెల్యే మాధవీరెడ్డి మాట్లా డుతూ జగన్ హయాంలో ప్రజలు ఉంగరాలు, బంగారు నగలు అమ్ముకుని విద్యుత్ బిల్లులు కట్టారని వాపోయారు. వైకాపా ఓటమికి విద్యుత్ బిల్లుల భారమూ కీలక కారణమని విశ్లేషించారు.



శనివారం జస్టిస్ అమర్నాథ్ గౌడ్‌కు పురస్కారాన్ని అందజేస్తున్న తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

## త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి
# జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ అరుదైన రికార్డు
### అత్యధిక కేసులు పరిష్కరించి రికార్డ్ సృష్టించిన న్యాయమూర్తి
### తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న అమర్నాథ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు16:** త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్నాథ్‌గౌడ్‌కు అరుదైన రికార్డు దక్కింది. న్యాయమూర్తిగా అత్యధిక సేవలు పరిష్కరించి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా శనివారం ఆయన పురస్కారం అందుకున్నారు. మరోవైపు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్‌లో చోటు దక్కింది. 2017 నుంచి ఇప్పటి వరకు 92వేల కేసులు జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ పరిష్కరించారు. హైదరాబాద్ వాసి అయిన జస్టిస్ అమర్నాథ్‌గౌడ్... న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న సమయంలోనే 2017లో సుప్రీంకోర్టు కొలీజియం ఆయన్ను తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నియమించింది. ఆ తర్వాత త్రిపుర హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా తన బెంచ్‌లో కేసులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని జస్టిస్ అమర్నాథ్‌గౌడ్ తెలిపారు.

## చంద్రబాబుకు ఫోన్ చేసి పరామర్శించిన రాహుల్ గాంధీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు16:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తన తమ్ముడు నారా రామ్మూర్తినాయుడి మృతితో తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈ నేపథ్యంలో చంద్రబాబుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేసి పరామర్శించారు.

## రాష్ట్ర కోఆర్డినేటర్‌గా సజ్జల

>> పార్టీ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తాజాగా వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శులను కూడా నేడు నియమించారు. జగన్ ఆదేశాలతో రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్ లను నియమించారు. కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత, బొడ్డే ప్రసాద్ అనకాపల్లి జిల్లాకు చెందినవారు. ముఖ్యంగా, ఇటీవల ఒంగోలు నియోజకవర్గ సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వైకాంగ్రెస్‌కు రాజీనామా చేసి జనసేనలో చేరిన నేపథ్యంలో ఒంగోలు నియోజకవర్గానికి కూడా ఇన్చార్జిని నియమించారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవిని నియమిస్తూ జగన్ ఆదేశాలు ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 17-11-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
విదియ రా.9.07
రోహిణి సా.5.22
వర్జ్యం:ఉ.10.04-11.32, 2)రా.10.36-12.06
దు.సా.4.06-4.51
శుభసమయం: ఉ.8.30-9.30, 2) సా.5.50-6.30
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** సోదరులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. దూర ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**వృషభం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. సన్నిహితులతో తగాదాలు ఏర్పడవచ్చు.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనాలు, స్థలాలు కొనుగోలుచేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం:** బంధువులతో అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. మెలుకువ చాలా అవసరం.

**కన్య :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. చర్చా గోష్ఠులలో చురుకుగా పాల్గొంటారు.

**తుల :** కుటుంబ సభ్యుల సాయంతో ముందుకు సాగుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృశ్చికం:** సన్నిహితులను కలిసి కష్ట సుఖాలను పంచుకొంటారు. సంతానం నాకు నూతన విద్యావకాశాలు.

**ధనుస్సు:** మీ మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకొని ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

**మకరం:** ఆస్తి వివాదాలు తీరి లబ్ధిపొందుతారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు.

**కుంభం:** బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మీనం :** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND
### Results of 16/11/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 610700
2nd Prize Rs.7000/- 04031
3rd Prize Rs.3500/-
13182 14575 16548 29716 53416
57871 75121 80663 80704 92013
4th Prize Rs.200/-
0431 0620 2690 2957 3179
5326 6041 6557 6916 7935
5th Prize Rs.100/-
0980 1432 2331 3868 7267
7523 7997 8480 9710 9950
6th Prize Rs.50/-
0069 1674 3021 5088 6868 8062
0228 1780 3149 5134 6875 8064
0233 1800 3381 5195 6904 8205
0325 1927 3618 5290 6977 8239
0350 2004 3884 5550 7137 8382
0366 2093 4030 5823 7167 8400
0613 2099 4085 5842 7189 8447
0661 2448 4115 6005 7290 8562
0753 2531 4151 6074 7361 8826
0871 2551 4401 6116 7414 8962
0924 2572 4438 6282 7499 8969
1197 2669 4468 6391 7537 9034
1209 2674 4705 6424 7550 9200
1451 2741 4845 6468 7847 9814
1538 2748 4878 6632 7875 9845
1581 2853 4912 6796 7885
1652 2904 4969 6826 7953

**SINGAM SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 291252
2nd Prize Rs.7000/- 51817
3rd Prize Rs.3500/-
03258 07188 17442 17802 20863
28809 32295 45601 51138 90940
4th Prize Rs.200/-
1163 3111 3279 3537 4504
4793 6995 7154 7862 9534
5th Prize Rs.100/-
1672 5010 6060 8423 8793
8897 9090 9429 9628 9693
6th Prize Rs.50/-
0228 1213 3081 4595 6215 8266
0584 1221 3135 4669 6247 8299
0613 1249 3215 5013 6313 8369
0711 1392 3238 5043 6604 8377
0732 1686 3247 5080 6693 8398
0772 1842 3281 5132 6811 8458
0798 2104 3371 5256 6843 8661
0938 2135 3507 5282 6951 9211
0976 2673 3555 5292 7100 9247
1012 2692 3629 5313 7335 9366
1047 2701 3656 5336 7443 9588
1051 2702 3958 5459 7450 9711
1095 2725 4097 5538 7511 9857
1141 2787 4309 5550 7533 9975
1164 2798 4365 5820 7800 9983
1181 2799 4433 6117 7825
1184 2908 4524 6138 8172

**KUIL SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 831095
2nd Prize Rs.7000/- 43848
3rd Prize Rs.3500/-
17570 18342 19500 32764 38502
39456 59816 68866 82292 92147
4th Prize Rs.200/-
0174 0395 2784 4648 4711
6312 7551 8316 8430 9465
5th Prize Rs.100/-
1170 1672 2518 4304 5279
5977 7261 8170 9422 9924
6th Prize Rs.50/-
0084 2500 4467 6174 7113 9068
0118 2761 4550 6233 7310 9079
0304 2905 4624 6243 7316 9181
0315 3034 4653 6319 7514 9262
0455 3133 4706 6412 7561 9304
0534 3220 4757 6425 8282 9414
0705 3278 4846 6438 8482 9451
0713 3461 4901 6441 8491 9489
0780 3635 5172 6444 8496 9626
1117 3792 5385 6468 8507 9834
1302 3817 5484 6494 8513 9853
1432 3847 5530 6515 8580 9890
1525 3866 5638 6594 8619 9919
1858 3889 5726 6601 8754 9926
1969 4136 5976 6905 8791 9931
2039 4328 6090 7055 8833
2327 4405 6138 7093 8964

**ROSA SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 972249
2nd Prize Rs.7000/- 28195
3rd Prize Rs.3500/-
14453 15894 17502 29935 33667
35806 42896 68221 80778 90979
4th Prize Rs.200/-
0392 1077 1599 2018 2309
3909 4568 6272 6905 9396
5th Prize Rs.100/-
0533 0799 0921 3572 4420
5279 5842 7448 9400 9856
6th Prize Rs.50/-
0112 2009 3786 4775 6242 8305
0202 2041 3899 4855 6254 8377
0235 2138 4028 4867 6329 8571
0504 2352 4163 4920 6520 8861
0845 2449 4202 5097 6756 8862
0846 2471 4232 5241 6771 8876
0887 2756 4297 5277 6970 8984
1178 2801 4321 5297 7034 9012
1192 2860 4334 5321 7195 9072
1293 2934 4353 5326 7452 9331
1403 2965 4416 5525 7705 9387
1626 3266 4445 5546 7867 9398
1691 3323 4551 5622 8089 9722
1758 3513 4679 5871 8095 9779
1948 3536 4737 5926 8110 9974
1952 3551 4760 5957 8117
1988 3709 4771 6222 8212

**DEAR SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 335180
2nd Prize Rs.7000/- 58070
3rd Prize Rs.3500/-
10692 45483 48413 62676 64025
73590 74081 75208 93969 95785
4th Prize Rs.200/-
0276 2811 2982 3120 3205
3740 4266 5112 7978 8165
5th Prize Rs.100/-
0139 1727 2820 3194 4247
4378 5619 5622 5737 8960
6th Prize Rs.50/-
0101 2276 3525 4726 6687 8511
0129 2410 3530 4908 6843 8549
0236 2478 3623 5251 6964 8597
0252 2516 3625 5488 7061 9040
0326 2668 3665 5605 7330 9155
0355 2720 3721 5824 7338 9231
0958 2852 3734 5866 7354 9249
1230 3000 3774 5912 7423 9292
1235 3028 3895 5993 7424 9367
1244 3150 3899 6287 7427 9423
1368 3243 4038 6361 7464 9461
1483 3251 4106 6466 7545 9650
1574 3345 4235 6494 7788 9713
1577 3374 4320 6539 7808 9800
1881 3415 4324 6635 7837 9900
1907 3439 4543 6652 8149
2197 3497 4606 6677 8242

**THANGAM SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 644577
2nd Prize Rs.7000/- 03367
3rd Prize Rs.3500/-
29064 46049 55932 61884 66718
71571 85449 98383 98742 99259
4th Prize Rs.200/-
1011 2344 3085 3779 4861
5056 6518 6895 6939 9733
5th Prize Rs.100/-
0070 0319 0744 2368 3427
3895 4392 4719 8859 8977
6th Prize Rs.50/-
0076 1784 3337 5557 6896 8545
0111 1799 3339 5763 6906 8896
0196 1942 3407 5838 6967 9229
0292 2007 3494 5858 7036 9371
0420 2059 3572 5876 7156 9407
0677 2110 3588 6072 7231 9419
0689 2211 3602 6086 7267 9542
0757 2261 3647 6215 7362 9579
0845 2282 3772 6248 7645 9640
0963 2427 4424 6258 7831 9688
0996 2749 4563 6321 7858 9728
1164 2779 4967 6362 7889 9803
1211 2883 5100 6539 8001 9823
1370 3016 5144 6561 8174 9847
1422 3229 5368 6663 8182 9874
1429 3299 5404 6687 8206
1444 3320 5428 6723 8234

## THE GOVERNMENT OF BODOLAND
### Results of 16/11/2024
M.R.P. ₹.2/-

**ABBLE SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 382938
2nd Prize Rs.7000/- 12287
3rd Prize Rs.3500/-
07183 09996 12278 12555 28772
34507 38574 55161 60989 61472
4th Prize Rs.200/-
1324 3029 3080 3397 4144
5134 6109 6936 7983 8465
5th Prize Rs.100/-
1509 2148 3387 4779 6017
6412 7464 8071 8098 9457
6th Prize Rs.50/-
0008 1869 3498 5597 7033 8282
0314 2054 3547 5869 7055 8331
0323 2129 3556 6046 7075 8345
0350 2134 3693 6128 7209 8451
0384 2428 3715 6136 7378 8468
0463 2572 3833 6167 7442 8505
0832 2599 3915 6192 7450 8565
0860 2607 4101 6224 7460 8624
0983 2676 4130 6331 7491 8827
1075 2754 4133 6456 7556 9083
1163 2794 4166 6512 7593 9196
1198 2913 4169 6774 7640 9429
1403 2977 4648 6836 7642 9520
1562 3179 5126 6885 7732 9553
1723 3182 5301 6947 8073 9919
1726 3218 5422 6961 8178
1727 3303 5453 7015 8189

**NALLANERAM SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 955192
2nd Prize Rs.7000/- 15173
3rd Prize Rs.3500/-
07064 12433 14929 37096 40363
77131 78516 85148 85376 92268
4th Prize Rs.200/-
0512 0711 1282 5204 6832
6977 7260 7370 8028 8526
5th Prize Rs.100/-
0412 1339 1363 3085 4860
5159 5190 5615 9165 9738
6th Prize Rs.50/-
0031 1522 3264 4335 6762 8230
0178 1547 3280 4347 6776 8347
0221 1551 3438 4395 6792 8588
0322 1769 3456 4579 6801 8758
0393 1813 3475 4599 7008 8886
0534 1847 3511 5024 7310 8911
0601 2021 3592 5083 7444 9012
0637 2126 3595 5147 7515 9056
0665 2150 3645 5196 7553 9142
0762 2162 3740 5206 7608 9150
0815 2297 3761 5422 7633 9161
0985 2412 3800 5588 7657 9336
1093 2610 3842 5798 7731 9538
1164 3025 3855 6038 8087 9737
1196 3074 3896 6043 8091 9861
1433 3124 4135 6265 8145
1494 3127 4266 6552 8160

**KUMARAN SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 265920
2nd Prize Rs.7000/- 53744
3rd Prize Rs.3500/-
01544 06261 09361 22632 41194
51488 51688 60626 61165 64231
4th Prize Rs.200/-
0865 1289 3553 4651 6267
7285 7380 7609 7621 9605
5th Prize Rs.100/-
1050 3704 4894 5108 5378
5574 5944 6665 7510 7552
6th Prize Rs.50/-
0038 1953 3882 6249 7967 9046
0147 1973 3887 6304 7969 9081
0172 1975 3933 6437 8040 9125
0261 2111 4014 6565 8189 9289
0316 2344 4442 6635 8281 9326
0339 2531 4443 6697 8305 9347
0354 2623 4460 6803 8392 9383
0468 2969 4530 6823 8435 9647
0667 2972 4574 6843 8454 9694
1250 2984 4577 6935 8525 9721
1358 3114 4600 7146 8528 9813
1458 3217 4610 7526 8541 9842
1494 3470 5001 7729 8672 9941
1496 3557 5214 7813 8811 9959
1512 3594 5343 7854 9016 9967
1699 3607 6102 7896 9018
1843 3666 6129 7965 9024

**VISHNU SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 147725
2nd Prize Rs.7000/- 43225
3rd Prize Rs.3500/-
06959 08668 17939 31883 41198
48838 51424 67950 75573 78565
4th Prize Rs.200/-
1443 2052 2194 3084 3333
3984 5003 5229 7384 9809
5th Prize Rs.100/-
0187 0933 0982 2515 3418
3612 4159 8746 9170 9620
6th Prize Rs.50/-
0185 1796 3655 4910 6408 8534
0398 1899 3682 5233 6410 8558
0443 2002 3706 5283 6482 8615
0526 2040 3737 5284 6593 8625
0619 2044 3972 5473 6644 8626
0661 2172 4004 5481 6684 8648
0716 2355 4032 5492 6967 8933
0964 2564 4088 5678 7356 9113
1107 2612 4110 5680 7548 9186
1202 2626 4208 5744 7850 9349
1258 2653 4270 5760 7914 9487
1278 2693 4330 5823 8078 9536
1280 2787 4386 5904 8141 9549
1366 3120 4481 6019 8157 9568
1406 3148 4484 6095 8183 9730
1583 3543 4567 6124 8229
1635 3601 4569 6158 8262

**SWARNALAXMI SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 735631
2nd Prize Rs.7000/- 46132
3rd Prize Rs.3500/-
13811 24502 35197 35978 46949
57984 68810 79224 81927 92755
4th Prize Rs.200/-
0245 2585 4056 4869 5743
5905 7989 9136 9166 9170
5th Prize Rs.100/-
1292 1319 2152 3595 5390
5498 7678 7828 9116 9817
6th Prize Rs.50/-
0098 1855 2904 5095 6295 8391
0183 1882 3410 5182 6299 8530
0195 1884 3448 5267 6451 8734
0320 1888 3741 5324 6476 8762
0342 1899 3808 5397 6508 8786
0348 1900 3850 5404 6800 8823
0500 2032 4070 5484 6894 8935
0842 2178 4121 5510 6979 9156
1078 2238 4183 5544 7313 9171
1209 2276 4265 5574 7323 9332
1326 2388 4307 5617 7637 9636
1376 2532 4410 5711 7648 9716
1532 2563 4500 5713 7679 9728
1548 2611 4668 5962 7805 9834
1569 2630 4771 6097 8343 9899
1587 2644 4913 6232 8350
1850 2816 5025 6270 8385

**LION SERIES Dr No:20**
1st Prize Rs.100000/- 434530
2nd Prize Rs.7000/- 56474
3rd Prize Rs.3500/-
12422 12778 23415 23791 45720
56919 67898 78826 89483 91437
4th Prize Rs.200/-
0111 0531 0863 1677 1696
2001 2552 2599 3269 9896
5th Prize Rs.100/-
0663 1975 5970 6969 7233
8317 8961 9318 9685 9943
6th Prize Rs.50/-
0094 1103 3309 5180 6639 8252
0144 1350 3328 5253 6642 8403
0148 1361 3430 5324 6701 8419
0214 1656 3628 5342 6771 8462
0216 2125 3673 5358 6780 8491
0289 2159 3845 5512 6824 8647
0407 2176 3900 5600 6959 8943
0421 2268 3960 5612 7039 8960
0456 2269 4136 5728 7047 9022
0461 2438 4319 5931 7172 9191
0722 2516 4391 6151 7234 9216
0757 2658 4435 6159 7265 9393
0772 2774 4574 6329 7317 9492
0814 2968 4948 6407 7588 9863
0895 3140 4979 6466 7767 9893
1076 3147 5125 6494 8107
1083 3250 5129 6534 8162

## పత్రికా స్వేచ్ఛను కాపాడటం అందరి బాధ్యత

### - పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ఉండాలి

### - మంత్రి దుర్గేష్

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజ పురోగతికి సమాజ చైతన్యానికి పత్రికల ఆవశ్యకత ప్రధానమని జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పర్యాటకల సాంస్కృతిక , సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సమాజంలో రుగ్మతలను రూపుమాపడానికి పాత్రికేయులు చేసే కార్యక్రమాలు మార్గదర్శకమని పేర్కొన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడే బాధ్యత అందరిపై ఉందని , ముఖ్యంగా రాజకీయ నాయకులపై ఉందని తెలిపారు. పత్రికలు పదికాలాలపాటు నిలబడితో తద్వారా చైతన్యం తీసుకొచ్చేందుకు అవకాశముంటుందన్నారు. మారుమూలన ఉన్న పాత్రికేయ మిత్రులు కూడా ఎన్నో సాహసోపేత కార్యక్రమాల ద్వారా ప్రజా జీవితాలను రంజింప చేస్తున్నారన్నారు. పత్రికా స్వేచ్ఛను కాపాడటం తమ విద్యుక్త ధర్మంగా భావిస్తున్నామన్నారు. పాత్రికేయ రంగం నిష్పక్షపాతంగా ముందుకు వెళ్లాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పత్రొకొక్క టున్న పదివేల సైన్యంబు అన్నట్లు సామాజిక చైతన్యం కోసం, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపిస్తూ నిష్పక్షపాతంగా పనిచేస్తున్న పాత్రికేయ మిత్రులందరికీ జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు తెలిపారు.

## జర్నలిజం, జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరించిన మంత్రి కొలుసు పార్థసారధి



జర్నలిజం,జర్నలిస్టులు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి కొలను పార్ధసారధి

విజయవాడ,నవంబరు16,ప్రభాతవార్తప్రతినిధి: సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు (జర్నలిజం బేసిక్స్) ప్రత్యేక పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో శనివారం రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార,పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆవిష్కరించారు. జాతీయ పత్రిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర జర్నలిస్టులకు మంత్రి పార్థసారథి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ, సీనియర్ జర్న లిస్ట్ రాజారత్నం రచించిన జర్నలిజం జర్నలిస్టులు జర్నలిజం బేసిక్స్ పుస్తకం తనను ఎంతో ఆకట్టుకుందని అన్నారు. అదే విధంగా కొత్తగా జర్నలిజం లోకి ప్రవేశించే యువకులకు ఈ పుస్తకం ఒక దిక్సూచి వలె ఉంటుందని పేర్కొన్నారు. జర్నలిజంలో బేసిక్స్ నేను కూడా తెలుసుకోవటానికి ఇది దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వంలో జరుగుతున్న మంచి చెడులను వివక్షతా రహితంగా ప్రభుత్వానికి తెలియజేయాల్సిన బాధ్యత జర్నలిస్టులపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఎప్పుడైతే జర్నలిస్టు నిజాయితీతో, చిత్తశుద్ధితో ఉంటాడో అప్పుడే ప్రజాస్వామ్యం పది కాలాల పాటు మనగగలుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత సీనియర్ జర్నలిస్ట్ ఈపూరి రాజారత్నం, జర్నలిస్టులు మెడకాయల మస్తాన్ రావు,బత్తుల లోకం చెప్పని నిజం ఎడిటర్ ఎస్.కె రఫీ, తెలుగుదేశం పార్టీ

మంగళగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, ఈపూరిస్ టీవీ18 డైరెక్టర్ డాక్టర్ ఈపురి శేష గిరి, వినుకొండ నజరేత్ బాబు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### తిరుపతిలో అచ్యుతం, శ్రీపథం సముదాయాల నిర్మాణాలపై ఆరోపణలు

**తిరుమల,నవంబర్ 16 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంక టేశ్వరస్వామి దర్శ నార్థం తిరుమలకు దేశవిదేశాల నుండి ప్రతిరోజూ వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింప వుతున్న నేపథ్యంలో తిరుపతిలో గతంలో ఉన్న గోవిందరాజ స్వామి సత్రాలు కూల్చి వేసిన గత ధర్మకర్తల మండలి ఇప్పుడు కొత్తవి నిర్మాణంలో కాలయాపన జరుగుతోంది. ఇక్కడ సామాన్యభక్తులకు సౌకర్యంగా ఉన్న సత్రాలను పురాతనం పేరుతో గత ధర్మకర్తలమండలి కూల్చివేసి కొత్తవి నిర్మించాలని గత ఏడాది సెప్టెంబర్‌లో నిర్ణయించారు. అయితే ఈ పనులు ఇప్పటికీ నత్తనడకన సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గతంలో ఉన్న పురాతన గోవిందరాజస్వామి సత్రాలు 2,3 లను 2016లో 10కోట్ల రూపాయలు వ్యయం చేసి మరమ్మతులు చేపట్టారు. అయితే వీటి స్థానంలో 600కోట్ల రూపాయలతో అచ్యుతం, శ్రీపథం వసతిసముదాయా లు నిర్మించేందుకు 2023 సెప్టెంబర్‌లో అప్పటి టిటిడి బోర్డు ఆమోదించింది. అధునాతనంగా అన్ని సౌకర్యాలతో ఈ వసతిసముదాయాలు నిర్మాణం జరిగితే రైల్వేస్టేషన్‌కు,ఆర్టీసి బస్టాండుకు యాత్రికులకు మరింత సౌలభ్యంగా ఉంటుందనేది వాదన. అయితే ప్రస్తుతం టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి శనివారం ఈ పనులు జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. గత బోర్డులో పెద్దలు కేవలం 10నుండి 15శాతం కమీషన్‌లకోసమే కక్కుర్తిపడి కాంట్రాక్టర్లకు అప్పగించారనే ఆరోపణ చేశారు. దీనిపై 18వతేదీ సోమవారం తిరుమలలో జరిగే ధర్మకర్తలమండలి తోలి సమావేశంలో చర్చిస్తామని తెలిపారు.

### SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: శ్రీ కుమార నాగేశ్వరరావు (మరణించినారు), తండ్రి : కుమార సూర్యనారాయణ, ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న అతని చట్టరీత్యా వారసులు : 1. శ్రీమతి కుమార రావులమ్మ, భర్త: సూర్యనారాయణ, ఇ.నెం.17-2-15/220, కృష్ణబాబు కాలనీ, రుస్తుంబాద, నరసాపురం, పశ్చిమ గోదావరి జిల్లా - 534275, 2. శ్రీ లక్కింశెట్టి మల్లేశ్వరరావు, తండ్రి : సత్యనారాయణ, ఇ.నెం.6-9-31, జోస్యుల వారి వీధి, నరసాపురం - 534275 (హామీదారు).

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.08-08-2024న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 08-08-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.38,16,829/- (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల పదహారు వేల ఎనిమిది వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.09.08.2024 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.01.11.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.06-11-2024న (సాక్షి : పశ్చిమగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.08-08-2024న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.6943/2011, తేది.14.10.2011 ప్రకారం శ్రీ కుమార నాగేశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: షెడ్యూలు-ఎ: పశ్చిమ గోదావరి జిల్లా, పాలకొల్లు వద్ద ఆర్.ఎస్.నెం.35/2, టిఎస్ నెం.78/2 & ఆర్.ఎస్. నెం.35/3, టిఎస్ నెం.3ఎ లోని 1021.5 చ॥గ॥లు.,

ఐటమ్-1: డోర్ నెం.54-3-24, 54-2-11 లోని 281.3 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.2కు చెందిన ఆస్తి - 77', పడమర : లే అవుట్ రిజర్వుడు స్థలం - 82'-6", ఉత్తరం : డ్రైనేజి బోదె మరియు ఇతరులకు కేటాయించబడిన రెవెన్యూ వ్యక్తులకు సంబంధించిన స్థలం - 32", దక్షిణం : 40" వెడల్పు లే అవుట్ రోడ్డు - 32".

ఐటమ్-2: 264.8 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు : నిమ్మల సూర్య కుమారికి సంబంధించిన ప్లాట్ నెం.3కు చెందిన ఆస్తి - 72', పడమర : ప్లాట్ నెం.1కు చెందిన ఆస్తి - 77", ఉత్తరం : డ్రైనేజి బోదె మరియు రెవెన్యూ వ్యక్తుల ద్వారా ఇతరులకు మంజూరు చేయబడినది - 32'.6", దక్షిణం : 40" వెడల్పు రోడ్డు - 32".

ఐటమ్-3: 246.6 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు : ప్లాట్ నెం.4కు చెందిన ఆస్తి - 66'.9", పడమర : ప్లాట్ నెం.2కు చెందిన ఆస్తి - 72", ఉత్తరం : డ్రైనేజి బోదె మరియు రెవెన్యూ వ్యక్తుల ద్వారా ఇతరులకు మంజూరు చేయబడినది - 32'.6", దక్షిణం : 40" వెడల్పు రోడ్డు - 32".

ఐటమ్-4: 228.8 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం. హద్దులు: తూర్పు : వేగేశ్న రంగరాజు గారికి చెందిన ఆస్తి - 62", పడమర : ప్లాట్ నెం.3కు చెందిన ఆస్తి - 66'.9", ఉత్తరం: డ్రైనేజి బోదె మరియు రెవెన్యూ వ్యక్తుల ద్వారా ఇతరులకు మంజూరు చేయబడినది - 32'.6", దక్షిణం : 40" వెడల్పు లే అవుట్ రోడ్డు - 32".

ఐటమ్ నెం.1 నుండి 4 వరకు మొత్తం విస్తీర్ణం 1021.50 చ॥గ॥లు.,

పైన తెలిపిన 1021.5 చ॥గ॥ల ఉమ్మడి స్థలంలోని 44.00 చ॥గ॥ల విస్తీర్ణం గల అవిభాజ్యపు ఉమ్మడి హక్కుతో గల స్థలం.

షెడ్యూలు-బి: పాలకొల్లు వద్ద గల శ్రీ సూర్య హైట్స్, మొదటి అంతస్తు నందు 1076 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో గల ఫ్లాట్ నెం.203. హద్దులు : తూర్పు : ఉమ్మడి వరండా, పడమర : ఉమ్మడి ఓపెన్ స్పేస్, ఉత్తరం : ఉమ్మడి ఓపెన్ స్పేస్, దక్షిణం : ఉమ్మడి ఓపెన్ స్పేస్ & ఉమ్మడి మెట్లు.

తేది: 16-11-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

## ఎస్సీ వర్గీకరణకు ఏక సభ్య కమిషన్‌ను స్వాగతిస్తున్నాం

### - ఎస్సీ వర్గీకరణ సమస్య పరిష్కారం అయ్యేవరకు ఉద్యోగ నోటిఫికేషన్లు వద్దని కోరాం

### - ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడి

**అనంతపురం, నవంబర్ 16, (ప్రభాతవార్త బ్యూరో)** ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కారం అయ్యేవరకు డీఎస్సీ తో పాటు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని అడిగాం. ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధంగా సానుకూలంగా స్పందించి ఎస్సీ వర్గీకరణ అంశం పూర్తయ్య వరకు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వమని ప్రకటించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం నిర్ణయాన్ని అభినందిస్తున్నామన్నారు.. శనివారం మంద కృష్ణ మాదిగ విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం పరిష్కరించాలని పది రోజుల కిందట రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలిసి విన్నవించా మన్నారు. ఆ మేరకు ఎస్సీ వర్గీకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏక సభ్య కమిషన్ ని నియమించడంతోపాటు రెండు నెలల్లో నివేదిక సమర్పించాలని ఆదేశించింది అన్నారు. ఏకసభ్య కమిషన్ వేయడాన్ని ఎమ్మార్పీఎస్ స్వాగతిస్తోందని, సీఎం నిర్ణయాన్ని అభినంది స్తున్నామన్నారు.. గతంలో చంద్రబాబు నాయుడు సీఎం గా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ చేయడం వల్ల ఎందరికో మాదిగ బిడ్డలకు న్యాయం జరిగిందని, ఉద్యోగాలు వచ్చాయని ఆయన గుర్తు చేశారు.

అందుకే మాదిగలు చంద్రబాబు నాయు డుకు కృతజ్ఞతా భావం తో ఉన్నారన్నారు. నెల రోజుల్లోనే ఏక సభ్య కమిషన్ నివేదిక ఇచ్చి ఎస్సీ వర్గీకరణ విషయంలో తగు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలోని ప్రభుత్వం కూడా ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉందని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో మూడు దశాబ్దా లుగా ఎమ్మార్పీఎస్ పోరాటం చేస్తుందన్నారు. ఈ ఉద్యమంలో అమరులైన వారి త్యాగాలు,

పోరాటాల చేసిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నాయకుల ఉద్యమ స్ఫూర్తి మరువలేనన్నారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేత దాస్ తదితరులు పాల్గొన్నారు.




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ

## సోనా కాలువలో మునిగి ఇద్దరు చిన్నారులు మృతి

**చిల్లకూరు, నవంబర్ 16, ప్రభాతవార్త** ఇద్దరు చిన్నారులు కాలువలో మునిగి మృతి చెందిన సంఘటన శనివారం తిరుపతి జిల్లా చిల్లకూరు మండల పరిధిలోని ఏరూరు గ్రామంలో చోటుచేసుకుంది. గిరిజనకాలనీకి చెందిన కుడుముల నాగేంద్ర, రావులమ్మ, కుందకూరు ఏడుకొండలు చెంచమ్మలు శనివారం పక్కనే ఉన్న నాయుడు సోనాకాలువ వద్దకు వెళ్లి బట్టలు ఉతుకుతున్న

క్రమంలో వారి వెంట వచ్చిన చిన్నారులు కుడుముల నాగేంద్రమ్మ (10), కుందకూరు చింతాలయ్య (11) ప్రమా దవశాత్తు సోనా కాలువలో మునిగి మృతి చెందారు. తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు.

## కరవు మండలాల రైతులకు నష్ట పరిహారం :మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రైతులకు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మంచి కబురు చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో వర్షాలు లేక పంట నష్టపోయిన రైతులందరికీ రాష్ట్ర ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు.అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం తెలిపారు. 5 జిల్లాల్లోని 54 మండలాలను కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. 1.06 లక్షల హెక్టార్లలో పంట, 1.44 లక్షల మంది రైతులు నష్టపోయినట్లు ఇప్పటి వరకు తేలిందన్నారు. దీనికోసం రూ.159.20 కోట్లు నిధులు మంజూరు చేశామని, త్వరలోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తామన్నారు. నష్టపోయిన రైతులందరికీ పరిహారం : ఈ నెల 28 తేదీ వరకు సమగ్ర అంచనాలు వేసి నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కరవు పీడిత మండలాల అంశంపై శాసన మండలి సభ్యుల ప్రశ్నకు మంత్రి జవాబిచ్చారు. ఇప్పటికే రూ.33.3 కోట్ల ఖర్చుతో 1.92 లక్షల రైతులకు 47 వేల క్వింటాళ్ల విత్తానాలు 80 శాతం సబ్సిడీతో అందించినట్లు మంత్రి వెల్లడించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో బుడమేరు వరదలో రైతులు నష్టపోగా 20 రోజుల్లోనే రూ.320 కోట్లు ను నష్టపోయిన రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని రీతిలో 80 శాతం కౌలు రైతులకు నేరుగా ప్రభుత్వం పరిహారం ఇచ్చిందన్నారు. సరికొత్తగా అందుబాటులోకి వచ్చిన శాటిలైట్ సిస్టం సహా సాంకేతికతతో వర్షపాతం వివరాలను నమోదు చేస్తున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## దోపిడీ దొంగలు అరెస్ట్ - చోరీ సొత్తు స్వాధీనం



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 16, ప్రభాతవార్త:** గోపాలపురం మండలం, సాగిపాడు గ్రామంలో ఓ ఇంట్లో చోరబడి ఇద్దరు మహిళలపై దాడి చేసి దోపిడీకి పాల్పడ్డ దొంగలను అరెస్ట్ చేసినట్లు దేవరపల్లి సిఐ బి. నాగేశ్వర్ నాయక్ శనివారం తెలిపారు. గోపాలపురం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిఐ వివరాలు వెల్లడించారు. ఈనెల 2వ తేదీ రాత్రి సాగిపాడు గ్రామంలో బమిడిపాటి శ్రీనివాస్ ఇంట్లో ఆయన లేని సమయాన్ని అదునుగా చూసుకుని ముగ్గురు గుర్తు తెలియని దుండగులు ఫేస్ మాస్కులు, టోపీలు ధరించి అతని భార్య శారదను, ఆమె తల్లి సూర్యకాంతంలపై ఇనుప రాడ్లతో విచక్షణరహితంగా కొట్టి, ఆ ఇంట్లోని 40 కాసుల బంగారం, వెండి వస్తువులు, రూ.3.50 లక్షల నగదు దోచుకుపోయిన విషయం తెల్సిందే. ఈ కేసులో ప్రధాన నిందితుడైన కామవరపుకోట (మం), కొండగూడెంకు చెందిన అంతరాష్ట్ర దొంగ చీకట్ల సతీష్‌ను వేరే కేసులో జంగారెడ్డిగూడెం పోలీసులు రెండ్రోజుల క్రితమే అరెస్ట్ చేసి జైలుకు పంపారని సిఐ తెలిపారు అయితే రెండవ నిందితుడైన రాజమండ్రిలోని, బొమ్మూరుకు చెందిన షేక్ బాధుల్లా షరీఫ్‌ను, మూడవ ముద్దాయి గోపాలపురం మండలం, తొక్కిరెడ్డిగూడెంకు చెందిన నక్కా కిషోర్‌లను గుడ్డిగూడెం రోడ్డులో పట్టుకున్నామన్నారు. వారు దోచుకున్న 40 కాసుల బంగారం, వెండి వస్తువులు రూ.2.70 లక్షల నగదును స్వాధీన పర్చుకున్నామన్నారు. వీరిద్దర్ని రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు తెలిపారు. కాగా ఈ దోపిడీ కేసులో ముద్దాయిలను అనతికాలంలోనే చాకచక్యంగా పట్టుకుని, వారి వద్ద నుంచి బంగారం, నగదు, వెండిని స్వాధీనం చేసిన ఎస్సై సతీష్‌ను, సిబ్బందిని సిఐ నాయక్ అభినందించారు.

## హిమ గిరులుగా ఏడు కొండలు

**తిరుమల,నవంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవికాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట ,ప్రస్తుతం వరుసగా మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. శనివారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు,సాయంత్రం వేళకూడా తిరుమల ఆలయం,పరిసరాల ం,జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పే సింది. ఆల యం లోపల మహా ద్వారం , ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి .మొత్తం మీద ఊటీ, కొడైకెనాల్, హార్సి లీహిల్స్ లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందన్నారు.

## రిజర్వాయర్ల అభివృద్ధి పనులకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలి

### జలవనరుల మంత్రిని కోరిన రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



మంత్రి నిమ్మలకు వినతి పత్రం అందిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**విజయవాడ, నవంబర్ 16, ప్రభాతవార్తప్రతినిధి:** అన్నమయ్య జిల్లాలో రైతులు, ప్రజలకు లబ్ధి చేకూరేవిధంగా పీలేరు మండిపల్లె నాగిరెడ్డి శ్రీనివాసపురం రిజర్వాయర్, అడవిపల్లె రిజర్వా యర్‌లో హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ మెయిన్ కెనాల్ బ్యా లెన్స్ పనులను పూర్తి చేసేందుకు రూ.156.60 కోట్లు మంజూరు చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి శనివారం విజయవాడలోని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం ఈ ఆరు మండలాలలో ఉన్న చెరువుల మరమ్మత్తు పనులు, తాగునీటి సమస్య ఇరిగేషన్ సమస్య లను పరిష్కరించేందుకు చర్యలు చేప ట్టాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. హెచ్‌ఎన్ స్‌ఎస్ ప్రధాన కాలువ పనులు పూర్తి చేసి అడవిపల్లె రిజర్వుయిర్‌కి నీళ్ల ఇవ్వాలన్నారు.

## గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందే: పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**విజయవాడ,నవంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికలో 1:100 విధానం అనుసరించాల్సిందేనని ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలారెడ్డి డిమాండ్ చేశారు. గ్రూప్ 2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్నే గ్రూప్1 విషయంలోనూ పాటించాలని షర్మిల కోరారు.

ఇదే విషయమై కొన్ని రోజులుగా అభ్యర్థులు ఆందోళనకు గురవుతున్నారని ఆమె వెల్లడించారు. గ్రూప్1 మెయిన్స్ అభ్యర్థుల ఎంపికపై షర్మిల మరోసారి సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. 81 పోస్టుల భర్తీకి మార్చి 17న ఏపీపీఎస్సీ గ్రూప్1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 1,48,881 మంది దరఖాస్తు చేసుకోగా 4,496 మంది మెయిన్స్‌కు అర్హత సాధించారు. గ్రూప్2 తరహాలో గ్రూప్1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలన్న డిమాండ్ ఉంది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో.. త్వరలో గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు జరగోతున్నాయి. అయితే.. గ్రూప్2 తరహాలోనే 1:100 నిష్పత్తిలో మెయిన్స్‌కు ఎంపిక చేయాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. వారికి ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల అండగా నిలిచారు. అభ్యర్థుల తరపున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. దీనికి సంబంధించి 6 ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 1.ముఖ్యమంత్రి చంద్రబాబుకు రాష్ట్రంలోని గ్రూప్1 అభ్యర్థుల పక్షాన మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాం. గ్రూప్2, డిప్యూటీ ఈవో పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 విధానాన్ని, గ్రూప్ 1 మెయిన్స్‌కి సైతం పరిగణనలోకి తీసుకోవాలని కోరుతున్నాం. 2.జీవో నంబర్ 5 ప్రకారం.. 1:100 నిష్పత్తిలో అభ్యర్థులను ఎంపిక చేసే అధికారం ఏపీపీఎస్సీకి ఉంది. ఆ అధికారాన్ని ఉపయోగించి 1:100 రేషియో ప్రకారం అవకాశం ఇవ్వమని అభ్యర్థులు అడగడంలో న్యాయం ఉంది. 3.89 పోస్టులకు మీరు ఇచ్చిన 1:50 రేషియో ద్వారా 4450 మంది మెయిన్స్‌కి అర్హత పొందారు. 1:100 రేషియో లెక్కన పిలిస్తే.. మరో 4450 మందికి అవకాశం దక్కుతుందని అభ్యర్థులు ఆశ పడుతున్నారు. 4.గ్రూప్2, గ్రూప్1 పరీక్షల మధ్య సమయం తక్కువగా ఉండటం, సిలబస్ మధ్య వ్యత్యాసం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్‌లోనే పరీక్షలు నిర్వహించడం లాంటి కారణాలతో నష్టపోయామని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 5.ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న గ్రూప్1 ఉద్యోగాలు మళ్లీ పోతే ఇప్పట్లో ఇక నోటిఫికేషన్ ఉండదని అభ్యర్థులు ఆందోళనలో ఉన్నారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ నీ కలిసి విజ్ఞప్తి చేసినా.. ప్రభుత్వానికి పట్టింపు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

6.గ్రూప్1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల కాకముందే.. అభ్యర్థుల విజ్ఞప్తులను పరిశీలించి, న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని షర్మిల ట్వీట్ చేశారు. డిప్యూటీ కలెక్టర్ పోస్టులు9, ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్18, డీఎస్పీ (సివిల్) 26, రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్6,

డిప్యూటీ రిజిస్ట్రార్ పోస్టులు5, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ 4, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి 3, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్/అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 2, జైళ్ల శాఖలో డిప్యూటీ సూపరింటెండెంట్ 1, జిల్లా బీసీ వెల్ఫేర్ ఆఫీసర్1, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ ॥ 1, ఎక్సైజ్ సూపరింటెండెంట్ 1, గ్రూప్1 ఖాళీలు ఉన్నాయి.

## ట్రోలర్స్‌పై కఠిన చర్యలు తీసుకోండి: స్పీకర్‌కు ఎమ్మెల్యే ఆదిరెడ్డివాసు విజ్ఞప్తి



ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు

**విజయవాడ నవంబర్ 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజమహేంద్రవరం మాజీ ఎమ్మెల్యే అదిరెడ్డి భవానీని సోషల్ మీడియాలో ట్రోల్ చేసి వేధించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు కోరారు. ఈ మేరకు అసెంబ్లీలో శూన్యగంట సమయంలో స్పీకర్ కు విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో భవానీ అప్పట్లో మాట్లాడిన వ్యాఖ్యల్నే ట్రోల్ చేశారని, గత స్పీకర్‌కు విజ్ఞప్తి చేసినా స్పందించలేదన్నారు. ఇదే సమయంలో గత ఐదేళ్లలో దిశ చట్టం పేరిట జరిగిన దుర్వినియోగంపైనా విచారణ జరి పించాలని వాసు కోరారు. సోషల్ మీడియాలో అసభ్య కర పోస్టులు పెట్టేవారికి శిక్ష పడేలా చట్టాలను సవరించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. శాసనసభలో జీరో అవర్‌లో మాట్లాడిన ఆమె అధికారంలో ఉండి కూడా సోషల్ మీడియా పోస్టుల వల్ల చాలా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం తెదేపా వాళ్లనే కాకుండా అన్ని పార్టీల నేతలనూ సోషల్ మీడియా సైకోలు ఇబ్బంది పెడుతున్నారని సభాపతి దృష్టికి తీసుకెళ్లారు.

### SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: 1) మెస్సర్స్ దీపక్ శ్రీమన్నారాయణ కమర్షియల్ కార్పొరేషన్ ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: కునుకు త్రిమూర్తులు, 7-3-18, కొండేటివారి వీధి, నరసయ్య అగ్రహారం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201, 2) శ్రీ కునుకు త్రిమూర్తులు (మేనేజింగ్ పార్టనర్/హామీదారు/తనఖాదారు), తండ్రి: దండు, 7-3-18/2, అబ్బన్న వారి వీధి, నరసయ్య అగ్రహారం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201, 3) శ్రీమతి కునుకు హైమావతి (పార్టనర్/హామీదారు/తనఖాదారు), భర్త: కునుకు త్రిమూర్తులు, 7-3-18/2, అబ్బన్న వారి వీధి, నరసయ్య అగ్రహారం, భీమవరం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534201, 4) శ్రీ కునుకు అప్పలస్వామి (పార్టనర్/హామీదారు), తండ్రి: కునుకు అప్పారావు, ఇంటి నెం.6-57, రామాలయం దగ్గర, పెన్నాడ అగ్రహారం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534243, 5) శ్రీమతి కునుకు వెంకట వైదేశ్వరి (పార్టనర్/హామీదారు), భర్త: కునుకు అప్పలస్వామి, ఇంటి నెం.6-57, రామాలయం దగ్గర, పెన్నాడ అగ్రహారం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534243, 6) శ్రీమతి రెడ్డి అచ్చాయమ్మ (హామీదారు/తనఖాదారు), భర్త: రెడ్డి రామకృష్ణ, ఇంటి నెం.2-144/1, గణేష్ గుడి వీధి, గణేష్ గుడి దగ్గర, పెన్నాడ అగ్రహారం, పాలకోడేరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534243, 7) శ్రీ రెడ్డి రామకృష్ణ (హామీదారు/తనఖాదారు), తండ్రి: రెడ్డి అప్పలస్వామి, ఇంటి నెం.2-144/1, గణేష్ గుడి వీధి, గణేష్ గుడి దగ్గర, పెన్నాడ అగ్రహారం, పాలకోడేరు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534243.

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.05-10-2021న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 29-09-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.6,36,59,149.64 పై (అక్షరాల ఆరు కోట్ల ముప్పై ఆరు లక్షల యాభై తొమ్మిది వేల నూట నలభై తొమ్మిది రూపాయల అరవై నాలుగు పైసలు మాత్రమే) + తేది.30.09.2021 నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.25.01.2022న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.30-01-2022న (ఈనాడు : పశ్చిమ గోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు హాన్స్ ఇండియా : విజయవాడ ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.05-10-2021న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

ఐటమ్ నెం.1: భీమవరం, కెజిఆర్ఎల్ కాలేజీ రోడ్డు, సమీప డోర్ నెం.19-15-61, ఆర్‌యస్ నెం.610/1ఎ-1, 610/3, 610/4 & 610/5లోని 516.26 చ॥గ॥లు లేదా 431.60 చ॥మీ॥ల స్థలం శ్రీమతి రెడ్డి అచ్చాయమ్మ, భర్త: రెడ్డి రామకృష్ణ గారికి చెందిన యావధాస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3545/2016, తేది.10-06-2016 ప్రకారం). హద్దులు: తూర్పు: కునుకు హైమావతి గారి స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: రెడ్డి రామకృష్ణ గారి స్థలం, ఉత్తరం: రుద్రరాజు రామకృష్ణరాజు గారి స్థలం.

ఐటమ్ నెం.2: భీమవరం, కెజిఆర్ఎల్ కాలేజీ రోడ్డు, సమీప డోర్ నెం.19-15-61, ఆర్‌యస్ నెం.610/1ఎ-1, 610/3, 610/4 & 610/5లోని 516.26 చ॥గ॥లు లేదా 431.60 చ॥మీ॥ల స్థలం శ్రీమతి కునుకు హైమావతి, భర్త: త్రిమూర్తులు గారికి చెందిన యావధాస్తి. (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3546/2016, తేది.10-06-2016 ప్రకారం). హద్దులు: తూర్పు: కాలువ, దక్షిణం: రోడ్డు, పడమర: రెడ్డి అచ్చెయమ్మ గారి స్థలం, ఉత్తరం: రుద్రరాజు రామకృష్ణరాజు గారి స్థలం.

ఐటమ్ నెం.3: భీమవరం, కెజిఆర్ఎల్ కాలేజీ రోడ్డు, సమీప డోర్ నెం.19-15-61, ఆర్‌యస్ నెం.610/1ఎ-1, 610/3, 610/4 & 610/5లోని 516.26 చ॥గ॥లు లేదా 431.60 చ॥మీ॥ల స్థలం శ్రీ రెడ్డి రామకృష్ణ, తండ్రి: అప్పలస్వామి గారికి చెందిన యావధాస్తి (రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3547/2016, తేది.10-06-2016 ప్రకారం). హద్దులు: తూర్పు: రెడ్డి అచ్చెయమ్మ గారి స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: రుద్రరాజు రామకృష్ణరాజు గారి స్థలం. ఉత్తరం: రుద్రరాజు రామకృష్ణరాజు గారి స్థలం.

తేది: 16-11-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# గ్రామాభివృద్ధే సర్పంచ్‌ల పాలిట శాపం!

హనుమకొండ జిల్లా పరకాల మండలం హైబోత్‌పల్లి సర్పంచ్ కంచ కుమారస్వామి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆయన కట్టించిన శ్మశాన వాటికలో ఆయనదే తొలి దహన సంస్కరం. తొలి దహన సంస్కారం చేస్తున్న సమయంలో ఊరుఊరు కన్నీరు పెట్టుకుంది. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సొంత జిల్లా సిద్ధిపేట జిల్లాలోని కోహెడ్ మండలం శ్రీరాములు పల్లిలో సర్పంచ్ మంజుల ఆత్మహత్యాయత్నం చేశారు. 2022 నవంబరులో వికారాబాద్ జిల్లా యాలాల మండలం తిమ్మాయిపల్లి సర్పంచ్ అపర్ణ సైతం ఆత్మహత్య చేసుకున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అవసుల కుంట సర్పంచ్ ఎల్లయ్య పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. ఒక్క కుమారస్వామి కాదు, మంజుల, అపర్ణ, ఎల్లయ్య ఇలా రాష్ట్ర వ్యాప్తంగా చాలామంది సర్పంచ్‌లు ఆత్మహత్యయత్నం, బలవన్మరణాలకు పాల్పడారు. పెండింగ్ బిల్లులు సమయానికి రాకపోవడంతో నల్గొండ జిల్లా మునుగోడు సర్పంచ్ మిర్యాల వెంకన్న బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఇదే నల్గొండ జిల్లాలో బిల్లులు రాకపోవడంతో కార్యాలయానికి తాళాలు వేశారు. దేశానికి గ్రామాలే పట్టు కొమ్మలని మహాత్మగాంధీ అన్నారు. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలన్న సంకల్పం తో రాజీవ్‌గాంధీ రాజ్యాంగ సవరణలు చేశారు. కానీ గ్రామాలలో పరిస్థితి మాత్రం మారడం లేదు. స్థానిక సంస్థలను బలోపే తం చేసేందుకు ప్రయత్నించి, కొంత మేర అభివృద్ధి చేసిన సర్పంచ్‌ల(ప్రస్తుతం మాజీ సర్పంచ్‌లు) పరిస్థితి కన్నీటిమయంగా మారా యి. గ్రామాలను అభివృద్ధి చేయడమే వారి పాలిట శాపంగామారి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితికి తీసుకుని వచ్చింది. గ్రామాలను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆదేశించడం తో అప్పులు తెచ్చి మరీ అభివృద్ధి చేశారు. కానీ ప్రభుత్వం నుంచి నిధులు విడుదల చేయక పోవడంతో ఆత్మహత్యలే దిక్కుగా మారాయి.

**తిరుమలరావు**

గడిచిన ఐదారు సంవత్సరాలలో సుమారు 26 మందికిపైగా సర్పంచ్‌లు బలవన్మరణానికి పాల్పడ్డారు. ఇంత మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలు చేసుకున్న ప్రభుత్వం మనసు మాత్రం కరగడం లేదు. కొందరు సొంత నిధులతో, మరికొం దరు అప్పులు తెచ్చి గ్రామాలను అభివృద్ధి చేశారు. అభివృద్ధి పనులు చేశాం, తమ నిధులను విడుదల చేయాలంటూ గతంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వం నుంచి మొదలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వరకు ఎంతో మంది ప్రజాప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్న ఫలితం లేదు, గవర్నర్‌ను సైతం కలిసి వినతిపత్రం ఇచ్చారు. నిరసనలు తెలిపారు, రాస్తారోకోలు చేశారు, అరెస్టులు అయ్యారు. జాలి లేని ప్రభుత్వాలు ఒక్క రూపాయి నిధులను కూడా విడుదల చేయలేదు. మరోవైపు గ్రామాలలో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ప్రభుత్వం నుంచి నిధులు రాకపోవడంతో పరిస్థితులు అధ్వాన్నంగా మారాయి. మౌలిక సదుపాయాల మొదలు అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే మారాయి. గ్రామాలలో అభివృద్ధి అన్నది శూన్యంగా మారింది. ఎన్నికలు జరిగితే తప్ప కేంద్రం నిధులు ఇచ్చేలా లేదు, ఎన్నికలు జరగాలంటే కులగణన పూర్తిచేయాల్సి ఉంటుంది. కులగణన పూర్తి చేయడంతో, రిజర్వేషన్లు ఖరారు తదితర అంశాలు ముడిపెట్టుకుని ఉన్నాయి. ఈ తతంగం పూర్తికావడానికి కనీసం మరో మూడు నాలుగు నెలల కాలం పట్టే అవకాశాలు ఉన్నాయి. ఈక్రమంలో మాజీ సర్పంచ్‌ల పరిస్థితి, గ్రామాల పరిస్థితి, గ్రామాలలో విధులు నిర్వహించే సిబ్బంది పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయతీలను సర్పంచ్‌లు(ప్రస్తుతం మాజీ సర్పంచ్‌లు) అప్పులు చేసి అభివృద్ధి చేశారు. చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ సర్పంచ్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 12,769 గ్రామపంచాయతీలకు ప్రభుత్వం సుమారు రూ.1600కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయి. వీటిని ప్రభుత్వం విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తుంది. తక్షణమే ఆ బకాయిలను విడుదల చేయాలంటూ గత కొంతకాలం నుంచి మాజీ సర్పంచ్‌లు డిమాండ్ చేస్తున్నారు. 2019-2024 మధ్య కాలంలో సర్పంచ్‌లుగా కొనసాగిన వారి పరిస్థితి దారుణంగా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా సొంత గ్రామ పంచాయతీల పరిధిలో అప్పటి ప్రభుత్వ సూచనల మేరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. గ్రామపంచాయతీలలో వీధి దీపాల నిర్వహణ, అంతర్గత మురుగు కాలువల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాలు, రైతు




వేదికలు, వైకుంఠదామాలు, మన ఊరు-మన బడి, పల్లె ప్రగతి, మిషన్ భగీరథ లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో చేపట్టారు. తెలంగాణ గ్రామపంచాయతీలను దేశంలో ఆదర్శంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడంలో వారు కృషి ఎంతో చేశారు. అదేవిధంగా పారిశుద్ధ్య నిర్వహణలో విప్లవాత్మకమైన మార్పును ప్రవేశపెట్టి ప్రజలతో గ్రామపంచాయతీ సిబ్బందితో మమేకమై గ్రామాలను ఆరోగ్యవంతమైన గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దారు. అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం నుంచి సరైన సమయంలో నిధులు అందకపోయినా సొంత గ్రామాన్ని అభివృద్ధి చేయాలని, ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో సొంత డబ్బులు వెచ్చించి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. తాము చేపట్టిన పనులకు అయిన మొత్తాలను ప్రభుత్వం చెల్లించాలని సర్పంచ్‌లు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశారు. కానీ ఫలితం లేదు. సర్పంచ్‌ల పదవి కాలం పూర్తయి పది నెలలు కావోస్తుంది. గతంలో అధికారంలో ఉన్నప్పుడు, పదవి కాలం పూర్తయిన తరువాత సైతం పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేసినప్పటికీ ప్రభుత్వం నిధులను విడుదల చేయలేదు.

మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో పరిస్థితి అధ్వాన్న స్థితికి చేరుకున్నాయి. నిధులు లేకపోవడంతో అభివృద్ధితో పాటు రోజువారి పనులు కూడా పెండింగ్ ఉన్నాయి. కనీసం పారిశుద్ధ్య పనులకు సంబంధించి సామాగ్రిని కొనుగోలు చేయలేని అధ్వాన్న స్థితిలో గ్రామాలు ఉన్నాయి. గ్రామలకు పన్నుల రూపంలో ఏవైనా నిధులు వస్తే తప్ప ముందుకు వెళ్లని పరిస్థితులు కనిపిస్తున్నాయి. బ్లీచింగ్ పౌడర్, చీపుర్లు, ఇతర సామాగ్రి కొనుగోలుకు నిధులు లేవు.నఈ విషయంలో ఉన్నత స్థాయి అధికారులను కోరినప్పటికీ ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదని కార్యదర్శులు వాపోతున్నారు. మరోవైపు లక్షలాది రూపాయలు వెచ్చించి కొనుగోలు చేసిన ట్రాక్టర్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. ట్రాక్టర్లకు సంబంధించిన నిర్వహణ, సర్వీసింగ్, డీజిల్, కనీసం టైర్లలో గాలి నింపేందుకు డబ్బులు లేకపోవడంతో చాలా గ్రామాలలో ట్రాక్టర్లు శిథిలావస్థకు చేరాయి. గ్రామపంచాయతీలకు సొంత ఆదాయం చాలా తక్కువగా ఉంటుంది. అందుకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కోసం నిధుల కోసం ఎదురుచూస్తుంటారు. గడిచిన పది నెలలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు రావడం లేదు. దీంతో ఏ పనికైనా నిధులు కావాలంటే తామే సొంతంగా వెచ్చించాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానిక అధికారులు అంటున్నారు. పాలనపరమైన బాధ్యతలు అన్ని తమమీదనే పడుతున్నాయన్నాని వాపోతున్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు మరమత్తు పనులు, ఇతర నిర్వహణ, బాధ్యత, సిబ్బంది జీతభత్యాలు, పన్నుల వసూళ్ళు, ఆదాయం, వ్యయం, లావాదేవీలు, నెలవారి చెల్లింపులు ఇలా పలు విషయాలను గ్రామపంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షించాల్సి వస్తోంది. మరోవైపు కార్యదర్శులకు కూడా జీతాలు అందడం లేదు.ప్రభుత్వం నిధులు విడుదల చేయక, పన్నుల రూపంలో కూడా నిధులు రాకపోవడంతో పంచాయతీలలో అభివృద్ధి కుంటుపడుతుంది. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ మరింత జాప్యం జరిగే అవకాశాలు ఉన్నాయి.. కానీ కులగణన తరువాతే ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో కులగణన పూర్తి చేసేందుకు కనీసం మూడు, నాలుగు నెలలు పట్టే అవకాశం ఉంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికలు వచ్చే యేడాదిలో నిర్వహించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. కులగణనతో పాటు రిజర్వేషన్ల ప్రక్రియ, ఎన్నికల ప్రక్రియలు ఇవన్ని పూర్తికావాలంటే కనీసం మూడు నాలుగు నెలలు పట్టే అవకాశం ఉంది. మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా తాము అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్‌ల సంఘం సచివాలయం ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తతలకు సైతం దారితీసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు చాలామందిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లకు తరలించారు. గాంధేయ మార్గంలో తలపెట్టిన నిరసన దీక్షను పోలీసులు అడ్డుతగిలి అక్రమ అరెస్టులు చేయడం సరికాద న్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని సర్పంచ్‌లు పేర్కొన్నారు. కాగా సర్పంచ్‌లకు శాసనసభ్యులు మాజీ మంత్రి హరీష్‌రావుతో పాటు పలువురు నేతలు మద్దతు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలతో పరిస్థితులు, మాజీ సర్పంచ్‌ల పరిస్తితి అగమ్యగోచరంగా తయారైంది.

# ఎండమావేనా!

మణిపూర్

**ఎ.వి.వి ప్రసాద్**

అల్లంత దూరంలో నీటి ఊటలున్నట్లు కనిపిస్తుంది. కానీ దగ్గరకు వెళ్లి చూస్తే అది భ్రమే అని తెలుస్తుంది. అక్కడ ఉన్నది ఇసుకమేట మాత్రమే అన్నది స్పష్టమవుతుంది. దానినే ఎండమావి అంటారు. ఇప్పుడు మణిపూర్‌లో కనిపిస్తున్నవి కూడా అటువంటి ఎండమావులే. అక్కడ శాంతి అనేది ఎండమావిగానే మారిపోయింది. దాదాపు 18 నెలల క్రితం రెండు తెగల మధ్య ముదిరిన జగడం మొత్తం రాష్ట్రాన్నే కాదు దేశాన్నే వణికిస్తోంది. ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయనుకొంటుండగా మళ్లీ తుపాకులు పేలుతాయి. బాంబులతో కొన్ని ప్రాంతాలు దద్దరిల్లుతాయి. కేంద్ర దళాలు హుటాహుటిన రంగప్రవేశం చేస్తాయి. ఎక్కడ చూసినా ఉద్రిక్తత తాండవిస్తుంది. అలాంటి భయానక వాతావరణంలో సాధారణ ప్రజలు ఎలా మనుగడ సాగిస్తారు? ఎన్నో వేల మంది అందుకే వలసపోతున్నారు. అటువంటి సాహసం చేయలేక ఉండిపోయినవారు ఏ తుపాకి గుండుకో బలైపోతున్నారు. 2023, మే నెలలో రెండువర్గాల మధ్య పెద్దఎత్తున దాడులు జరిగాయి. కుకీ, మైతీలు చాలా కాలం నుంచే తగవుపడుతున్నా, 18 నెలలుగా మాత్రం ఎక్కువయ్యాయి. దానితో కేంద్రం తన బలగాలను పెద్దఎత్తున మొహరించి పరిస్థితిని అదుపు చేయడానికి ప్రయత్నిస్తోంది. అయితే ఆ ప్రయత్నాలు ఎంతవరకు సఫలమయ్యాయో తెలియదుకాని మిలిటెంట్ వర్గాలు మాత్రం మరింత బలపడ్డాయి. ఆ రెండు వర్గాలు యధేచ్ఛగా ఒక దానినొకటి ఊచకోత కోస్తున్నాయి. తాజాగా రాష్ట్రంలోని జిరిబామ్ జిల్లాలో 11 మంది అనుమానాస్పద మిలిటెంట్లను భద్రతా దళాలు మట్టుపెట్టాయి. దానితో రాష్ట్రమంతా మళ్లీ సెగలు, పొగలు వ్యాపించాయి.

తొలుత బోరోబెక్రా పోలీసు స్టేషన్‌పై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. అనేక దుకాణాలకు నిప్పుపెట్టారు. దానితో భద్రతా దళాలు, కుకీ మిలిటెంట్ల మధ్య తారస్థాయిలో ఎదురు కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో మొత్తం 11 మంది మిలిటెంట్లు హతమైనట్లు అధికారులు తెలిపారు. కొందరు సిఆర్‌పిఎఫ్ జవాన్లు కూడా గాయపడ్డారు. గత ఆదివారం (10,నవంబరు) మైతీ గ్రామాలపైన కుకీ మిలిటెంట్లు విరుచుకుపడంతో అయిదారు గ్రామాలకు చెందిన ప్రజలు తిరగబడ్డారు. అక్కడి కొండలపై నుంచి తుపాకులు, బాంబులు రవాణా కావడంతో తొలుత



మణిపూర్ హింస

కనిపెట్టలేకపోయినా తరువాత తెలుసుకొని భద్రతాదళాలు కూడా నాలుగు వైపుల నుంచి చుట్టుముట్టి మట్టుపెట్టాలని చూశాయి. గత సోమవారం నుంచి కొండ ప్రాంతాలలో ఉద్రిక్తతలు కూడా అధికమయ్యాయి.

కోతలకాలం కావడంతో పొలాల్లో పనిచేసుకుంటున్న తమతెగవారిని నిర్మూలించడానికి కుకీ వర్గాలు దాడులకు పాల్పడ్డాయని మైతీవర్గాలు ఆరోపించాయి. ఈ విధ్వంసకాండ ఆ తర్వాత మరో రెండు రోజులు కూడా కొనసాగింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతల పునరుద్ధరణ కోసమంటూ సాయుధ దళాల చట్టాన్ని (ఎఎఫ్‌ఎస్పీయె) కేంద్రం మరోసారి ప్రయోగించింది. గతంలో కూడా ఈ చట్టాన్ని ఉపయోగించి, తర్వాత తీసివేసింది. దానికింద ప్రత్యేకంగా నియమితులైన భద్రతా సిబ్బంది అనేక రకాల అరాచకాలకు పాల్పడడం, మహిళలపై అత్యాచారాలకు పాల్పడడంతో కేంద్రం ఆ చట్టాన్ని తొలుత ఉపసంహరించుకొంది. అయితే తాజా ఘటనలు కారణంగా ఆరు పోలీసు స్టేషన్ల పరిధిలో గత గురువారం నుంచి మళ్లీ అమలు చేయడం ఆరంభించింది. రెండువేల మందిపైగా ప్రత్యేక భద్రతా సిబ్బంది ఆయా ప్రాంతాలలో కాపుకాస్తూ రాష్ట్రంలో శాంతి భద్రతల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామంటున్నారు. కొండ ప్రాంతాలలోని కుకీలు తమకు ప్రత్యేక హక్కులు కావాలని చాలా సంవత్సరాల నుంచే డిమాండ్ చేస్తున్నారు. రకరకాల ఆందోళనలు చెలరేగినా, 2023 మే నెల నుంచి ఈ ఆందోళనలు హింసాత్మకమయ్యాయి. ఆ ఘటనల్లో దాదాపు 240 మంది మరణించగా, దాదాపు లక్ష మంది నిరాశ్రయులయ్యారు చేయవలసి ఉంది. అశాంతి ముదిరితే అది విభజనకు దారితీసే ప్రమాదం తలెత్తుతుంది.

కొండ ప్రాంతాల్లో నివసించే కుకీలు, మైదాన ప్రాంతాల్లోని మైతీల మధ్య ఘర్షణలతో పాటు దక్షిణ ప్రాంతంలోని నాగాల సమస్య కూడా మణిపూర్‌ను అతలాకుతలం చేస్తోంది. ఉఖ్రుల్ ప్రాంతంలోని వందలాది మంది నాగాలు రెండు రోజుల క్రితం జరిపిన నిరసన ప్రదర్శనలే ఇందుకు ఉదాహరణ.

'శాంతిని పరిరక్షించండి' అంటూ ఉఖ్రుల్ ప్రాంతం లోని నాగాలు దేశం దృష్టిని ఆకర్షించే విధంగా భారీ ప్రదర్శనలు పెద్ద సంచలనమే సృష్టించాయి. భారత్ మయన్మార్ సరిహద్దులో కంచె వద్దనీ, ప్రత్యేక సాయుధ బలగాలను వెంటనే ఉపసంహరించాలనీ ఈ నాగా శాంతి దళం ప్రధానంగా డిమాండ్ చేస్తోంది. కేంద్రం, మణిపూర్ ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొనకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరిస్తోంది. ఈ అంశంపై కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే దృష్టి సారించకపోతే మణిపూర్ మళ్లీ అగ్నిగుండంలా మారుతుంది.

# సింహళ రాజ్యంలో కొత్తతరం రాక!

శ్రీలంక

**గన్ని మోహన్**

సాంప్రదాయంగా వస్తున్న పార్టీలతో విసిగిపోయిన ద్వీపకల్పదేశం ప్రజలు ఈసారి వామపక్ష భావజాలం మెండుగా ఉన్న నాయకుడిని ఎన్నుకున్నారు. భారత్‌కు కనుచూపుమేరలోనే ఉన్న ద్వీపదేశం శ్రీలంకలో జరిగిన అధ్యక్ష ఎన్నికలు ఆ దేశంలో పాలన మార్పిడిని తెచ్చిపెట్టాయి. తీవ్ర ఆర్థికసంక్షోభంతో రెండేళ్ల నుంచి అతలాకుతలం అయిన ఈ దేశంలో వంశపారంపర్యంగా వస్తున్న పార్టీల పాలనకు ప్రజలు విసిగిపోయారు. ఉవ్వెత్తున ఎగిసిపడిన ఉద్యమంలో ఆనాటి అధ్యక్షుడు రాజపక్షే దేశం వీడివెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. మంత్రులనుసైతం ప్రజలు వీధుల్లో పరుగులు పెట్టించారు. అలాంటి శ్రీలంక దేశంలోజరిగిన ఎన్నికల్లో ఇపుడు కొత్తశకం ప్రారంభం అయింది. దేశంలో స్థిరత్వం రావాలంటే ఒకే పార్టీ అధికారంలోకి రావడం అనివార్యం అయింది. ఈ వారంలోనే ముగిసిన పార్లమెంటు ఎన్నికల్లో మూడొంతుల మెజార్టీ సాధన తప్పనిసరి అయింది. అందువల్లనే ముందస్తు ఎన్నికలకు వచ్చిన అనురకుమారదిస్సనాయకే కూటమి నేషనల్‌పీపుల్స్ పవర్ 159కిపైగా సీట్లు గెలిచింది.ఎన్నికల్లో ఈ ఎన్పీపీ కూటమికి 62శాతం ఓట్లు పోల్ అయ్యాయి. తమిళులు అధికంగా ఉండే జాఫ్నా ప్రాంతంలోకూడా దిస్సనాయకే కూటమికే ఎక్కువ వచ్చాయి. దిస్సనాయకేకు ప్రత్యర్థిగా అధ్యక్ష ఎన్నికల్లో పోటీచేసిన సాజిత్‌ప్రేమదాస కూటమి మొత్తం ఓటమి పాలయింది. ప్రత్యర్థిపార్టీలుగా మారి పోయిన రణిల్ విక్రమ్‌సింఘే పార్టీ కేవలం మూడుస్థానాలకే పరిమితం అయింది.

దిస్సనాయకే కూటమికి ఈ పార్లమెంటు ఎన్నికల్లో మూడింట రెండొంతులకుపైగా మెజార్టీ వచ్చింది. గతంలోపాలించిన రాజపక్ష కుటుంబం లోని ముఖ్యసభ్యులతోపాటు సగానికిపైగా పాత ఎంపిలు ఎన్నికల్లో పోటీయే చేయలేదు. మొత్తం 225 స్థానాల్లో 196 సీట్లకు ఎంపిలను ఎన్నుకోవాల్సిఉంటే మిగిలిన స్థానాలు దామాషా ప్రాతినిధ్యం ప్రకారం ఏపార్టీకి ఎన్ని ఓట్లు వచ్చాయన్న ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తారు. అధిక ద్రవ్యోల్బణం, ఆహారం, ఇంధన కొరత కారణంగా ఏర్పడిన రాజకీయ సంక్షోభంతో ప్రజలు రోడ్లపైకి వచ్చారు. రాజపక్ష పదవీచ్యుతి అనంతరం ఆయనస్థానంలో వచ్చిన రణిల్ విక్రమ్‌సింఘే తనకున్న పాలనాపరమైన అనుభవంతో అంతర్జాతీయ సంస్థలనుంచి నిధుల సాయం అందుకోగలిగారు. ఐఎంఎఫ్ నుంచి శ్రీలంకకు మూడు బిలియన్ డాలర్లు అంటే సుమారుగా 25 వేలకోట్ల రూపాయల బెయిలౌట్ ప్యాకేజి లభించింది. శ్రీలంకలో ఏర్పడిన పరిస్థితుల కారణంగా ఆదేశ ఆర్థిక వ్యవస్థ పతనం అంచుకు చేరి పోయింది. ప్రస్తుతం 2.2శాతం మాత్రమే వృద్ధిలో ఉంది.



అనురకుమార దిస్సనాయకే

దేశంలో పేదరికం కూడా పెరిగింది. 25.9శాతానికి పేదరికం పెరిగింది. ఇలాంటి విపత్కరపరిస్థితుల్లో అధ్యక్షపదవి చేపట్టిన దిస్సనాయకేను ప్రజలు మంచి మెజార్టీయే ఇచ్చారు. తక్కువ పన్నులు, వామపక్ష ఆర్థిక విధానాలకు మద్దతుగాజరిగినప్రచారం దిస్సనాయకేకు కలిసొచ్చింది. 50శాతం కంటే తక్కువ ఓట్లతో గెలిచి శ్రీలంకఅ ధ్యక్షుడుగా వచ్చిన మొదటి వ్యక్తి దిస్సనాయకే. జనతా విముక్తి పేరున పార్టీని స్థాపించి అనతికాలం లోనే పలుకుబడి పరపతి ఉన్న పార్టీగా మార్చివేసారు. రాజకీయ సంస్కృతిని మారుస్తానని, గత ప్రభుత్వాల అవినీతిపై చర్యలుంటాయని గెలిపించిన దేశం రుణం తీర్చుకుంటానంటూ ఎన్నికల్లో భారీ ప్రతిజ్ఞలే చేసిన దిస్సనాయకే ఇపుడు తన పార్టీని తిరుగులేని శక్తిగా మార్చేందుకు అహరహం శ్రమించారు. అందుకు తగినట్లుగానే మొత్తం 107 స్థానాల్లో గెలిచారు. మిగిలిన స్థానాల్లోకూడా దామాషా పద్ధతిలో తమకే ఎక్కువ రాగలవని ఆయన ధీమా. శ్రీలంకను దశాబ్దాలుగా పాలించిన రాజపక్ష కుటుంబపాలనలో ప్రజలు ఆహార సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. ఉపాధిరంగం కుదేలయింది. అవినీతి రాజ్యమేలడంతోపాటు చైనాతో అంటకాగి అత్యంత ప్రతిష్టాత్మకమైన హాంబన్‌తొట్ట అంతర్జాతీయ ఓడరేవును 99 ఏళ్లకు చైనాకు లీజుకిచ్చేసి అంతులేని అవినీతికి పాల్పడ్డారని అప్పట్లో రాజపక్ష కుటుంబంపై ప్రజలు ధ్వజమెత్తారు. సహనం చచ్చిన శ్రీలంక ప్రజానీకం ఒకదశలో అధ్యక్షభవనంపైకి దాడికూడా చేసారు. విదేశాలకు పరారయి అనంతరం తాత్కాలికప్రధాని అభయంతో మళ్లీ దేశానికి వచ్చిన రాజపక్ష కుటుంబం అంటేనే ప్రజలు ఏవగించుకునే పరిస్థితి వచ్చింది. చుక్కలనంటిన నిత్యావసరాల ధరలు, పెట్రోలు డీజిల్ కొరత ఒక్కపూట కూడా తిండికిలేని పరిస్థితులతో కొట్టుమిట్టాడిన శ్రీలంక ప్రజలు ప్రత్యామ్నాయాలను అన్వేషించి దిస్సనాయకే పార్టీని గెలిపించారు. గతపార్లమెంటులో కేవలం మూడేమూడుస్థానాలుసాధించిన జెవీపి ఇపుడు ఎన్పీపీ కూటమిలో కీలకంగా మారింది. దీనికితోడు శ్రీలంక ప్రధానిగా హరిణి అమరసూరియా పాలనపగ్గాలు చేపట్టి దేశాన్ని ఆర్థిక సంక్షోభంనుంచి బయటపడేయడంతోపాటు అప్పుల ఊబినుంచి సింహళదేశాన్ని ప్రగతిపథం లోకి నడిపించగలరని ప్రజలు విశ్వసించారు. ముందు ధరలను అదుపుచేయడం, ప్రజల జీవనవ్యయాన్ని తగ్గించేదిశగా చర్యలుచే పట్టడంతోపాటు ఉపాధికల్పన పెంచాలి. అన్నింటి కంటే ముఖ్యంగా ఇపుడు కొత్త పాలకులు అటు చైనాతోను ఇటు భారత్‌లోను అనుసరించే విదేశాంగవిధానం కూడా ఇపుడు ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఆకోవనుంచి చూస్తే ఇపుడు పిన్నవయస్కుడయిన అనురకుమార దిస్సనాయకే పాలన తీరుకొంత వామపక్ష సంస్కరణలతో ఉంటుందని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఎలాంటి భావ జాలం ఉన్నా విపత్కరపరిస్థితిలో వేలాడుతున్న సింహళ దేశాన్ని మళ్లీ ప్రకాశింపచేయాల్సిన గురుతర బాధ్యత కొత్త పాలకులపైనే ఉంది.

# సాంకేతిక అక్షరాస్యత పెరిగితేనే సార్థకత



**సుంకవల్లి సత్తిరాజు**

నేటి ఆధునిక ప్రపంచంలో సాంకేతిక పరిజ్ఞానం వినూత్న పోకడలు సంతరించుకుంటున్నది. టెక్నాలజీలో సంభవిస్తున్న మార్పులకు అనుగణంగా ప్రతీ ఒక్కరూ అప్‌డేట్ కావలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అక్షర జ్ఞానం లేని వారిని ఇప్పటివరకు నిరక్షరాస్యులుగా పరిగణిస్తున్నాం. అయితే సాంకేతిక పరిజ్ఞానం పెరిగి,ప్రపంచమంతా డిజిటలైజేషన్ వైపుపరు గులు తీస్తున్న వర్తమానంలో అక్షరాస్యతకు అర్థం మారింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, నిత్యజీవితంలో సంభవిస్తున్న మార్పులకు అనుగుణంగా విద్యను అభ్యసించడం, సాంకేతిక సాధనాల ద్వారా ఇతరులతో కమ్యూనికేషన్ సంబంధాలను నెలకొల్పుకుని, బ్రతుకు దెరువుకు మార్గాలను అన్వేషించుకుని, టెక్నాలజీ ఆధారిత మోసాల నుండి తమను తాము కాపాడుకోవడానికి ప్రయత్నించాలి. సాంకేతిక పరిజ్ఞానం లేని వారిని వర్తమానంలో నిరక్షరాస్యులుగా పరిగణించవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. భవిష్యత్తులో టెక్నాలజీ మరింత కీలక భూమిక పోషించే అవకాశాలున్నాయి. సాంకేతిక విప్లవం విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న మాట వాస్తవం. గతంలో మనకు ఏ చిన్నసలహా కావాలన్నా ఇతరులమీద ఆధారపడే వారం. మన అనుమానాలను నివృత్తి చేసే వారికోసం అష్టకష్టాలు పడేవారం. ఇప్పుడా పరిస్థితి లేదు. క్షణాల్లో మన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 'అంతర్జాలం' మంత్రదండంలా మన ముందు ప్రత్యక్షమోతున్నది. ఇందుగలడందు లేడను సందేహంబొలదన్నట్లుగా ....మన సందేహాలకు సమాధానాలిచ్చే సకల విజ్ఞాన సమాహారంలా "అంతర్జాలం" క్రియాశీల పాత్ర పోషిస్తున్నది. టి.విలు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు సాంకేతిక రంగంలో పెనుమార్పులకు నాంది పలికాయి. సాంకేతిక విప్లవం మానవ జీవితాన్నే మార్చేసింది.సాంకేతిక పరికరాల వలన నేటి ప్రపంచమే మన చేతిలో ఇమిడిపోయింది. సాంకేతిక సాధనాలు మన నిత్య జీవితంలో అంతర్భాగమైపోయాయి. అయితే సాంకేతిక విద్యను సరైన దారిలో నడిపించకపోతే లాభాలకంటే నష్టాలే అధికంగా ఉంటాయి. విద్యతో వివేకాన్ని పెంపొందించుకోవచ్చు అహంకారాన్ని అలవరచుకోవచ్చు. అలాగే సాంకేతిక విద్యా నైపుణ్యంతో నిర్మాణాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకోవచ్చు టెక్నాలజీని విధ్వంసానికీ వినియోగించవచ్చు. మన ఆలోచనా విధానంలోనే సర్వం ఇమిడిఉన్నది. సద్వినియోగంతో అభివృద్ధిని పెంపొందించవచ్చుదుర్వినియోగంతో పతనాన్ని కొని తెచ్చుకోవచ్చు. తాను చెడిందే కాకుండా ఇతరులను చెడగొట్టడానికి కూడా సాంకేతిక విద్య నేడు అందుబాటులో ఉంది. నేటి యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు. విజ్ఞానాన్ని వినాశనానికి ఉపయోగించడం దారుణం.

ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం విరివిగా ఉపయోగపడుతున్నది. క్షణాలమీద పనులన్నీ జరిగిపోతున్నాయి. గతంలో తంతితపాలా ద్వారా సమాచారాన్ని అందించడానికి వారాలతరబడి ఎదురు చూసేవాళ్లం. ఇప్పుడు చరవాణి ఆ పరిస్థితిని తారుమారు చేసి, సత్వరమే మన సందేశాలను ఇతరులకు చేరవేసే సౌలభ్యం ఏర్పడింది. ప్రమాదాలకైనా, ప్రమోదాలకైనా చరవాణి వినియోగం తప్పనిసరైనది. ఇలాంటి సాంకేతిక విప్లవ పరిణామాలను యువత సరైన రీతిలో వినియోగించడం లేదు.సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో మానవ మేథస్సుకు పదును పెట్టడం తగ్గిపోయింది. ఆలోచనా విధానం మారిపోయింది. పుస్తకపఠనం తగ్గిపోయి, అంతర్జాల విన్యాసం పెరిగి పోయింది. వాట్సప్, ఫేస్బుక్, ఇన్ స్టా, ట్విట్టర్,ఎక్స్‌ల వాడకం పెరిగింది. మంచి కోసం ఉపయోగపడవలసిన సాంఘిక మాధ్యమాలు అసభ్యతకు, అశ్లీలతకు దారితీస్తున్నాయి. అన్ని రంగాలలోను ఈ సాంకేతిక విప్లవ పైశాచికత్వం కట్టలు తెంచుకుని కరాళనాట్యం చేస్తున్నది. విద్యాధికులు కూడా సాంఘిక మాధ్యమాలను దుర్వినియోగపరచడం సభ్యతకు తిలోదకాలివ్వడమే.ఇక విద్యార్థులలో మొబైల్ వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయింది. కొంతమంది యువతకు పగలూ రాత్రీ అనే తేడా లేకుండా కూర్చున్నా, నిలుచున్నా,



నడుస్తున్నా మొబైల్ ఛాటింగే తప్ప మరో ధ్యాస లేదు. అనుక్షణం మొబైల్‌లోనే మునిగిపోయి, అదే జీవితమనే భ్రమలో బ్రతుకుతూ బద్ధకస్తులుగా, సోమరిపోతుల్లా మానసిక రోగుల్లా తయారౌతున్నారు.ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక రంగంలో వస్తున్న వికృత పోకడలపై మంచీ చెడూ తార తమ్యం తెలిసేలా నేటి విద్యార్థులకు, యువతకు దిశానిర్దే శం చేయాలి. సాంకేతిక విద్య నిర్మాణాత్మకమైన కార్యక్ర మాలకే గాని నైతిక విలువల విధ్వంసానికి వినియోగించరా దనే సత్యాన్ని విశదీకరించాలి.నేటి సాంకేతిక ప్రపంచంలో అనైతికత విశృంఖల విహారం చేస్తున్న మాట యధార్థం. సామాజిక మాధ్యమాలు మనుషుల మధ్య దూరం తగ్గించినా మనసుల మధ్య దూరం పెంచేసాయి. మానవ సంబంధాలకు విఘాతం కలిగింది. విలువలు నశించాయి. ఎక్కడో విదేశాల్లో కూర్చుని సాంకేతిక పరిజ్ఞానం సాయంతో మోసాలకు పాల్పడుతూ, కోట్లు కూడ బెట్టి విలాసాల్లో మునిగి తేలుతున్న వారు కోకొల్లలు. 'కాదేదీ కవిత కనర్హం' అన్నట్లుగా మోసాలకు,అక్రమ ధనార్జనకు అన్ని మార్గాలను అవలంభిస్తున్నారు.అడ్డదార్లు తొక్కుతున్నారు. మొబైల్ ఫోన్ల ద్వారా ఓ.టి.పి లు అడగడం, లింక్ లను పంపించి క్లిక్ చేయమనడం ద్వారా డబ్బులు కాజేయడం వంటి ఆర్థిక నేరాలు జరుగుతున్నాయి. అపరిచిత వ్యక్తులు వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రాంల పలకరింపులతో దగ్గరై మోసాలకు పాల్పడుతున్నారు. నేటి కాలంలో యూట్యూబ్ ద్వారా, రీల్స్ ద్వారా చదువు లేని వారు సైతం లక్షల్లో డబ్బు సంపాదిస్తున్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ కల్పన కష్ట సాధ్యమైన తరుణంలో సోషల్ మీడియా సంపాదనకు ఒక వేదికగా మారింది. ఇందులో తప్పు పట్టవలసిన అవసరం లేదు. అయితే జుగుప్సాకరమైన కంటెంట్‌ను కొంతమంది సామాజిక మాధ్యమాల్లో చొప్పిస్తూ, సమాజానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. మొబైల్ ఫోన్లు బాలలకు కూడా అందుబాటులోకి వచ్చిన తరుణంలో సోషల్ మీడియా వారిపై విస్తృత ప్రభావం చూపెడుతున్నది. మొబైల్ ఫోన్ల మాయాజాలంలో జనం తలమునకలై పరవశించి పోతున్నారు. మంచి చెడుల విచక్షణ నేటి యువత పట్టించుకోవడం లేదు. కేవలం డబ్బు సంపాదించడానికే చదువులన్న ధోరణి ప్రబలిపోయింది. నీతిని బోధించే చదువులు అంతరించి పోయాయి. టెక్నాలజీ పెరిగినా, దానిని సక్రమ పంథాలో వినియోగించాలన్న జ్ఞానం లోపించడం వలన, మోసంతో నైనా కోట్లు కూడబెట్టాలనే దురాశ ప్రబలడం వలన అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానం సైబర్ నేరాలకు దారితీస్తున్నది. ఆర్థికపరమైన మోసాలకు పాల్పడడం, స్త్రీలను హింసించడం, బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడడం వంటి చర్యల ద్వారా సాంకేతికత అనైతికతకు దారితీస్తున్నది. పుస్తకాలను చదవడం వదిలేసి "గూగూల్ సెర్చ్ ఇంజన్" పై ఆధారపడుతున్నారు. గ్రంథ పఠనం పై ఆసక్తి తగ్గి, సాంఘిక మాధ్యమాలపై అభిరుచి పెరిగి మానసికం గా అనేక కష్టాలు కొని తెచ్చు కుంటున్నారు. గణితంతో పని లేదు. గడియారాల అవసరం లేదు. కాలిక్యులేటర్లకు కూడా కాలం చెల్లింది. క్యాలెండర్లు,కాలిక్యులేటర్లు, సమయం, అలారం అన్నీ మొబైల్ ఫోన్లలో నిక్షిప్తం చేయబడ్డాయి. లక్షల జీతం ఆర్జిస్తున్న వారికి సైతం కనీస గణితం రాదు. ప్రతీ చిన్న విషయానికి మొబైల్ ఫోన్లు చూసే అలవాటు ఏర్పడింది. మెదడుకు చురుకుదనం లేదు. మేథస్సుకు పదును పెట్టే అవకాశం లేక మొద్దు బారిన మెదళ్ళు తయారౌతున్నాయి. యువతలో పెరిగిన మొబైల్ వ్యాపకం, సోషల్ మీడియా ప్రభావం నైతిక పతనం వైపు పరుగులు పెట్టిస్తున్నది. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న సాంకేతిక వ్యవస్థలను, మొబైల్ ఫోన్లను, నిర్మాణాత్మకంగా,సమాజ ప్రగతికి,వ్యక్తిగత అభివృద్ధికి, విద్యకు, ఉపాధికి, ఉన్నతమైన కెరీర్ నిర్మాణానికి సక్రమమైన పద్ధతిలో వినియోగించుకోవచ్చు. అలా కాకుండా దేశం, ప్రపంచం ఏమైనా ఫర్వా లేదు. తమ సరదాలు, తమ ఉన్మాద చేష్టలే తమకు ముఖ్యమని భావించి, ఇదే తరహా లో సామాజిక మాధ్యమాలను దుర్వినియోగ పరిస్తే ఇక సమాజంలో తావుండదు. మానవ జ్ఞానంపై కారుమబ్బులు కమ్ముకుంటే, సాంకేతికతను అనైతికత కార్యకలాపాల కోసం వినియోగిస్తే, భవిష్య పరిణామాలు తీవ్రంగా ఉంటాయి. ప్రపంచ దేశాలు ఈ విషయంలో తగిన జాగరూకత వహించాలి.

# ప్రభుత్వ ఉద్యోగాల్లో కోత తప్పదు

## వివేక్ రామస్వామి కీలక సంకేతాలు

### వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీగా కరోలిన్ లెవిట్

**వాషింగ్టన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైన రిపబ్లికన్ నాయకుడు డొనాల్డ్ ట్రంప్ తన కేబినెట్‌లో భారత సంతతికి చెందిన వివేక్ రామస్వామికి కీలకబాధ్యతలు కేటాయించారు. ఈక్రమంలోనే వివేక్ వ్యాఖ్యలు ఇపుడు చర్చనీయాంశం అయ్యాయి. అగ్రరాజ్య ప్రభుత్వ ఉద్యోగాల్లో భారీగా కోతలు విధించే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఫ్లోరిడాలోని ట్రంప్ ఎస్టేట్ మారలాగోలో జరిగిన ఒక కార్యక్రమంలో వివేక్ రామస్వామి కూడా పాల్గొన్నారు. అక్కడే వివేక్ మాట్లాడుతూ లక్షలమంది ఫెడరల్ బ్యూరోక్రాట్లను బ్యూరోక్రసీనుంచి సామూహికంగా తొలగించే స్థాయిలో తనతోపాటు ఎలాన్ మస్క్ కూడా సిద్ధంగా ఉన్నామని, అలా ఈ దేశాన్ని పరిరక్షించాలనుకుంటున్నట్లు ఉద్యోగుల కోతలపై ముందే సంకేతాలిచ్చారు. ఎలాన్ మస్క్ గురించి తెలుసోలేదో కానీ ఆయన ఒలి తీసుకురాబోయే రంపం తెచ్చారు. మేం దాన్ని బ్యూరోక్రసీకి వాడాలనుకుంటున్నామని నాలుగేళ్లలో మన దేశ ఆర్థిక పరిస్థితి దిగజారుతూ వస్తోందని, మనం ఇపుడు పతనం అంచున ఉన్నామని ఆయన గుర్తుచేసారు. ఈపరిస్థితుల్లో మనం ఎంత మాత్రం కొనసాగకూడదని మంచిరోజులు ముందున్నాయన్నారు. అమెరికాలో కొత్తపొద్దు పొడుస్తోందని నిబద్ధత, కఠిన శ్రమతో దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు మేం సిద్ధం అవుతున్నామన్నారు. జాతితో సంబంధం లేకుండా నైపుణ్యం కలిగిన వ్యక్తులకు ఉద్యోగాలు కల్పించాలన్నదే మా ఆశయమని రామస్వామి అన్నారు. అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్ తన గెలుపుకోసం కృషిచేసిన వారిని కీలక పదవుల్లో నియమిస్తున్నారు. ఈక్రమంలోనే టెస్లా



అధిపతి ఎలాన్‌మస్క్, భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్‌రామస్వామిలకు తన కమిటీలో చోటు కల్పించారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ(డోజ్)కు సంయుక్త సారథులుగా నియమించారు. ప్రభుత్వ వ్యవస్థలో వీరు కీలక మార్పులు తీసుకురానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ డోజ్ విభాగం కోసం ఉద్యోగుల నియామకాలు కూడా ప్రారంభించారు. ఈతాజా సోషల్ మీడియాలో ఎక్స్‌లో ఒక పోస్ట్ ఇపుడు వైరల్ అవుతోంది. మస్క్, వివేక్‌లు 80 గంటలు పనిచేసేవారు హై ఐక్యూ ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలని పోస్టులో స్పష్టం చేయడం చర్చనీయాంశంగా మారింది.


ఇపుడు శ్వేతసౌధం మీడియా కార్యదర్శిగా పిన్నవయస్కురాలైన మహిళను నియమించారు. 27 ఏళ్ల కరోలిన్ లెవిట్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. వచ్చే ఏడాది జనవరి 20న ట్రంప్ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేయగానే కరోలిన్ తన బాధ్యతలు చేపట్టనున్నారు. అమెరికా చరిత్రలోనే ఈ బాధ్యతలు నిర్వర్తించనున్న అతిచిన్న వయస్కురాలుగా లెవిట్ నిలిచింది. ఎన్నికల సమయంలో ట్రంప్ ప్రచారానికి జాతీయ మీడియా కార్య దర్శిగా కరోలిన్ పనిచేసారు. అంతకుముందు ట్రంప్ హయాంలో వైట్‌హౌస్‌లో అసిస్టెంట్‌ప్రెస్ సెక్రటరీగా కూడా పనిచేసారు.



# భారత్ అధికారులతో అర్ష్ దల్లా అరెస్టుపై చర్చలు

## కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ

**ఒట్టావా, నవంబరు 16:** భారత ప్రభుత్వం ఉగ్రవాదిగా ప్రకటించిన ఖలిస్తానీ వేర్పాటువాది అర్షదీప్ సింగ్ అలియాస్ అర్ష్ దల్లాను కెనడా పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అతడిని తమకు అప్పగించాలని ఇటీవల కెనడాను భారత్ కోరింది. ఈ విషయంపై కెనడా విదేశాంగ మంత్రి మెలానీ జోలీ స్పందిస్తూ అతడిని అప్పగించే విషయంపై భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు. శుక్రవారం పెరూలోని లిమాలో జరిగిన ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార వార్షిక శిఖరాగ్ర సమావేశంలో మెలానీ జోలీ మాట్లాడుతూ ప్రస్తుతం అర్ష్ దల్లా కేసులో విచారణ జరుగుతోందని కాబట్టి ఆ విషయమై ఎటువంటి వ్యాఖ్యలు చేయదలుచుకోలేదని అన్నారు. అతడికి సంబంధించి ఏవైనా విచారణలు చేయాల్సి ఉంటే భారత దౌత్యవేత్తలతో చర్చలు జరుపుతామని తెలిపారు. అక్టోబరు 27, 28 తేదీల్లో మిల్టన్ పట్టణంలో కాల్పులు జరిగిన ఘటనలో సింగ్ ప్రమేయం ఉన్నట్లు గుర్తించిన కెనడా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు, పోలీసులు అతడిని అరెస్టు చేశారు. పంజాబ్‌లోని మోగా జిల్లాకు చెందిన దల్లాపై భారత్‌లో హత్య, వేధింపులు, ఉగ్రవాదం సహా పలు కేసులు ఉన్నాయి. గతేడాది జనవరిలో భారత ప్రభుత్వం అతడిని ఉగ్రవాదిగా ప్రకటించింది. పెద్ద మొత్తంలో డ్రగ్స్, ఆయుధాల స్మగ్లింగ్‌లో ఇతడి పాత్ర ఉందని కేంద్ర హోంమంత్రిత్వశాఖ కూడా తెలిపింది. దల్లాకు సంబంధించిన పలు కేసులను జాతీయవిచారణ సంస్థ దర్యాప్తు చేస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాది, గుర్తుతెలియని వారి కాల్పుల్లో హతమైన నిజ్జర్‌కు దల్లా సన్నిహితుడు.




# తమిళనాడులో పెరుగుతున్న శీతాకాలం వైరస్‌లు

**చెన్నై, నవంబరు 16:** శీతాకాలం ప్రవేశించి ఉధృతంగా చలిపెరగడంతో వైరస్ కేసులు కూడా అదేస్థాయిలో పెరుగుతున్నాయి. 75శాతానికి పైగా ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతున్నట్లు వైద్య అధికారులు గుర్తించారు. తమిళనాడులోని 38 జిల్లాల్లో 326 మందిపై పరీక్షలునిర్వహిస్తే ఇన్‌ఫ్లుయేంజా ఎహెచ్‌వన్‌ఎన్1, ఎహెచ్3ఎన్2 ఇన్‌ఫ్లుయేంజా బితో సహా పదిరకాల వైరస్‌లను గుర్తించారు. ఎక్కువగా జలుబు దగ్గు శ్వాసకోస ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 75.4శాతం మందికి జలువు సోకిందని, ఇందుకు వైరస్‌లే కారణమని 44శాతం మందికి ఇన్‌ఫ్లుయేంజా వైరస్‌లు సోకినట్లు వైద్య అధికారులు తెలిపారు. అంటువ్యాధుల రేటు అంత భారీ స్థాయిలో లేకపోవడంతో ఆసుపత్రుల్లో ఇన్‌పేషెంట్లుగా కాకుండా ఒపిడి విభాగంలోనే చికిత్సలు అందిస్తున్నారు. రోగులు కూడా ఔట్‌పేషెంట్ చికిత్సకే మొగ్గుచూపిస్తున్నారు. వర్షాకాలంలో ఈవైరస్ ఎక్కువగా వ్యాపిస్తుందని భయపడేంత నష్టం లేదని ప్రజారోగ్యశాఖ స్పష్టం చేసింది.

# గత పాలకుల పాలసీలు ఓటుబ్యాంకు రాజకీయాల కోసమే

## ప్రధాని నరేంద్రమోడీ ధ్వజం

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ఓటుబ్యాంకు రాజకీయాలకోసమే గత ప్రభుత్వాలు పాలసీలు తెచ్చాయని తాము అధికారంలోకి వచ్చాకే ప్రభుత్వంపైప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించామని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. శనివారం జరిగిన ఒక సదస్సులోప్రధాని మాట్లాడుతూ ఉగ్రవాదం తదితర అంశాలను తమ ప్రభుత్వం ఎలా ప్రతిఘటిస్తున్నదీ వివరించారు. సదస్సు ప్రాంగణంలో ప్రదర్శించిన 26/11 ముంబయి పేలుళ్ల కథనాలను మోడీ వీక్షించారు. తర్వాత మాట్లాడుతూ ఆ సమయంలోభారత ప్రజలు సురక్షితంగా లేరని చెప్పేందుకు కొందరు ఉగ్రవాదాన్ని ఉపయోగించేవారని, కానీకాలం మారిందని, ఇపుడు ఉగ్రవాదులు వారి సొంత గడ్డపైనే అభద్రతాభావంతో ఉంటున్నారని, భయం భయంగా బతుకుతున్నారని, ఇక వారు మనల్ని ఎప్పటికీ భయపెట్టలేరని చెప్పిన మోడీ అదే సమయంలో విపక్షాలపై విమర్శల దాడిచేసారు. ఇపుడు ప్రపంచంలోని చాలా దేశాల్లో ఎన్నికల తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయని కానీఈ దేశ ప్రజలు మమ్మల్ని నమ్మి మూడోసారి అవకాశం ఇచ్చారని, గత ప్రభుత్వాలు ఓటుబ్యాంకు రాజకీయాలకోసం పాలసీలను తీసుకొచ్చాయని, ఆపరిస్థితిని మేం పోగొట్టామని ప్రభుత్వంపై ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించామని, మా విధానాలతోప్రజలను ఆశావహ దృక్పథంవైపు నడిపిస్తున్నట్లు చెప్పారు. ప్రజలచేత



ప్రజలకొరకు, ప్రజలే అనే మంత్రంతో మా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ప్రజల కోసం ఎక్కువగా ఖర్చుచేయాలని వారి కోసం ఎక్కువగా పొదుపుచేయాలనేదే మా విధానం అని మోడీ అన్నారు.

# డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చే యోచన లేదు

## అమెరికాకు ఇరాన్ సందేశం

**టెహ్రాన్, నవంబరు 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల సమయంలో రిపబ్లికన్ నేత డొనాల్డ్ ట్రంప్‌పై వరుస హత్యాయత్నాలు తీవ్ర కలకలం రేపాయి. దీని వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అప్పట్లో ఆరోపణలు రావడంతో అగ్రరాజ్యం గట్టిగా హెచ్చరించింది. ఈ క్రమంలోనే టెహ్రాన్ స్పందిస్తూ.. తమకు అలాంటి ఉద్దేశం లేదని చెప్పింది. ఈ మేరకు బైడెన్ సర్కారుకు సందేశం పంపినట్లు తాజాగా న్యూయార్క్ టైమ్స్ కథనం వెల్లడించింది. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో ట్రంప్‌పై రెండుసార్లు హత్యాయత్నాలు జరిగాయి. దంతో అప్పట్లో ఆయన ప్రచార బృందం ఓ ప్రకటన విడుదల చేసింది. 'యుఎస్‌లో అస్థిరత, గందరగోళాన్ని సృష్టించాలని ఇరాన్ ప్రయత్నిస్తుంది. మాజీ అధ్యక్షుడు ట్రంప్‌నకు కచ్చితమైన ముప్పు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ కార్యాలయం హెచ్చరించింది' అని అందులో పేర్కొంది. ట్రంప్ హయాంలో 2020లో జరిగిన ఇరాన్ మేజర్ జనరల్ ఖాసీం సులేమానీ హత్యకు ప్రతీకారంగానే టెహ్రాన్ ఈ కుట్రలకు పాల్పడుతున్నట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ క్రమంలోనే ఈ యేడాది సెప్టెంబరులో బైడెన్ ప్రభుత్వం టెహ్రాన్‌కు గట్టి హెచ్చరికలు చేసింది. ట్రంప్‌నకు హానీ తలపెట్టాలని



చూస్తే దాన్ని యుద్ధాన్ని ప్రేరేపించే చర్యగా పరిగణించాల్సి వస్తుందని హెచ్చరించింది.

దీనికి ఇరాన్ స్పందిస్తూ అక్టోబరులో తమ వివరణ పంపించినట్లు తాజా కథనం వెల్లడించింది. 'సులేమానీ హత్య నేరపూరిత చర్యే. అయితే దీనిపై మేం అంతర్జాతీయ న్యాయ మార్గాల్లోనే పోరాటం చేస్తాం. అంతేగానీ, హింస్మాతక ఘటనతో ప్రతీకారం తీర్చుకోవాలనుకోవట్లేదు. ట్రంప్‌ను హత్య చేసే ఉద్దేశం మాకు లేదు' అని ఇరాన్ తమ సందేశంలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఈ మెసేజ్‌ను ఇరాన్ అధికారులు కూడా ధ్రువీకరించినట్లు సదరు కథనం తెలిపింది. దీనిపై అగ్రరాజ్య అధికారులు ఇంకా స్పందించనప్పటికీ టెహ్రాన్ సుప్రీంలీడర్ అయతుల్లా అలీ ఖమేనీ నుంచే ఈ సందేశం వచ్చినట్లు సమాచారం.

# మంత్రులు,ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడి

## కిడ్నాప్‌లు, హత్యలపై ధ్వజమెత్తిన మణిపూర్ ప్రజలు



**ఇంఫాల్, నవంబరు 16:** కిడ్నాప్‌కు గురయిన మహిళలు, పిల్లల హత్యలపై పెల్లుబికిన నిరసనతో మంత్రులు, ఎమ్మెల్యేల ఇళ్లపై జనం దాడులు చేసారు. న్యాయంకోసం డిమాండ్‌చేసారు. కుకీ, మైయిటీ జాతుల వైరంలో రగులుతున్న మణిపూర్‌లో మళ్లీ హింస ప్రజ్వరిల్లింది. గతవారం జిరిబామ్‌లోని బోకోబెరాలో కుకీ మిలిటెంట్లు దాడిచేసారు. కొందరు మహిళలు, పిల్లల్ని కిడ్నాప్ చేసారు. ఈ సందర్భంగా భద్రతా దళాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పదిమంది కుకీ మిలిటెంట్లు చనిపోయారు. కిడ్నాప్ అయిన ఒకే కుటుంబానికి చెందిన మహిళలు, పిల్లలతోసహా ఆరుగురిని కుకీ మిలిటెంట్లు దారుణంగా హత్యచేసారు. ముగ్గురి మృతదేహాలు శుక్రవారం రాత్రి నదిసమీపంలో కనిపించాయి. మృతుల్లో ఒక మహిళ ఒకచిన్నారి ఉన్నారు. దీనితో మైయిటీ వర్గానికి చెందిన ప్రజలు రాజధాని ఇంఫాల్‌లో శనివారం భారీ నిరసన చేపట్టారు. తమ వర్గం హత్యలపై న్యాయ విచారణచేయాలని డిమాండ్ చేసారు. ఇద్దరు మంత్రులు, ముగ్గురు ఎమ్మెల్యేల ఇళ్లపై దాడులు చేసారు. ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ మంత్రి సపమ్ రంజన్ నివాసంపై గుంపు దాడికి పాల్పడింది. పశ్చిమ ఇంఫాల్ జిల్లాలోని సగోల్‌బండ్‌ప్రాంతంలో సీఎం ఎన్ బీరేన్‌సింగ్ అల్లుడు బిజెపి ఎమ్మెల్యే ఆర్కే ఇమో నివాసం ముందు కూడా ఆందోళనకారులు నిరసన తెలిపారు. హత్యలపై ప్రభుత్వం స్పందించాలని నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. అలాగే కైషామ్‌థాంగ్ నియోజకవర్గం స్వతంత్ర ఎమ్మెల్యే సపం నిషికాంత సింగ్‌ను కలిసేందుకు ఆయన నివాసానికి నిరసనకారులు చేరుకున్నారు. అయితే రాష్ట్రంలో ఆయన లేరని చెప్పడంతో ఆ ఎమ్మెల్యేకు చెందిన పత్రికా కార్యాలయం భవనంపై దాడిచేసారు. ఈ నిరసనల క్రమంలో మణిపూర్‌లోని కొన్ని జిల్లాల్లో నిరవధిక నిషేధిత ఆంక్షలు ప్రకటించారు. ఇంఫాల్ వెస్ట్, ఈస్ట్,బిష్ణుపూర్, తౌబాల్, కక్సింగ్, కాంగ్‌పోక్సి, చురచంద్‌పూర్‌లో రెండురోజులపాటు, మొబైల్ ఇంటర్నెట్ సేవలు బంద్ చేసారు.

# మస్క్‌కు రష్యాతో ఉన్న సంబంధాలపై విచారణ చేపట్టాలి

## డెమొక్రటిక్ సెనేటర్ల డిమాండ్

**వాషింగ్టన్, నవంబర్ 16:** అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ విజయంకోసం స్పేస్‌ఎక్స్ అధినేత ఎలాన్ మస్క్ తీవ్రంగా కృషి చేశారు. దీంతో ఆయనకు ట్రంప్ కీలక బాధ్యతలు అప్పగించారు. మస్క్‌తో పాటు భారత సంతతికి చెందిన పారిశ్రామికవేత్త వివేక్ రామస్వామిలను డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ సంయుక్త సారథులుగా నియమించారు. మరోవైపు మస్క్‌పై డెమోక్రటిక్ నేతలు గుర్రుగా ఉన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఆయన బంధంపై సమీక్ష చేపట్టాలని ఇద్దరు డెమోక్రటిక్ సెనెటర్లు బైడెన్ అడ్మినిస్ట్రేషన్‌ను డిమాండ్ చేశారు. రష్యన్ అధికారులను మస్క్ గత రెండేళ్లుగా కలుస్తున్నారని నివేదికలను ఉటంకిస్తూ వీటిపై సమీక్ష చేపట్టాలని సెనెటర్లు జీన్ షాహీన్, జాక్ రీడ్ జస్టిస్ డిపార్ట్‌మెంట్, పెంటగాన్ సంస్థలకు లేఖ రాశారు. ఈ ఇద్దరు సెనెటర్లు ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీకి నేతృత్వం వహిస్తున్నారు. ఈ సంబంధాలు జాతీయ భద్రతకు ముప్పు అని వారు పేర్కొన్నారు. స్పేస్ ఎక్స్‌కు, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందాలపై దర్యాప్తు చేపట్టాలని కోరారు. బిలియన్ డాలర్ల మేర మస్క్ లబ్ధి



పొందారని ఈ వ్యవహారం ఆయన విశ్వసనీయతపై తీవ్రమైన ప్రశ్నలు లేవనెత్తుతోందని వారు లేఖలో పేర్కొన్నారు. రష్యా ప్రభుత్వ అధికారులకు, సెక్యూరిటీ క్లియరెన్స్ ఉన్న ఏ వ్యక్తికి మధ్య సంబంధాలైనా అమెరికా భద్రతను ప్రమాదంలో పడేసే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. మాస్కోతో మస్క్ సంబంధాలపై గత నెల వాల్‌స్ట్రీట్ జర్నల్ కథనాలు ప్రచురించిన అనంతరం చాలామంది డెమోక్రటిక్ నేతలు ఈ వ్యవహారంపై విచారణ చేపట్టాలని బహిరంగంగా కోరుతున్నారు. అయితే దీనిపై దర్యాప్తు చేపట్టాలని అధికారులకు లేఖరాయడం ఇదే తొలిసారి. ఈ వ్యవహారంపై ఇటు స్పేస్ ఎక్స్‌గానీ, అటు పెంటగాన్ గానీ స్పందించలేదు. అయితే ఈఆరోపణలు ఎవరు చేస్తున్నారో తాను కనిపెడతానని ఎక్స్ వేదికగా మస్క్ స్పందించారు.

# శిరోమణి అకాలిదళ్ చీఫ్ పదవికి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామా




**చండీఘడ్, నవంబరు 16:** శిరోమణి అకాలిదళ్‌పార్టీ అధ్యక్షపదవికి సుఖ్‌బీర్‌సింగ్ బాదల్ రాజీనామాచేసారు. ఆ పార్టీప్రతినిధి డాక్టర్ దల్జిత్‌సింగ్ చీమా ఈ విషయాన్ని ప్రకటించారు. ఇటీవలే సిక్కుమత పెద్దలు సుఖ్‌బీర్‌ను ధనకాయ్‌గా డిక్లేర్‌చేసారు. ఆకేసులో ఆయనకు శిక్షపడాల్సి ఉంది. సిక్కుమత సూత్రాలను ఉల్లంఘించినవారిని ధనకాయ్‌గా పిలుస్తారు. ఆకేసులో దోషిగా తేలితే ఆ మతాచారం ప్రకారం శిక్షలువేస్తారు. ఇటీవలే సుఖ్‌బీర్ కుడిపాదానికి ఇటీవల సర్జరీ కూడా జరిగింది. పార్టీ వర్కింగ్ కమిటీకి సుఖ్‌బీర్‌సింగ్ రాజీనామాను అందించినట్లు సీనియర్ నాయకుడు దల్జీత్‌సింగ్ తెలిపారు. దీనితో కొత్త అధ్యక్షుడి ఎన్నికకు రూటు క్లియర్ అయిందని అన్నారు. తన నాయకత్వంపై నమ్మకం ఉంచిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు సుఖ్‌బీర్ ధన్యవాదాలు తెలిపారు. శిరోమణి అకాలిదళ్ ఒక ప్రజాస్వామిక పార్టీ అని పార్టీ రాజ్యాంగం ప్రకారం అధ్యక్షపదవికి ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఎన్నికలు జరుగుతాయని పార్టీచీఫ్ దల్జీత్ తెలిపారు. చివరిసారిగా 2019 డిసెంబరు 14న ఎన్నికలు జరిగాయని, వచ్చేనెల డిసెంబరు 14తో ఐదేళ్ల కాలపరిమితి ముగుస్తుందన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలోనే అధ్యక్షుడు రాజీనామాచేసారని, నవంబరు 18న వర్కింగ్ కమిటీ సమావేశం అయి రాజీనామాపై పరిశీలనచేసి ఎన్నికలపై ప్రకటన చేస్తుందన్నారు. ఎన్నికల్లో ఎవరైనా పోటీచేయవచ్చుని సభ తుదినిర్ణయం తీసుకుంటుందని ఎవరికి మెజార్టీ ఉంటే వారు అధ్యక్షుడిగా ఎన్నికవుతారని చెప్పారు. పంజాబ్‌లో కీలక అంశాలను పరిష్కరించడంలోనూ రాజకీయ సవాళ్లను ఎదుర్కొనడంలోను సాద్ పార్టీ విమర్శలపాలవుతోంది. ఈక్రమంలో బాదల్‌రాజీనామా కీలక పరిణామంగా చెపుతున్నారు. పార్టీ పునరుజ్జీవనానికి ప్రాధాన్యతా క్రమాలను మరోసారి హైలైట్‌చేస్తూ పటిష్టం కావడానికి ఇదొక అవకాశమని చెపుతున్నారు.

# విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌వల్లే ఆస్పత్రిలో అగ్నిప్రమాదం

## 10మంది శిశువుల మృతిపై పలువురు ప్రముఖుల తీవ్రవిచారం

**లక్నో, నవంబరు 16:** ఉత్తరప్రదేశ్‌లోని ఝాన్సీ జిల్లా మహారాణి లక్ష్మీబాయి వైద్యకళాశాల ఆసుపత్రిలో జరిగిన ఘోర ప్రమాదం కలకలం రేపింది. ఈ ఘటనలో అభంశుభం తెలియని 10 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారన్న వార్త కోట్లాది హృదయాలను కలచివేసింది. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. ఈ విషాదం వేళ ఆసుపత్రి వర్గాలు వ్యవహరించిన తీరు విమర్శలకు తావిచ్చింది. డిప్యూటీ సిఎం బ్రజేశ్ పాఠక్ రాకకు ముందు ఆసుపత్రి ఆవరణను శుభ్రం చేసి సున్నం చల్లడంపై కాంగ్రెస్ పార్టీ అధికార బిజెపిపై విమర్శలు గుప్పించింది. సంబంధిత వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసింది. అగ్నిప్రమాదంలో చిన్నారులు మృత్యువాత పడి బాధిత కుటుంబాలు గుండెలవిసేలా రోదిస్తుంటే డిప్యూటీ సిఎం రాక



కోసం సాదరస్వాగతం పలికేందుకు రోడ్లు శుభ్రం చేసి, సున్నం చల్లు తున్నారు అంటూ కాంగ్రెస్ సంబంధిత వీడియోను పోస్ట్‌చేసింది. అప్పటి వరకు మురికి కూపంలా ఉన్న ఆసుపత్రి ఆవరణను డిప్యూటీ సిఎం రాక వేళ శుభ్రం చేశారని స్థానికులు పేర్కొన్నారు. విషాదం వేళ ప్రభుత్వం వ్యవహరించిన తీరు ఇదీ అంటూ మండిపడింది. చిన్నారుల మరణం కంటే తన ఇమేజ్‌ను కాపాడుకోవడానికి ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇస్తోందని మండినడింది, యుపిలోని ప్రభుత్వ ఆసుపత్రులు అవినీతికి, నిర్లక్ష్యానికి నిలయాలుగా మారాయని మరో విపక్ష పార్టీ సమాజ్‌వాది ఆరోపించింది. చిన్నారులను రక్షించడానికి ఆసుపత్రిలో ఎలాంటి ఏర్పాట్లు లేవని ఆరోపించింది. ప్రజలు చనిపోతున్నా ఆ పార్టీకి ఏమీ పట్టదంటూ పార్టీ అధికార ప్రతినిధి జుహీసింగ్ విమర్శించారు. ఈ ఘటనపై యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ విచారణకు ఆదేశించారు. ఆసుపత్రి పర్యటనకు విఐపి ఏర్పాట్లు చేయడంపై విమర్శలు వెల్లువెత్తిన వేళ డిప్యూటీ సిఎం బ్రజేష్ పాఠక్ స్పందించారు. తాను ఆసుపత్రికి వెళ్లేటప్పటికి ఆ ఏర్పాట్లు చేశారని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. సంబంధిత ఏర్పాటు చేసిన వారిని తక్షణమే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా మెజిస్ట్రేట్‌ను ఆదేశించామన్నారు.

# ఢిల్లీలో ప్రారంభించిన దేశంలోనే తొలి మహిళా బస్ డిపో



**న్యూఢిల్లీ, నవంబరు16:** దేశంలోని తొలి మహిళా బస్‌డిపోను రాష్ట్ర రవాణా మంత్రి కైలాష్ గహ్లోత్ ఢిల్లీలో ప్రారంభించారు. ఢిల్లీలోని సరోజిని నగర్‌లో పూర్తిస్థాయి మహిళా సిబ్బందితో కూడిన ఈ డిపోకు సఖి డిపో అని పేరు పెట్టినట్లుగా పేర్కొన్నారు. ఇందులో డిపో మేనేజర్, డ్రైవర్లు, కండక్టర్లు ఇలా సిబ్బంది అంతా మహిళలే. దీనికోసం మొత్తం 225 మంది సిబ్బందిని కేటాయించామని ఆయన తెలిపారు. అన్ని రంగాలలో ముందుకు వెళుతున్న మహిళలు రవాణా రంగంలోనూ తమ హక్కులను పొందాలనే ఉద్దేశంతో ఈ డిపోను ప్రారంభించినట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే చాలామంది మహిళలు బస్ కండక్టర్లుగా, ఇతర సిబ్బందిగా తమ సేవలు అందిస్తున్నారని ఇకపై డ్రైవర్లుగాను తమ ప్రతిభను చాటుకుంటారని అన్నారు. దేశంలో ఇది ఒక కొత్త ట్రెండ్‌ను సెట్ చేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. కాగా దేశంలోని తొలి మహిళా బస్ డిపోను ప్రారంభించడం మంచిదే. అయినా ప్రస్తుతం రవాణా రంగంలో పనిచేస్తున్న తమకు సరైన సౌకర్యాలు లేవని మహిళా ఉద్యోగులు మంత్రి ఎదుట నిరసన చేపట్టారు. ఫిక్స్‌డ్ జీతం, పర్మినెంట్ ఉద్యోగాలకు మంత్రి హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విధులకు హాజరు కావాలంటే ఉదయం 6 గంటలకే ఇళ్ల నుంచి బయల్దేరి కిలోమీటర్ల మేర ప్రయాణం చేయాలని అయినా ఒక్కోసారి సమాయానికి పనిప్రదేశానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మహిళా ఉద్యోగులతో మాట్లాడిన మంత్రి కైలాస్ గహ్లోత్ వారి డిమాండ్లు నెరవేరుస్తామని, మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

# ఢిల్లీలో 90కిలోల కొకైన్ స్వాధీనం

## అంతర్జాతీయ మార్కెట్‌లో విలువ రూ.900 కోట్లు



**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశరాజధాని నగరంలోనే నార్కోటిక్స్ అధికారులు 80 కిలోల కొకైన్‌ను స్వాధీనంచేసుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ కొకైన్‌విలువ రూ.900 కోట్లుగా ఉంటుందని అంచనా వేసారు. ఎన్సీబి గుజరాత్ ఎటిఎస్ అధికారులు అదేరోజు 7800 కిలోల మెథాంఫెటమైన్‌ను స్వాధీనంచేసుకున్న సంగతి తెలిసిందే. గుజరాత్ దాడుల్లో ఎనిమిది మంది ఇరాన్ జాతీయులను అరెస్టుచేసారు. ఢిల్లీలోని నాంగ్లోయి, జనక్‌పురి ప్రాంతాల్లో దాడులు జరిపిన నార్కోటిక్స్ అధికారులు ఇద్దరిని అరెస్టు చేసారు. ఒక కొరియర్ కార్యాలయనుంచి ఈ కన్‌సైన్‌మెంట్‌ను స్వాధీనంచేసుకున్నారు. వాస్తవానికి ఈ మొత్తం ఆస్ట్రేలియాకు పంపించాల్సి ఉంది. ఈ కొకైన్‌వెనుక భారీ అంతర్జాతీయ మాఫియా హస్తం ఉందని నార్కోటిక్స్ అధికారులు చెపుతున్నారు. ఢిల్లీ, సోనిపట్‌కు చెందిన ఇద్దరినీ అదుపులోకి తీసుకుని ప్రస్తుతం విచారణచేస్తున్నారు. దేశరాజధానిలో డ్రగ్స్ పట్టుకోవడం కొత్తేమీకాదు. అక్టోబరు2వ తేదీ పోలీసులు 560 కిలోల కొకైన్‌ను, 40 కిలోల హైడ్రోపోనిక్ మారిజువానాను స్వాధీనం చేకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ మొత్తం విలువ 5620 కోట్లవరకూ ఉంటుంది. దక్షిణ ఢిల్లీలోని మహిపాల్పూర్‌లో ఉన్న ఒక గోదామునుంచి ఈ మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఈ డ్రగ్స్ కేసులో కింగ్‌పిన్ అయిన తుషార్ గోయల్‌ను అరెస్టుచేసారు. ఢిల్లీ కాంగ్రెస్ ఆర్టీఐ సెల్‌కు ఛైర్మన్‌గా కొనసాగు తున్నాడు. ఈ వివాదం రానురాను రాజకీయ రంగు కూడా పులుముకుంది. ప్రధాని నరేంద్ర మోడీ కాంగ్రెస్ పార్టీపై విమర్శల దాడిచేసారు. డ్రగ్స్ కేసులో కాంగ్రెస్ నేతలున్నారని, ఈ సొమ్మును ఎన్నికల కోసం వినియోగిస్తోందని మోడీ ఆరోపించిన సంగతి తెలిసిందే.

# ఇండిగో విమానానికి తృటిలో తప్పిన ప్రమాదం

## రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో 40 నిమిషాల పాటు గాలిలోనే విమానం

**పాట్నా, నవంబరు 16:** పాట్నాలోని జయప్రకాశ్ నారాయణ విమానాశ్రయంలో ఇండిగో విమానానికి తృటిలో ప్రమాదం తప్పింది. రన్‌వేపై ట్రాక్టర్ మొరాయించడంతో ల్యాండ్ అవ్వాల్సిన ఇండిగోవిమానం దాదాపు 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. విమానాశ్రయ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం జయప్రకాశ్ నారాయణ్ అంతర్జాతీయ విమానాశ్రయం రన్‌వేపై ట్రాక్టర్‌తో గడ్డి కోస్తుండగా అది మొరాయించింది. ట్రాక్టర్ బురదలో కూరుకుపోవడంతో దానిని అక్కడి నుంచి క్లియర్ చేయడానికి సిబ్బంది 20 నిమిషాలపాటు శ్రమించారు. ఆ సమయంలో కోల్‌కతా నుంచి పాట్నా



వెళ్లే విమానం ల్యాండ్ కావాల్సి ఉంది. అయితే రన్‌వేకు సమీపంలో ట్రాక్టర్ ఉండడంతో విమానం 40 నిమిషాల పాటు గాల్లోనే చక్కర్లు కొట్టింది. దీనివల్ల ల్యాండింగ్ ఆలస్యమైంది. దీనిపై విమానాశ్రయం అధికారులు స్పందిస్తూ ప్రయాణికులకు కలిగిన అలస్యానికి, అసౌకర్యానికి క్షమాపణలు తెలియచేశారు.

# విజయన్ పార్టీకి పోటెత్తిన సభ్యత్వాలు

**చెన్నై, నవంబరు 16:** తమిళ చలన చిత్ర నటుడు తమిళగ వెట్రికళగం అఈధినేత విజయ్ పార్టీ స్థాపించి తొలి మహానాడు విజయవంతంగా ముగిసి నెలరోజులు కూడా పూర్తికాకుండానే టివికె పార్టీలో సభ్యత్వాలుజోరందుకున్నాయి. నిర్వాహకుల అంచనాలను పటాపంచలుచేస్తూ సభ్యత్వం కోటికి చేరుకుంది. 2026 అసెంబ్లీ ఎన్నికలపై దృష్టిసారిస్తూ టివికెనేత విజయ్ తొలి మహానాడును విక్రమ్‌వాడిలోనిర్వహించి పార్టీ సిద్ధాంతాలుప్రకటించారు. అక్టోబరు 27న మహానాడు జరిగే సమయానికి ఆ పార్టీలో సుమారు 75 లక్షలకుపైగా సభ్యత్వాలున్నాయి. మహా నాడు ఏర్పాట్ల వల్ల సభ్యత్వ నమోదును కొన్నిరోజులపాటు నిలిపివేసారు. మహానాడు ముగిసిన కొద్ది రోజుల తర్వాత మళ్లీ ఆన్‌లైన్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించగా ఆపార్టీ నేతలు కూడా ఊహించనివిధంగా లక్షల సంఖ్యలో దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మూడురోజుల క్రితం ఒకే సమయంలో లక్షలాదిమంది ఆన్‌లైన్‌లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేయడంతో పార్టీయాప్ సర్వర్ క్రాక్ అయి స్తంభించిపోయింది. తర్వాత సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో సర్వర్ చక్కదిద్దడంతోమళ్లీ సభ్య త్వం ముమ్మరంగా సాగింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## మహిళలకు చట్టాలపై అవగాహన కావాలి - జిల్లా ప్రధాన న్యాయమూర్తి పురుషోత్తమ కుమార్

**ప్రభాతవార్త ఏలూరు/దెందులూరు నవంబర్ 16:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ అధ్యక్షతన దెందులూరు గ్రామంలోని ఎంపీడీవో ఆఫీస్ నందు "విధాన్ సే సమాధాన్ ఫర్ ఉమెన్ బ్లాక్ లెవెల్ -2" మహిళ న్యాయ విజ్ఞాన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ మాట్లాడుతూ గ్రామాలలోని ప్రతి మహిళా చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని, జాతీయ మహిళా కమిషన్ మరియు న్యాయ సేవాధికార సంస్థలు సంయుక్తంగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాయని, ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధికి అమలు చేస్తున్న పథకాలు అలాగే వారి రక్షణ కొరకు ఏర్పాటు చేసిన చట్టాల పైన అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ సదస్సు నందు



గృహింస, వరకట్న వేధింపులు, బాలికల పైన లైంగిక వేధింపుల నిరోధ చట్టం, మరియు బాధితులకు పరిహారము అంశాల పైన అవగాహన కల్పించారు అలాగే ఎటువంటి ఉచిత న్యాయ సహాయం కైనా 15100 కి కాల్ చేసిన ఎడల తక్షణ సంబంధిత అధికారులు స్పందించి న్యాయ సహాయం అందిస్తారని, అలాగే జిల్లా అధికార సంస్థ ఏలూరు వారితో పాటుగా అన్ని కోర్టుల పరిధిలో మండల న్యాయ సేవాధికార సంస్థలు పనిచేస్తున్నాయని, అవసర వారికి ఉచిత న్యాయ సహాయము లేదా ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేసి కేసులను వాదించటం జరుగుతుందని తెలియజేశారు. జిల్లా కోర్టు పరిధిలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్ ద్వారా నేరము మోపబడిన అర్హులైన వారందరికీ ఉచితముగా కేసులు వాదించడం జరుగుతుందని తెలియజేశారు, మారుమూల నివసిస్తున్న ప్రతి మహిళకి చట్టాల పైన అవగాహన కలిగించటం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా సేవాధికార సంస్థ కార్యదర్శి రత్న ప్రసాద్ ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, నూజివీడు సబ్ డివిజనల్ పోలీస్ కె.ఎస్.ఎల్. వి.ప్రసాద్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి పద్మావతి దెందులూరు తాసిల్దార్ బి సునీత, భీమడోలు బార్ అసోసియేషన్, ప్రెసిడెంట్ కె. నాగేశ్వరరావు రిసోర్స్ పర్సన్ సీనియర్ న్యాయవాదులు కానాల రామకృష్ణారావు, శ్రీమతి మేరీ సునీత, తిగురుపల్లి సుబ్బారావు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# విప్ నాయకర్‌తో భారీ ర్యాలీ

## నియోజవర్గం నుండి తరలి వచ్చిన అభిమానులు



**ప్రభాతవార్త నర్సాపురం :** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ శనివారం సాయంత్రం నరసాపురం విచ్చేసిన సందర్భంగా కూటమి శ్రేణులు అభిమానులు భారీగా తరలివచ్చి ర్యాలీ నిర్వహించారు. దీంతో నర్సాపురం వరుస కార్యక్రమాలతో మునిగిపోయింది. కాపు సంక్షేమ సంఘం చైర్మన్ మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు జనసేన కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. లాకు పేట నుంచి మార్కెట్ మీదగా పాత బజారు రాయపేట మున్సిపల్ సెంటర్ కనాల్ రోడ్ల మీదుగా ర్యాలీ అట్టహాసంగా సాగింది. నాయకర్ను అభిమానులు పూలదండలతో గజమాలతో నింపి వేశారు. మార్కెట్లో అడుగడుగునా ఆయనకు పూలదండలతో స్వాగతించారు. ఈ సందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ర్యాలీకి అభిమానంగా వచ్చిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన తనను గుర్తించి విప్ పదవి ఇవ్వడం పట్ల వారికి కృతజ్ఞతాభినందనలు తెలిపారు. నియోజవర్గ అభివృద్ధికి సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతంగా పనిచేస్తానని ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అన్నారు..



నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఆంధ్రప్రదేశ్ శాసన సభ విప్ పదవి వచ్చాక తరువాత నరసాపురం నియోజకవర్గం విచ్చేయుచున్న సందర్భంగా కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు తో కలిసి నాయకర్ కి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసిన నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు.

# నేషనల్ స్కూల్ దాతృత్వం వెలకట్టలేనిది

## - ఎమ్మెల్యే డా. కామినేని చేతుల మీదుగా రూ.3.51 లక్షల చెక్కు అందజేత

**కైకలూరు, నవంబరు 16 (ప్రభాతవార్త) :** అనారోగ్యంతో వెంటిలేటర్ పై ఉన్న కైకలూరు నేషనల్ స్కూలు విద్యార్థిని భట్రాజు భూపిక కైలాషికి స్కూలు విద్యార్థులు, యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం అందించిన సాయం వెలకట్టలేనిదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ కొనియాడారు. నేషనల్ స్కూల్ పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న భట్రాజు భూపిక కైలాషి మెదడులో రక్తం గడ్డ కట్టడంతో తీవ్ర అనారోగ్యంతో హైదరాబాదులోని కిమ్స్ ఆసుపత్రిలో గత కొన్ని రోజులుగా వైద్యసేవలు పొందుతూ ప్రస్తుతం వెంటిలేటర్ పై ఉంది. కైలాషి తండ్రి భట్రాజు ధర్మరాజు డ్రైవర్ గా పని చేస్తున్నారు. వారిది పేద కుటుంబం. కైలాషి ఆరోగ్యానికి ఇప్పటికే రూ.25 లక్షలు ఖర్చు చేశారు. ఆర్థిక స్థోమత అంతంతమాత్రంగా ఉన్నా తమ శక్తికి మించి రూ.25 లక్షలు వరకు ఖర్చుచేసినా ఇంకా పూర్తిస్థాయిలో ఆమె కోలుకోలేదు. దీంతో భట్రాజు భూపిక కైలాషికి సాయం చేయాలనే ఆలోచనతో నేషనల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం తమవంతు సాయమందించటంతోపాటు విద్యార్థులు పలువురి నుంచి విరాళాలు సైతం సేకరించి రూ. 3..51లక్షలు సమీకరించారు. సదరు మొత్తాన్ని శనివారం ఉదయం



స్కూలు వద్ద కైకలూరు ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేయాలని కోరుతూ కైకలూరు నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షుడు కరేటి శ్రీహరికి స్కూలు విద్యార్థులు, స్కూలు కరస్పాండెంట్ గురజాడ చంద్రమోహన్ దంపతులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఉన్న చిన్నారి కోసం తోటి విద్యార్థులు స్పందించిన తీరుకు అభినందనలు తెలిపారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిని కొంచెం మెరుగ్గా ఉందని, తాను ప్రతిరోజు ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నానని, చిన్నారులంతా ఇంత పెద్ద మొత్తంలో తోటి విద్యార్థిని ఆరోగ్యం కోసం సాయమందించటం నిజంగా ఎంతో సంతోషంగా, గర్వంగా ఉందన్నారు. మీ అందరి ఆశీస్సులు, భగవంతుని దీవెనలతో కైలాషి సంపూర్ణ ఆరోగ్యంతో మళ్లీ మీ అందరి మధ్యకు వస్తుందని, ఆ నమ్మకం తనకు ఉ ందని, మీ ఆశీస్సులే ఆమెకు ఊపిరిపోస్తాయన్నారు. తల్లిదండ్రుల ఆశయాల సాధనకు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని బాగా చదువుకుని మీరంతా ఉన్నతస్థాకియి చేరుకోవాలని ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ ఆఆకాంక్షించారు. కాగా, మంచి మనసుతో, మానవత్వంతో సాయం అందించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం తరపున కరస్పాండెంట్ గురజాడ చంద్రమోహన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గురజాడ చంద్రమోహన్ దంపతులతోపాటు, ఎంపిపి అడివి వెంకటకృష్ణమోహన్, వైస్ ఎంపిపి ఎండి జహీర్, పట్టణ సిఐ కృష్ణ, ఎన్డీఏ కూటమి నాయకులు పూల రామచంద్రరావు (రాజీ), కొల్లి బాబీ తదితరులు పాల్గొన్నారు.

# పెదమల్లంలో అగ్ని ప్రమాదం, - ఐదు లక్షల ఆస్తి నష్టం


**పెనుమంట్ర, నవంబర్-16, ప్రభాతవార్త:** ఆచంట మండలం పెదమల్లం గ్రామ పంచాయతీ పరిధి సిర్రావారిపేటలో శుక్రవారం సంభవించిన అగ్ని ప్రమాదంలో తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.5.00 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లినట్లు సమాచారం. గ్రామానికి చెందిన లంక ధనరాజు కు చెందిన తాటాకు ఇల్లు ప్రమాదంలో పూర్తిగా అగ్నికి ఆహుతైంది. కుమార్తె వివాహాలను కోసం దాచుకున్న రూ 80 వేల నగదు తో పాటు సుమారు 10 కాసుల బంగారం అగ్నికి ఆహుతైంది. ఐతే ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. స్థానికులు సకాలంలో స్పందించి మంటలను అదుపు చేసి ప్రమాద తీవ్రతను తగ్గించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల ప్రమాధం సంభవించినట్లు బాధిత




కుటుంబం చెబుతోంది. " సమీపంలోనే లంక నరసింహామూర్తికి చెందిన భవనానికి కూడా పాక్షికంగా నష్టం వాటిల్లింది. పాలకొల్లు ఫైర్ స్టేషన్ కు చెందిన సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మిగిలిన మంటలను అదుపు చేశారు.ధనరాజ్ కు భార్య, ముగ్గురు పిల్లలు కలరు. పిల్లల స్టడీ సర్టిఫికెట్స్, రేషన్ కార్డులు, ఆధార్ కార్డులు,ఇంటి డాక్యుమెంట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. కట్టు బట్టలతో ఉన్న వారి కుటుంబ సభ్యుల్ని శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు సిర్రా బాలాజీ పరామర్శించారు.















పాలకొల్లు క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా భక్త జనావళి పూజ లు.
ప్రభాతవార్త పాలకొల్లు రూరల్

# అత్యంత వైభవంగా జ్వాలతోరణం

## - కన్నుల పండుగగా కృత్తికా దీపోత్సవం





ఆగిరిపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త :శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మి నరసింహ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు కృత్తికా దీపోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి కృత్తిగా దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు . శనివారం ఉదయం యోగాంజనేయ స్వామి వారికి అష్టోత్తర శత రజిత తమలపాత్ర అర్చన , సాయంత్రం తిరిగి పుష్పయాగము పర్యంకశయ నోత్సవం పవళింపు సేవ లు వైభవంగా నిర్వహించారు. స్థానిక మెట్ల కోనేరు వద్ద శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత ముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో, స్థానిక సెంటర్లో గల అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం రాత్రి జ్వాలా తోరణాలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని దీపాలు వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీలపై జరిగే నేరాలు అరికట్టేందుకు చర్యలు

## - చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి - సీఐడీ అదనపు ఎస్పీ అస్మఫర్వీన్ వెల్లడి

**తణుకు ( ప్రభాత వార్త) :** ఎస్సీ, ఎస్టీలపై జరిగే నేరాలను అరికట్టేందుకు పోలీసు వ్యవస్థ మరింత కట్టుదిట్టంగా వ్యవహరించాల్సి ఉందని సీఐడీ రాజమండ్రి ప్రాంతీయ కార్యాలయం అదనపు ఎస్పీ అస్మఫర్వీన్ పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టంపై శుక్రవారం తణుకు సీఎం ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలపై నేరాలు జరిగినప్పుడు చట్టరీత్యా లభించే రక్షణ చర్యలను వివరించారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కేసుల్లో అరెస్టులు జరుగుతున్నప్పటికీ సరైన శిక్షలు పడకపోవడంతోనే తిరిగి నేరాలు పునరావృతం అవుతున్నాయన్నారు. కోర్టులో ట్రయల్ సమయంలో బాధితులు, సాక్షులు సాక్ష్యం సరిగా చెప్పకపోవడంతో నిందితులు శిక్ష నుంచి తప్పించుకుంటున్నారని అన్నారు. మరోవైపు చట్టాలపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తాడేపల్లిగూడెం డీఎస్పీ డి.విశ్వనాథ్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన సదస్సులు కేవలం ఎస్సీ, ఎస్టీ వర్గాలకే కాకుండా అన్ని వర్గాలకు అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ చట్టంతోపాటు వారికి చెందాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలపై





విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.గోపాలరావు విద్యార్థులకు తలెత్తిన అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు జ్ఞాపికలు అందజేశారు. ఈ సదస్సులో తణుకు తహసీల్దార్ అశోక్‌వర్మ, ఎంపీడీవో జయసాగర్, తణుకు పట్టణ, రూరల్ సీఐలు ఎన్.కొండయ్య, బి.కృష్ణకుమార్, సంక్షేమ శాఖ అధికారులు శోభారాణి, నాగశేషమ్మ, న్యాయవాది జి.అంబేద్కర్, సీఐడీ సీఐలు కేవీ స్వామి, సీహెచ్ వెంకటేశ్వరరావు, రిటైర్డ్ సీఐ కె.సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

# మానసిక వికలాంగులకు అభినందన

**ప్రభాతవార్త నరసాపురం :** నర్సాపురం మండల న్యాయ సేవాధికారా సంస్థ చైర్మన్ మరియు 10వ అధనపు జిల్లా న్యాయమూర్తి పి. విజయ దుర్గ గారు స్థానిక పీచుపాలెం రోడ్ లోని కల్యాణి రూరల్ రిహాబిలిటేషన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ను విజిట్ చేశారు. ఇందులో భాగంగా సెంటర్ లో ఉన్న విద్యార్థులకు కంటి, చెవి మరియు ఆర్థోపెడిక్ సమస్యలు ఉన్న వారిని గుర్తించినట్లు, వారికి త్వరలో స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా గాని, జిల్లా వైద్య ఆరోగ్య కేంద్రం వారి ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెంటర్ నందు ఉన్న విద్యార్థులు మానసిక వికలాంగులు కంప్యూటర్ ను ఏవిధంగా ఉపయోగిస్తున్నారు అనేది స్వయంగా చూచి , న్యాయమూర్తి పిల్లలను అభినందించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సుంకర రమేష్, రాయల్ క్లబ్ అధ్యక్షులు జక్కం బాబ్జీ, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు జి. సత్యవతి



లు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రాయల్ క్లబ్ డైరెక్టర్ వై. డి ఫణికర్, రిహాబిలిటేషన్ సెంటర్ కరస్పాండెంట్ సెక్రెటరీలు అల్లూరి నళిని దేవి, మోహన్ బాబు రావు లు. పాల్గొన్నారు.

# రైలు ఢీకొని వృద్ధురాలు మృతి

**తణుకు ( ప్రభాత వార్త):** రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తూ రైలు ఢీకొని వృద్ధురాలు మృతి చెందిన ఘటన శుక్రవారం తణుకు రైల్వే అవుట్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. తణుకు మండలం వేల్పూరు గ్రామానికి చెందిన సంగాని సత్యవతి (74) ఇంటింటికీ తిరిగి రొయ్యలు విక్రయించుకుంటూ జీవిస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం పైడిపర్రు నుంచి సజ్జాపురం వెళ్లేందుకు గౌతమి సాల్వెంట్స్ వద్ద రైలు పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తూ రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సత్యవతి అక్కడికక్కడే మృతి చెందారు. భీమవరం రైల్వే ఎస్సై పీటీవీ రమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# చిరస్మరణీయులు గ్రంథాలయ సేవకులు



ప్రభాతవార్త నర్సాపురం: నర్సాపురం ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయం నందు 57వ జాతీయ గ్రంథాల వారోత్సవాల సందర్భంగా ఈరోజు గ్రంథాలయ ఉద్యమకారుల సంస్మరణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు సలాది రామారావు ఎక్స్ ఆర్మీ అధ్యక్షత వహించగా మాడభూషి కృష్ణ ప్రసాద్ రిటైర్డ్ టీచర్ ,రాజేంద్ర రెడ్డి రచయిత లెక్చరర్, పోలిశెట్టి గోపాలకృష్ణ గోకులే రిటైర్డ్ హెచ్ఎం వక్తలుగా పాల్గొన్నారు. మాడభూషి కృష్ణ ప్రసాద్ ఉద్యమకారులు గురించి పిల్లల నుఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య పాతూరి నాగభూషణం డాక్టర్ ఎస్సార్ రంగనాథన్ వీరు ముగ్గురు త్రిమూర్తులు అని వర్ణించారు శ్రీ అయ్యంకివారు నరసాపురం లో నేవిద్యాభ్యాసం జరిగింది గ్రంథాలయ వ్యాప్తికి వారుకృషి చేశారని కుముద వల్లి పోడూరు గ్రంథాలయాన్ని వారు దర్శించారన్నారు. రచయిత రాజేంద్ర రెడ్డి మాట్లాడుతూ మెదడుకు పదును పెట్టే సాధనం గ్రంథాలయము అని, పుస్తకాలు దారి చూపే దీపాలని అబ్దుల్ కలాం రాకేష్ శర్మ దేశ నాయకులు జీవిత చరిత్రలు చదవాలని అన్నారు గోపాలకృష్ణ గోకులే మాట్లాడుతూ పాతూరి నాగభూషణంవారు పడవల మీద పుస్తకాలు తీసుకువెళ్లి ప్రజలను విజ్ఞానవంతులుగా చేశారని విజయవాడలో గ్రంథ పాలకుల శిక్షణ కేంద్రాన్ని వయోజన కేంద్రాలు నిర్వహించారు ఎస్సార్ రంగనాథన్ గారు గ్రంథ పాలకుడిగా పనిచేసి గ్రంథాలయ వర్గీకరణను ప్రవేశపెట్టారని తెలియజేసారు. తదనంతరం వ్యాసరచన పోటీలు హై స్కూల్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్. మరి యు పుస్తక అన్వేషణ పోటీలు సుధీర్ మోహన్ ,రెడ్డప్పధవేజీ నిర్వహించినారు ప్రవీణ్, జీవన్ లు పర్యవేక్షించారుపుస్తకన్వేషణ పోటీల్లో చాలా ఉత్సాహంగా పిల్లలు పాల్గొన్నారు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలు ఎక్కడ ఏ బుక్స్ ఉన్నవో అన్ని ర్యాకు లనువారు పోటీగా అత్యంత ఉత్సాహంగా పుస్తకాలను వెదకిచూడటం జరిగింది. ఈ పోటీలలో గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ ,మునిసిపల్ హై స్కూల్ , సన్ షైనస్కూల్ టే లర్ హై స్కూల్, ఉమెన్స్ కాలేజ్ ,గురుకుల పాఠశాల స్థానిక విద్య సంస్థలు నుండి అత్యధికసంఖ్యలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఈ వారోత్సవాలు సందర్భంగా మాడభూషి కృష్ణ ప్రసాద్ వారిని శాలువ మెమెంటో తో సత్కరించారు.



# ఈ నెల 25వ తేదీ నుండి108 సమ్మె



పెనుమంట్ర, నవంబర్–16, ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 108 ఉద్యోగులంతా ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25 నుంచి సమ్మె బాట పట్టనున్నారు. శనివారం మండల కేంద్రం పెనుమంట్ర 108 సిబ్బంది మండల తహసిల్దార్ కి, ఎంపీడీవో కి సమ్మె నోటీసు ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక 108 సిబ్బంది మాట్లాడుతూ 108 వ్యవస్థని నేరుగా ప్రభుత్వం నిర్వహించాలన్నది ప్రధాన డిమాండ్ అని తెలిపారు. మధ్యలో దళారీ వ్యవస్థ ఉండటంవల్ల నిర్వహణ సంస్థలు మార్చే ప్రతిసారి 108 లో పనిచేసే ఉద్యోగులు గ్రాడ్యుటీ, వార్షిక ఇంక్రిమెంట్లు, ఈ ఎల్ అమౌంట్ తదితర బెనిఫిట్స్ నష్టపోతున్నామన్నారు. అంతేకాకుండా నెలసరి వేతనాలు సకాలంలో వెయ్యకుండా మూడు నాలుగు నెలలు పెండింగ్ పెట్టడం వల్ల కుటుంబ పరంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇదే కాకుండా వైద్య ఆరోగ్య శాఖలో చేపడుతున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నికల్ పోస్టులను 108 లో పనిచేసే మెడికల్ టెక్నీషియన్లకు అవకాశం కల్పించాలన్నారు. 108 లో పనిచేసే పైలెట్లను అర్హతను బట్టి ఆర్టీసీలో అవకాశాలు కల్పించాలన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న అరబిందో సంస్థ తమకు రావలసిన వేతన బకాయిలు, వార్షిక ఇంక్రిమెంట్లు చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రస్తుతం తాము 12 గంటల డ్యూటీ రెండు షిఫ్ట్ లలో చేస్తున్నామని కార్మిక చట్టం ప్రకారం ఎనిమిది గంటల పని దినాలను అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోతే రూ.20.00 లక్షల నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి తమపై అదనపు భారాన్ని తగ్గించాలని అన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఉన్న 108 వాహనానికి, సిబ్బందికి కనీస అవసరాలతో కూడిన శాశ్వత భవనాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం కండిషన్లో లేని వాహనాలకు మరమ్మతులు చేయించి ఉద్యోగుల, క్షతగాత్రుల ప్రాణాలకు భద్రత కలిగించాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచినట్టు తెలిపారు. ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం స్పందించకపోతే తప్పనిసరి పరిస్థితుల్లో ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న108 ఉద్యోగులు సమ్మెకు వెళుతున్నట్టు చెప్పారు. ఈ ప్రధాన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మండల తహసీల్దారు దండు అశోక్ వర్మ కి, ఇంచార్జి ఎంపీడీవో బి వి ఎస్ వి శర్మకి అందజేశారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది ఈఎంటి సిహెచ్ బాలకృష్ణ , పైలెట్ కే మహేష్ పాల్గొన్నారు.

# గ్రంథాలయాల్లో నీతి కథల పోటీలు, పుస్తక ప్రదర్శన




పోడూరు, నవంబర్–16, ప్రభాతవార్త: మండలంలోని జిన్నూరు, పండిత విల్లూరు శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యార్థులకు నీతి కథలు పోటీలు, పుస్తక ప్రదర్శన నిర్వహించారు. తొలుత గ్రంథాలయ ఉద్యమ పితామహులైన అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్ ఆర్ రంగనాథన్, పాతూరు నాగభూషణంల చిత్రపటాలకు నివాళులు అర్పించడం జరిగింది. ఐడియల్ స్కూల్ కరస్పాండెంట్ ఏవి సుబ్బారావు ఉపాధ్యాయులు వారణాసి శ్రీనివాస్, నాగశివరావు నీతి కథలు పోటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు బత్తుల జోగారత్నం,సిఆర్పి భారతి బండారి వెంకటరమణ విజయ ఎం వెంకటలక్ష్మి ,జ్యోతి, వై కృష్ణమూర్తి, ఆచంట భాస్కర్ రావు, కోరాడ శ్రీనివాస్, కుక్కల వెంకటేశ్వరరావు, గ్రంథపాలకుడు కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ..

ఏలూరు, నవంబర్, 16: ప్రభాతవార్త : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ సంచాలకులు వారి ఆదేశాల మేరకు యు.పి.ఎస్.సి. నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రాథమిక, తుది పరీక్షల కొరకు బి.సి. స్టడీ సర్కిల్, గొల్లపూడి, విజయవాడలో జిల్లాలో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని జిల్లా బి.సి. సంక్షేమ అధికారి ఆర్. నాగరాణి తెలిపారు. ఏలూరు జిల్లాకు చెందిన అర్హత గల వెనుకబడిన తరగతులు (బి.సి), షెడ్యూల్ కులాలు (ఎస్.సి.) మరియు షెడ్యూల్ తెగలకు (ఎస్.టి) చెందిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ మార్కు లిస్టులు, కుల ధృవీకరణ పత్రము, ఆధాయ ధృవీకరణ పత్రము, ఆధార్ జీరాక్స్ లు మరియు 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో 24-11-2024 లోపు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ సాధికార కార్యాలయం, కలక్టరేట్ కాంపౌండ్, ఏలూరు నందు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు 27-11-2024 న స్క్రీనింగ్ పరీక్ష ఉంటుందన్నారు. అందులో ఎంపికైన 100 ( బి.సి. 66%, ఎస్.సి 20%, ఎస్.టి. 14%) మందికి రిజర్వేషన్ ప్రాతిపదికన బి.సి. స్టడీ సర్కిల్, గొల్లపూడి, విజయవాడలో ఉచిత శిక్షణ, బస, భోజన వసతి ఉంటుందని, వివరములకు ఫోన్: 7569184335 ద్వారా సంప్రదించవచ్చన్నారు.

## శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన





వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 16:మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసి యున్న శ్రీ ఉమామూలేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి నుదురుపాటి కోదండ రామ్మూర్తి– సీతా మహాలక్ష్మి వేద పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన నిర్వహించారు. స్వామివారికి పంచామృతాలతో, విబూధితో అభిషేకాలు, మారేడు దళాలతో లక్ష బిల్వార్చన నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజను నిర్వహించారు. కార్యక్రమంలో నుదురుపాటి గంగాధరశాస్త్రి, నుదురుపాటి భాను మూర్తి, నుదురుపాటి రామశర్మ, నుదురుపాటి శ్రీనివాస శర్మ, కారుమంచి రఘురాం శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ కాయల నానిబాబు తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# రాష్ట్ర పోటీలకు యనమదల విద్యార్థులు

నూజివీడు, నవంబరు16 ప్రభాతవార్త: యనమదల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు సీనియర్ త్రోబాల్ పోటీలలో రాష్ట్రస్థాయికు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం. ఎస్. నాగరాజు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జాజుల మనోజ్ కుమార్, నక్కా అజయ్ బాబు ఈ నెల 13వ తేదీన ఉమ్మడి కృష్ణాజిల్లా తరపున గూడూరులో నిర్వహించిన పోటీలలో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వివరించారు . వీరికి తర్ఫీది ఇచ్చిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ టీ.వీ నాగేశ్వరరావు ను హెచ్.ఎం. తో పాటు, గ్రామ సర్పంచ్ వరుకూటి వెంకటేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పల్లగాని శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు పల్లెర్లమూడి రామోజీరావు, వ్యాయామ ఉపాధ్యాయుని పలువురు అభినందించారు.

## అక్రమ మద్యం షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు - రూరల్ ఎస్సై లక్ష్మణ్ బాబు

నూజివీడు, నవంబరు16 ప్రభాతవార్త: అక్రమ మద్యం షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని నూజివీడు రూరల్ ఎస్ఐ లక్ష్మణ్ బాబు అన్నారు. శనివారం ఆయనకు వచ్చిన సమాచారం పై నూజివీడు మండలం పొలసానపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్న పరసా రమేష్, తాతా కృష్ణా అనేవారు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. దీనిపై ఆయన వారిని అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 25 క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని, వారిపై నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినట్లుగా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే మద్యం బాటిళ్లు కలిగి ఉండాలని, మద్యం బాటిళ్లు అధిక రేట్లకు విక్రయించాలని చూసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసినారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చాట్రాయి, నవంబర్ 16, ప్రభాతవార్త : సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చనుబండ పరిధిలోని కృష్ణరావుపాలెం లో వైద్యాధికారి డా. బి. దుర్గా ప్రసాద్ అన్నారు. వైద్య బృందం ఆధ్వర్యంలో104 వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరంలో 48 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు అయన వివరించారు. ఈ సీజన్ లో వాతావరణ మార్పుల కారణంగా జలుబు, దగ్గు, వైరల్ జ్వరాలు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు చలికి గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని డా. బి. దుర్గా ప్రసాద్ అన్నారు. వ్యాధులకు గురైన వారు వైద్య సిబ్బంది ని గానీ, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం లో గానీ వైద్య సేవలు పొందాలని కోరారు. డాక్టర్ బి. దుర్గా ప్రసాద్ స్థానిక అంగన్వాడీ సెంటర్, మరియు ప్రాదమిక పాఠశాలను సందర్శించి, అక్కడ పిల్లలను పరిశీలించి, సీజనల్ వ్యాధులు మరియు వ్యక్తిగత పరిశుభ్రతపై విలువైన ఆరోగ్య విద్యను



అందించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ సత్యవాణి, ఏ. యన్. యం. సరోజిని, వైద్య సిబ్బంది సరోజిని, శాంతి, ఆషాలు, పాల్గొన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతకు చిత్రలేఖనం పోటీలు.



అత్తిలి – నవంబర్ 16 ( ప్రభాత వార్త ): విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించేందుకు చిత్రలేఖనం పోటీలు ఎంతో దోహదం చేస్తాయని అత్తిలి గ్రంథాలయాధికారి డి. కృష్ణారావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా అమర్ ఆర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్. ఆర్ రంగనాధన్ , పాతూరి నాగభూషణం చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రిటైర్డ్ గ్రంథాలయాధికారి గంధం శేష వేంద్రరావు కె . గాబ్రియేల్ జాన్ ,ఆర్. దాన కృష్ణ , బి. మహాలక్ష్మి , పావని , శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు .



అత్తిలి – నవంబర్ 15 ( ప్రభాత వార్తా ): అత్తిలి మండల పరిషత్ కార్యాలయం లో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అద్వర్యం లో శనివారం విధాన్ సే సమాధాన్ అనే మహిళా న్యాయ విజ్ఞాన సదస్సు తణుకు 4 వ అదనపు జిల్లా జడ్జి డి. సత్యవతి అద్వర్యం లో నిర్వహించారు. మహిళలు చదువుకోవాలని తెలిపారు, అన్యాయానికి గురైన మహిళలు ఎలా న్యాయం పొందాలో చట్టాలను వివరించారు. మహిళలు చట్టాలపై అవగాహన లేకపోవుట వలన అన్యాయానికి గురవుతున్నారని తెలిపారు. రిసోర్స్ పర్సన్ లు కౌర్ వెంకటేశ్వర్లు, కోలా దుర్గ భవాని గృహహింస, వరకట్న వేధింపులు, మహిళలపట్ల క్రూరత్వం, లైంగిక వేదింపులు, అపహరణ, యాసిడ్ దాడులు, మానవ అక్రమ రవాణా పై తెలియ చేసారు. ఉచిత న్యాయ సహాయం, సలహా కోసం జాతీయ న్యాయ సేవల సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100 కు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. కోర్టులు పనిచేయు అన్ని చోట్ల న్యాయ సేవల కమిటీ లు ఉన్నాయని దానిలో ఉచిత న్యాయ సలహా, సహాయం అందిస్తారని తెలిపారు. ఆర్థిక స్తోమత పరిశీలించి ఉచిత న్యాయ వాదిని ఏర్పాటు చేస్తారని, అవసరమైన వారికి సలహాలు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములో న్యాయమూర్తులు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పొత్తర్లంక సాయిరాం, స్పెషల్ మెజిస్ట్రేట్ పి ఎస్ పి చిరంజీవి రావు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సూరంపూడి కామేష్, ఐసి డి ఎస్ సి డి పి ఓ ప్రమోదీని కుమారి, తహసీల్దార్ అత్తిలి ద శి క వంశీ, ఎమ్ పి డి ఓ పి. శామ్యూల్, అత్తిలి సబ్ ఇన్స్పెక్టర్ పి. ప్రేమ్ రాజ్, తణుకు కోర్టు న్యాయవాదులు ముప్పిడి సుబ్బయ్య, తిర్రే సత్యనారాయణ రాజు, టి. బాలరాజు, కామాన ముని స్వామి, మహిళా న్యాయవాదులు పోణంగి శ్రావణి సమీరా, కుమారి ఎస్ కే మోతి, అంగన్వాడి సూపర్వైజర్ లు శ్రీదేవి, కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

## బి జే పి లో చేరిన యువకులు .



అత్తిలి – నవంబర్ 16 ( ప్రభాత వార్త ): :పలు విద్యార్ధి సంఘాల్లో నాయకులుగా పని చేసి మోడీ పాలనకు ఆకర్షితులై భారతీయ జనతా పార్టీ లో కి తణుకు టౌన్ అధ్యక్షుడు పెదమల్లు అవినాష్ కాంత్, ప్రధాన కార్యదర్శి బొల్లాడ నాగరాజు ,రేపాక రామారావు అధ్వర్యంలో 17 వార్డు కు చెందిన చివటం శివ 17 వార్డు , 1 వ వార్డు కు చెందిన ఆకుల రేవేంద్ర వార్డు నుంచి పార్టీలోకి చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు.

## అభివృద్ధిని వైకాపా గాలికి వదిలేసింది అసెంబ్లీలో.. ఎం ఎల్ ఏ చిర్రి,




జీలుగుమిల్లి, నవంబర్–16, ప్రభాతవార్త: గత వైకాపా ప్రభుత్వం గిరిజన అభివృద్ధిని గాలికి వదిలేసిందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు శాసనసభలో శనివారం మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు మౌలిక వసతులు కల్పించిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన అన్నారు. ఇటీవల బడ్జెట్ లో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించడం హర్షణియం అని అన్నారు. గిరిజన అభివృద్ధి కోసం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఐటీడీఏలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో గిరిజన గ్రామాలలో తాగడానికి గుక్కెడు నీరు కానీ, నడవడానికి రహదారి కానీ, కనీసం బడి కానీ, ఉండేందుకు ఇల్లు కూడా లేని పరిస్థితి దాపురించిందని బాలరాజు విమర్శించారు. దీంతో గిరిజన సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితి గత ప్రభుత్వంలో ఏర్పడిందన్నారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజల సొమ్ములను దాచుకోవడం దోచుకోవడం తప్ప, ప్రజా సంక్షేమం అసలు పట్టించుకోలేదని అన్నారు. మన ప్రభుత్వం ట్రైబల్ సబ్బు ప్లాన్ మళ్లీ తీసుకొచ్చి గిరిజన అభివృద్ధికి బాటలు వేయాలని బాలరాజు కోరారు. అదే విధంగా కె.ఆర్.పురం ఐటీడీఏకు పిఓను నియమించాలని ఆయన కోరారు.

# గోతులు పూడ్చే కార్యాచరణ ఎప్పుడు ప్రారంభమవుతుంది?

## - మండలంలో తట్ట మట్టిపోయిన అధికారులు

## - ఆగ్రహంతో ప్రజలు



చాట్రాయి, నవంబర్ 16, ప్రభాతవార్త : చాట్రాయి మండలంలో పలు గ్రామాల్లో రహదారులు గోతులుమయంగా మారాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గోతులు పూడ్చే కార్యక్రమం ముమ్మరమంగా చేపడుతామని ప్రకటన చేసినప్పటికీ చాట్రాయి మండలంలో ఏ రోడ్డును ప్రారంభించిన దాఖలాలు లేవు. ఇటీవల మంత్రి పార్థసారథి గౌతులు పూడ్చే కార్యక్రమాన్ని చాట్రాయి లో ప్రారంభించారు. ఆ తర్వాత ఆర్ అండ్ బి అధికారులు ఈ ప్రాంతం వైపు కన్నీటి చూసిన దాఖలాలు కూడా లేవు. గోతులు రోజురోజుకు లోతుగా పెరిగిపోతుండటంతో ఆటోలు ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురై గాయాలు పాలవుతున్నారు. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితిలో గోతులు ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు మాత్రం కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు. నిత్యం గోతుల్లో పడి ఎంతోమంది ప్రమాదాలు గురవుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి నుండి జనార్ధనవరం వెళ్లే రోడ్లో గొల్లగూడెం వద్ద విపరీతమైన గోతులు పడి నీరు నిల్వ ఉండటంతో ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు. నిత్యం వాహనాలు తిరిగే సమయంలో గోతులు పడటంతో గోతుల్లో ఉన్న నీరు రహదారిన వెళ్లే వారిపై పడుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చాట్రాయి నుండి బూరుగుగూడెం వెళ్లే దారిలో అడుగు అడుగున గోతులు ఉన్నప్పటికీ పాలకులు పట్టించుకోవటం లేదని ప్రజల ఆరోపిస్తున్నారు. అదేవిధంగా మండలంలో తుమ్మ గూడెం, చిత్తపూరు, సోమవరం, కోటపాడు చీపురుగూడెం, చిన్నంపేట చనుబండ, నరసింహారావు పాలెం తదితరు గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉన్నప్పటికీ ఆర్ అండ్ బి అధికారులు కళ్లకు గంతలు కట్టుకున్నారా అని ప్రజలు నిలదీస్తున్నారు. కనీసం తాత్కాలికి మరిమతులు కూడా చేయకుండా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు దీనిపై స్పందించి గోతులు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని పలువురు కోరుతున్నారు.


# మహిళా చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు



వీరవాసరం, ప్రభాతవార్త, నవంబర్ 16: మహిళలు వారి పరిరక్షణ కొరకు ఏర్పడిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భీమవరం 3వ అదనపు జిల్లా జడ్జి మరియు మండల న్యాయ సేవా సంస్థ ఛైర్మన్ ఎం ఏ సోమశేఖర్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద రాష్ట్ర మరియు జిల్లా న్యాయ సాధికార సంస్థల ఆదేశాల మేరకు జాతీయ మహిళా కమీషన్ సహకారంతో మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో విధాన్ సే సమాధాన్ కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా సోమశేఖర్ మాట్లాడుతూ మహిళలకు అన్యాయం జరిగితే జాతీయస్థాయి నుండి మండలస్థాయి వరకు కోర్టుల ప్రాంగణంలో న్యాయ సేవా సంస్థలు ఉన్నాయని, ఉచిత న్యాయ సహాయం అందజేస్తామని, అంగన్వాడి మహిళలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని, మహిళలపై దాడులు చేసే వారిపై చట్టాలు కఠినంగా ఉన్నాయని, చట్టాలపై అవగాహన పెంపొందించుటకు ఇటువంటి అవగాహన సదస్సులు దోహదం చేస్తాయని అన్నారు. భీమవరం ఫోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి బి లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం మహిళలకు ప్రత్యేక హక్కులను కల్పించిందనీ, వారి హక్కులకు భంగం కలిగితే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. మహిళ లైంగిక వేధింపుల నిరోధక చట్టం, మహిళలకు ఆస్తి హక్కు చట్టం, మహిళల అపహరణ, అత్యాచారం, లైంగిక దాడి, యాసిడ్ దాడి, వరకట్న వేధింపులు, వరకట్న చావులు, గృహహింస తదితర చట్టాలపై ఆహుతులు మాట్లాడారు. దృశ్య మాధ్యమం ద్వారా మహిళలపై జరుగుతున్న దాడులు, వేధింపులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో2వ అదనపు జుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ డి ధనరాజు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు యేలేటి యోహాన్ (న్యూటన్), మహిళా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి బి సుజాతారాణి, మండల తహసీల్దార్ ఎం ఈ వి రామాంజనేయులు, మండల పరిషత్ అధికారి కె కిరణ్ కుమార్, మహిళా న్యాయవాదులు ఎన్ సత్య విజ్ఞాన దేవి, ఎం చిత్రభాను , భీమవరం రూరల్ సిఐ బి శ్రీనివాసరావు, న్యాయవాది సుందర రాజు, ప్యానల్ న్యాయవాదులు ఎన్ సుధీర్, బి సురేష్ కుమార్, పి అంబేద్కర్, కె జ్యోతి, డి రవికిరణ్, న్యాయ శాఖ, ఐసిడిఎస్, పోలీసు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం సీసాలు పట్టివేత



ఆగిరిపల్లి నవంబర్ 16 ప్రభాతవార్త.: ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ శుభ శేఖర్ కు రాబడిన సమాచారం పై ఆగిరిపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం సీసాలు కలిగి ఉన్న సర్నాల రాంబాబు ను అదుపులోనికి తీసుకుని వారి వద్ద నుండి 11 క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనం చేసుకుని వారిపై పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసినట్లు గా ఆగిరిపల్లి ఎస్ఐ తెలియ చేసినారు. ఈ సందర్భంగా ఆగిరిపల్లి ఎస్సై శుభ శేఖర్ గారు మాట్లాడుతూ ఎవరైనా ఆగిరిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం నియమ నిబంధనలకు అనుగుణంగా మాత్రమే మద్యం బాటిళ్లు కలిగి ఉండాలని, మద్యం బాటిళ్లు అధిక రేట్లకు విక్రయించాలని చూసే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సందర్భంగా హెచ్చరికలు జారీ చేసినారు.

# క్రాంత దర్శులు ఈ అక్షర కిరణాలు



ప్రభాతవార్త ఏలూరు : గ్రంథాలయ ఉద్యమకారులను స్మరించుకొనుట 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా 16 న గ్రంథాలయ ఉద్యమకారులైన అయ్యంకి వెంకటరమణాయ , పాతూరు నాగభూషణం డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ మొదలైన వారు గ్రంథాలయానికి చేసిన కృషిని స్మరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి ఎం . శేఖర్ బాబు గ్రంథాలయ ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ గ్రంథాలయాలను స్థాపించి ప్రజలకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా ప్రజలను చైతన్యపరిచి స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో ప్రజలందరూ ఐక్యతతో పాల్గొనేలాగా చేశారని తెలియజేశారు. ప్రతి ఒక్క విద్యార్థి వారి ఖాళీ సమయంలో గ్రంథాలయానికి సందర్శిస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ విద్యను అభ్యసించాలని తెలియజేశారు. గ్రంథాలయంలో సభ్యత్వాన్ని పొంది నామమాత్రపు రుసుంతో పుస్తకాన్ని ఇంటికి తీసుకెళ్లి అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని సూచించారు. ఈ నాటి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీని నిర్వహించడం అయినది గ్రంథాలయ నిర్వాహకురాలు ఎమ్ శోభ పుస్తకాల వర్గీకరణను గురించి తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు పలువురు పాఠకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పంచాయతీలు ఆదర్శంగా నిలవాలి - డి ఎల్ పి ఓ రజావుల్లా



జీలుగుమిల్లి, నవంబర్–16, ప్రభాతవార్త: గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పనలో పంచాయతీలు ఆదర్శంగా నిలవాలని డి ఎల్ పి ఓ రజావుల్లా, డి ఎల్ డి వో రాజు సూచించారు. శనివారం వెలుగు కార్యాలయం హాల్ నందు మండల స్థాయి అధికారులకు గ్రామపంచాయతీ అభివృద్ధికి ప్రణాళిక తయారీపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డీఎల్ పిఓ. రజా వుల్లా, డి ఎల్ డిఓ. రాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 -26 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక తయారీ ఏ విధంగా రూపొందించాలి అనే అంశంపై మాస్టర్ ఆఫ్ ట్రైనర్లతో శిక్షణ ఇచ్చారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి తొమ్మిది రకాల అంశాలు ఉన్నాయని అన్నారు. ఐటీడీఏ పరిధిలో ఉన్న గ్రామపంచాయతీలకు పీసా చట్టం ద్వారా మరో ఐదు అంశాలు ఉన్నాయని అన్నారు. వాటి ఆధారంగా ప్రణాళిక తయారు చేయాల్సి ఉంటుందని అన్నారు. గ్రామ పంచాయతీ గ్రామసభ నిర్వహించేటప్పుడు గ్రామస్తులందరూ సమావేశానికి హాజరయ్యేలా చూసి వారు సూచించిన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# జనవరి 3న 'ప్రేమ చరిత్ర-కృష్ణ విజయం'



తెలుగు చలనచిత్ర చరిత్రలో చెరగని ముద్ర వేసి, సౌజన్యానికి, సాహసానికి నిలువెత్తు నిర్వచనంగా నిలిచిన సూపర్ స్టార్ కృష్ణ నటించిన చివరి చిత్రం ప్రేమ చరిత్ర కృష్ణ విజయం. అంబుజా మూవీస్ రామ్ ఫిల్మ్స్ బ్యానర్స్ పై హెచ్.మధుసూదన్ దర్శకనిర్మాతగా రూపొందిన ఈ చిత్రంలో యశ్వంత్ సుహాసిని జంటగా నటించగా, నాగబాబు, ఆలీ తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. నవంబర్ 16, సూపర్ స్టార్ కృష్ణ ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు అర్పించి, విడుదల తేది ప్రకటించేందుకు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మాతల మండలి అధ్యక్షులు కె.ఎల్.దామోదర్ ప్రసాద్, దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, ప్రముఖ దర్శక నిర్మాత సునీల్ కుమార్ రెడ్డి, ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ, హతవిధి చిత్రంతో హీరోయిన్ కమ్ ప్రొడ్యూసర్‌గా పరిచయమవుతున్న డైనమిక్ లేడి లల్లీ మధుమిత, కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఖాదర్ గోరి, పద్మాలయ శర్మ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్ ధీరజ అప్పాజీ, దర్శకనిర్మాత హెచ్.మధుసూదన్, సహ నిర్మాత బండ్రి నాగరాజ్ గుప్తా పాల్గొన్నారు. సూపర్ స్టార్‌కు ఘన నివాళి అర్పించిన అనంతరం సినిమాను జనవరి 3న సంక్రాంతి కానుకగా విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రేమచరిత్ర కృష్ణ విజయం కృష్ణ నటించిన చివరి చిత్రంగా చరిత్రలో నిలిచిపోతుందని, కృష్ణను అభిమానించే ప్రతి ఒక్కరూ ఈ చిత్రాన్ని చూడాలని అతిథులు ఆకాంక్షించారు. సూపర్ స్టార్ కృష్ణకు సంక్రాంతితో గల అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. దర్శకనిర్మాత మధు సూదన్‌ను అభినందించారు. దర్శక నిర్మాత మధుసూదన్ మాట్లాడుతూ, సూపర్ స్టార్ కృష్ణతో సినిమా రూపొందించడం తన అదృష్టంగా భావించానని, ఆయన నటించిన ఆఖరు చిత్రం విడుదల కాని చిత్రాల జాబితాలో ఉండకూడదనే పట్టుదలతో ఎన్నో వ్యయప్రయాసల కోర్చి ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక హంగులన్నీ అద్దుకున్న ఈ చిత్రం కృష్ణ అభిమానులతో పాటు అందరినీ అమితంగా అలరిస్తుందని మధుసూదన్ పేర్కొన్నారు. ఎం.ఎం.శ్రీలేఖ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి పబ్లిసిటీ డిజైనర్: శ్రీకాంత్, పి.ఆర్.ఒ: ధీరజ్ అప్పాజీ, సహ నిర్మాతలు బండ్రి నాగరాజ్ గుప్తా, బి.వెంకటేష్ శెట్టి శ్రీపాద హన్ చాటే, కథ స్క్రీన్ ప్లే మాటలు నిర్మాణం దర్శకత్వం: హెచ్.మధు సూదన్.

# 'కుబేర' స్పెల్‌బైండింగ్ ఫస్ట్ గ్లింప్స్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల మచ్ అవైటెడ్ ప్రాజెక్ట్ కుబేరలో ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న కంప్లీట్ డిఫరెంట్ పాత్రల్లో కనిపించబోతున్నారు. ఇటీవల విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌లు, క్యారెక్టర్ ఇంట్రడక్షన్ వీడియోలు ఇప్పటికే హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి.సూపర్ స్టార్ మహేష్ బాబు హైలీ యాంటిసిపేటెడ్ కుబేర ఫస్ట్ గ్లింప్స్‌ని లాంచ్ చేశారు. ఫస్ట్ గ్లింప్స్‌ని ప్రతి లీడ్ రోల్‌పై క్యురియాసిటీ క్రియేట్ చేసేలా ప్రజెంట్ చేశారు.ధనుష్ స్లమ్స్‌లో హంబుల్ లైఫ్‌ని గడుపుతున్న వ్యక్తిగా పరిచయం అయ్యారు. ఎలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ అతని ముఖంలో ఆనందంకనిపిస్తోంది. మరో వైపు, నాగార్జున తన కుటుంబంతో ముంబైలో నివసిస్తున్న సక్సెస్ ఫుల్ మ్యాన్‌గా కనిపించారు. జిమ్ సర్భ్ బిలియనీర్ బిజినెస్ మ్యాన్‌గా కనిపిస్తాడు, రష్మిక మందన్న పాత్ర ఆమె మధ్యతరగతి జీవితంలో అసంతృప్తితో పోరాడుతున్నట్లు కనిపిస్తుంది, మరింత ప్రోగ్రెస్ కోసం ఆరాటపడుతుంది. ప్రతి పాత్రని వారి ఎమోషనల్ కాన్ఫ్లిక్ట్‌తో పోరాడుతున్నట్లు ప్రజెంట్ చేశారు, గ్లింప్స్ పవర్ ఫుల్ మూమెంట్స్‌ని అందిస్తోంది, ధనుష్ సంప్రదాయ తెల్లని లుంగీ, చొక్కా ధరించి కనిపించారు. అతని ముఖంలో అసంతృప్తి నోటీస్ చేయొచ్చు. శేఖర్ కమ్ముల క్లవర్ కట్ మనకు సమాధానాల కంటే ఎక్కువ ప్రశ్నలను రేకెత్తిస్తుంది. కథనుఎక్కువగా రివిల్ చేయకుండా పాత్ర పరిచయాలు, వారి ఎమోషనల్ ఆర్క్‌లపై దృష్టి సారిస్తుంది. ధనుష్, నాగార్జున, జిమ్ సర్భ్, రష్మిక మందన్న తమదైన ఎనర్జీని తెరపైకి తెస్తున్నారు. విజువల్‌గా కుబేర కట్టిపడేసింది. నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీ అద్భుతంగా వుంది. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ బ్రిలియంట్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ఇంటెన్స్ అండ్ ఎనర్జిటిక్ లేయర్‌ని యాడ్ చేసింది. అతని మ్యూజిక్ ఎమోషన్‌ని మరింతగా ఎలివేట్ చేసింది. ఈ వీడియో సినిమా యొక్క గ్రాండ్ ప్రొడక్షన్ వాల్యూస్‌ని తెలియజేస్తుంది. మొత్తానికి, కుబేరు ఫస్ట్ గ్లింప్స్ ఎమోషనల్ డెప్త్, విజువల్ గ్రాండియర్‌తో అదరగొట్టింది. బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్, గ్రేట్ స్టోరీ టెల్లర్ శేఖర్ కమ్ముల డైరెక్షన్‌లో వస్తున్న కుబేరపై ఇప్పటికే భారీ అంచనాలు వున్నాయి. ఆ అంచనాలని ఫస్ట్ గ్లింప్స్ మరింతగా పెంచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. కుబేర తమిళం, తెలుగుహిందీలలో రూపొందుతున్న మల్టీలింగ్వల్ ప్రాజెక్ట్.



# తెలుగులో 'భైరతి రణగల్' విడుదల



కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ మరో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆయన హీరోగా నటించిన "భైరతి రణగల్" సినిమా ఈ రోజు థియేటర్స్‌లోకి వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాకు భారీ ఓపెనింగ్స్ వస్తున్నాయి. సూపర్ హిట్ మూవీ మఫ్తీకి ప్రీక్వెల్‌గా టాలెంటెడ్ డైరెక్టర్ నర్తన్ ఈ చిత్రాన్ని రూపొందించారు. గీతా పిక్చర్స్ బ్యానర్‌పై గీతా శివరాజ్ కుమార్ భైరతి రణగల్ చిత్రాన్ని నిర్మించారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ రిలీజ్‌తో తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంతోషంలో శివరాజ్ కుమార్ అభిమానులు సినిమాలోని ఆయన మేకోవర్ తో థియేటర్స్ వద్ద సందడి చేస్తున్నారు. భైరతి రణగల్ చిత్రంలో ఇతర కీలక పాత్రల్లో రాహుల్ బోస్, నానా పటేకర్, రుక్మిణి వసంత్, అవినాష్, యోగి బాబు, దేవరాజ్ నటించారు. తెలుగులోనూ పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తున్న శివరాజ్ కుమార్..భైరతి రణగల్ మూవీతో ఇక్కడా మంచి విజయాన్ని అందుకోబోతున్నారు. నటీనటులు శివరాజ్ కుమార్, రాహుల్ బోస్, నానా పటేకర్, రుక్మిణి వసంత్, అవినాష్, యోగి బాబు, దేవరాజ్ , చాయా సింగ్, ఉదయ్ మహేశ్, తదితరులు.

టెక్నికల్ టీమ్: ఎడిటింగ్ ఆకాష్ హిరేమత్, సినిమాటోగ్రఫీ: ఐ నవీన్ కుమార్, మ్యూజిక్ రవి బస్రూర్, పీఆర్ఓ: జీఎస్ కే మీడియా(సురేష్ శ్రీనివాస్), బ్యానర్: గీతా పిక్చర్స్ నిర్మాత: గీతా శివరాజ్ కుమార్, రచన, దర్శకత్వం నర్తన్.

# 'భైరవం' నుంచి పూర్ణిమగా దివ్యా పిళ్లై




లీడ్ యాక్టర్స్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్,నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్‌లను రిలీజ్ చేసిన తర్వాత భైరవం మేకర్స్ ఇప్పుడు ఫీమేల్ లీడ్ పాత్రలపై దృష్టి పెట్టారు.విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కెకె రాధామోహన్ నిర్మించారు. ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతి లాల్ గడా సమర్పిస్తున్నారు. భైరవం ఇప్పటికే స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఈ మూవీలో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. రీసెంట్‌గా వెన్నెల పాత్రలో అదితి శంకర్‌ని పరిచయం చేసిన ఫస్ట్ లుక్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. మరో ఇద్దరు హీరోయిన్స్ పరిచయం చేశారు. దివ్యా పిళ్లైని బంగారు బొమ్మ పూర్ణిమగా, మరో హీరోయిన్ ఆనందిని తెలుగింటి అందం నీలిమగా పరిచయం చేస్తూ ఫస్ట్ లుక్స్ రిలీజ్ చేశారు. పోస్టర్‌లో దివ్యా పిళ్లై ట్రేడిషనల్ శారీలో బ్యూటీఫుల్‌గా కనిపించారు. ఫస్ట్ లుక్‌లో నిజంగానే బంగారు బొమ్మలా ఆకట్టుకున్నారు. తులసి కోట దగ్గర పూజ చేస్తున్న ఆనంది తెలుగింటి అందంగా మైమరపించారు. ఈ రెండు పోస్టర్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ హరి కె వేదాంతం, సంగీతం శ్రీ చరణ్ పాకాల. ఛోటా కె ప్రసాద్ ఎడిటింగ్, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్. సత్యర్షి, తూమ్ వెంకట్ డైలాగ్స్ రాస్తున్నారు. తారాగణం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్, అదితి శంకర్, దివ్యా పిళ్లై, సాంకేతిక సిబ్బంది: స్క్రీన్‌ప్లే దర్శకత్వం: విజయ్ కనక మేడల, నిర్మాత: కేకే రాధామోహన్, సమర్పణ: డా.జయంతిలాల్ గడ (పెన్ స్టూడియోస్), సినిమాటోగ్రాఫర్: హరి కె వేదాంతం, ప్రొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటర్: ఛోటా కె ప్రసాద్ సంగీతం: శ్రీ చరణ్ పాకాల డైలాగ్స్: సత్యర్షి, తూమ్ వెంకట్ సాహిత్యం: భాస్కర భట్ల, కాసర్ల శ్యామ్, చైతన్య ప్రసాద్,బాలాజీ, తిరుపతి.




# రూ.50 కోట్ల కలెక్షన్స్ సాధించిన 'క'

థ్రిల్లర్ జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుంది కిరణ్ అబ్బవరం క. దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్‌గా నిలిచిన ఈ సినిమా వరల్డ్ వైడ్ 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించింది. బ్లాక్ బస్టర్ సక్సెస్‌తో సెకండ్ వీక్ కంప్లీట్ చేసుకుని థర్డ్ వీక్ ప్రదర్శితమవుతోంది. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్ లోనూ క సినిమాకు మంచి వసూళ్లు దక్కాయి. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎప్పుడైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆదరిస్తారని చెప్పేందుకు కిరణ్ అబ్బవరం క ది బెస్ట్ ఎగ్జాంపుల్‌గా నిలుస్తోంది. ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్స్‌గా నటించారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్ మెంట్స్ తో బ్యానర్‌పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ క సినిమాతో తమ ప్రతిభ నిరూపించుకున్నారు. క సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేయగా.. ఈ నెల 22న మలయాళంలో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. నటీనటులు: కిరణ్ అబ్బవరం, నయన్ సారిక, తన్వీ రామ్, అచ్యుత్ కుమార్, రెడిన్ కింగ్స్ లే, బలగం జయరాం,



తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్ శ్రీ వరప్రసాద్, డీవోపీస్ విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, మ్యూజిక్: సామ్ సీఎస్, ప్రొడక్షన్ డిజైనర్ సుధీర్ మాచర్ల, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్ రితికేష్ గోరక్, లైన్ ప్రొడ్యూసర్ కేఎల్ మదన్, సిఇఒ రహస్య గోరక్ (కేఏ ప్రొడక్షన్స్), కాస్ట్యూమ్స్: అనూష పుంజ్ల, మేకప్: కొవ్వాడ రామకృష్ణ, ఫైట్స్: రియల్ సతీష్, రామ్ కృష్ణన్, ఉయ్యాల శంకర్, కొరియోగ్రఫీ: పొలాకి విజయ్‌వీఎఫ్ఎక్స్.

# 'కంగువ' హయ్యెస్ట్ కలెక్షన్స్ సాధిస్తోంది

స్టార్ హీరో సూర్య నటించిన ప్రెస్టీజియస్ మూవీ కంగువ. ఈ చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందించారు. దిశా పటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో కనిపించారు. కంగువ సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్ పై కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మించారు. ఈ సినిమాను నైజాం ఏరియాలో మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేశారు. కంగువ సినిమా ఈ నెల 14న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమాకు రిలీజైన ప్రతి ఏరియా నుంచి సూపర్ హిట్ రెస్పాన్స్ వస్తోంది. ఈ నేపథ్యంలో కంగువ సక్సెస్ హ్యాపీనెస్ జరిగిన ఇంటర్వ్యూలో షేర్ చేసుకున్నారు బ్లాక్ బస్టర్ ప్రొడ్యూసర్ కేఈ జ్ఞానవేల్ రాజా. కంగువ సినిమాకు మేము పడిన మూడేళ్ల కష్టానికి ఫలితంగా ప్రేక్షకులు ఘన విజయాన్ని అందించారు. మంచి చిత్రాలను ఆదరించడంలో తెలుగు ఆడియెన్స్ టేస్ట్ మరోసారి వెల్లడైంది. తమిళ్ కంటే తెలుగులో కంగువకు కలెక్షన్స్ వస్తున్నాయి. సూర్య సినిమాల్లో టిల్ డేట్ హయ్యెస్ట్ కలెక్టెడ్ మూవీగా కంగువ నిలుస్తుంది. తెలుగులో కలెక్షన్స్ బాగా పెరుగుతున్నాయి. మల్టీప్లెక్స్‌లు హౌస్ ఫుల్ అవుతున్నాయి. డిస్ట్రిబ్యూట్ చేసిన మైత్రీ సంస్థ నుంచి మాకు సంతోషాన్నిచ్చేలా కలెక్షన్స్ నెంబర్స్ వస్తున్నాయి. నార్త్ బెల్ట్‌లో కంగువ మంచి నెంబర్స్ చేస్తోంది. వీక్ డేస్‌లో ఈ రేంజ్ కలెక్షన్స్ రావడం గుడ్ సైన్ అంటూ అక్కడి నుంచి బాక్సాఫీస్ రిపోర్ట్స్ వస్తున్నాయి. నార్త్‌లో రిలీజైన అన్ని సౌత్ మూవీస్‌లో కంగువ బిగ్ ఓపెనింగ్స్ దక్కించుకుంటోంది. మా టీమ్ మెంబర్స్ థియేటర్స్ కు వెళ్లి ఆడియెన్స్ రెస్పాన్స్ చూసి హ్యాపీగా ఫీలవుతున్నారు. ఈ మధ్య కాలంలో ఆడియెన్స్ బిగ్ స్కేల్ మూవీస్ చూసేందుకు బాగా ఇష్టపడుతున్నారు. కంగువలో మేము ఒక కొత్త వరల్డ్ బిల్డ్ చేశాం. హ్యూజ్ ప్రొడక్షన్ వ్యాల్యూస్, సీజీ వర్క్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ప్రొడక్షన్ వైజ్ హై క్వాలిటీతో ఉందనే అప్రిషియేషన్స్ రావడం ప్రొడ్యూసర్‌గా నేను సంతోషించే విషయం. సినిమాను లైవ్ లొకేషన్స్‌తో పాటు సెట్స్ వేసి చేశాం. అయితే టీమ్ అంతా ఒక యూనిటీగా వర్క్ చేయడం వల్ల పర్ఫెక్ట్ ఔట్ పుట్ వచ్చింది. నేను స్క్రీన్ మీద సినిమా చూస్తున్నప్పుడు ఏది సెట్, ఏది సీజీ అనేది గుర్తుపట్టలేకపోయాను. మూవీ ప్రొడక్షన్‌లో దర్శకుడు శివ చాలా సపోర్ట్ చేశారు. ప్రొడక్షన్ టెన్షన్స్ నా మీద పడకుండా కొంత తగ్గించారు. ఆయన మూవీని కథ, పాత్రల్లోని జెన్యూనిటీ తగ్గకుండా, మరోవైపు కమర్షియల్ ఎలిమెంట్స్‌తో మిక్స్ చేస్తూ అద్భుతంగా కంగువను రూపొందించారు. క్లైమాక్స్‌లో వచ్చే గెస్ట్ రోల్‌ను సర్ ప్రైజ్ కోసం రివీల్ చేయలేదు. మేము అలా హైడ్ చేసి ఉంచడం వల్లే థియేటర్స్‌లో ఆడియెన్స్ థ్రిల్ అవుతున్నారు. సూర్య గారు చేసిన రెండు డిఫరెంట్ రోల్స్‌కు మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఆయన ఈ మూవీ కోసం పడిన హార్డ్ వర్క్ స్క్రీన్ మీద కనిపించింది. సూర్య నటనకు ప్రతి ఒక్కరూ ప్రశంసలు అందిస్తున్నారు. బాబీ డియోల్ పర్ ఫార్మెన్స్ మరో హైలైట్ అని చెబుతున్నారు. బాబీ డియోల్ సెలెక్షన్ డైరెక్టర్ శివ ఛాయిస్. కంగువకు దేవిశ్రీ ప్రసాద్ మంచి మ్యూజిక్ ఇచ్చారు. బీజీఎం కూడా ది బెస్ట్ అందించారు. యోలో, ఫైర్ సాంగ్, నాయకా ..ఇలా ప్రతి సాంగ్‌కు సూపర్బ్ రెస్పాన్స్ వస్తోంది. బీజీఎం కొంత సౌండ్ ఎక్కువగా ఉందనే ఫీడ్ బ్యాక్ వచ్చింది. అది థియేటర్స్‌లో రెండు పాయింట్స్ తగ్గిస్తున్నాం. లౌడ్ సౌండ్ టెక్నికల్‌గా జరిగిన మిస్టేక్ గానీ దేవి తప్పేం లేదు. ఇదే కాదు కంగువకు వస్తున్న ప్రతి ఫీడ్ బ్యాక్ పాజిటివ్‌గా తీసుకుంటున్నాం. కంగువ 2 సినిమాలో దీపిక పదుకోన్‌ను నాయికగా తీసుకుంటున్నామనే విషయంలో నిజం లేదు. ఇంకా ఆ మూవీ వర్క్స్ స్టార్ట్ చేయలేదు. డైరెక్టర్ శివకు అజిత్‌తో ఓ మూవీ చేయాల్సిన కమిట్‌మెంట్‌ఉంది. ఆ ప్రాజెక్ట్ అయ్యాక కంగువ 2 వర్క్స్ బిగిన్ చేస్తాం. ఈ సినిమా ప్రమోషన్ కోసం నెల రోజులకు పైగా నిద్ర లేకుండా వివిధప్రాంతాలకు ట్రావెలింగ్, ఈవెంట్స్‌లో పాల్గొంటున్నాం. నేను చిన్న బ్రేక్‌తీసుకున్న తర్వాత కొత్తస్క్రిప్ట్స్ వింటాను. ప్రస్తుతం కార్తితో మా స్టూడియో గ్రీన్‌లో చేస్తున్న వా వాతి యర్ జనవరి చివరలో, ఫిబ్రవరిలో రిలీజ్ చేస్తాం.



కేఈ జ్ఞానవేల్ రాజా

# 'ది రానా దగ్గుబాటి షో' ట్రైలర్ లాంచ్ ఈవెంట్

స్పిరిట్ మీడియా బ్యానర్‌పై రానా దగ్గుబాటి నిర్మించి, క్రియేట్ చేసి, హోస్ట్ చేస్తున్న ఈ సరికొత్త అన్‌స్క్రిప్టెడ్ ఒరిజినల్ సిరీస్, ఎనిమిది ఎపిసోడ్ల కార్యక్రమంలో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొని, రానాతో అన్‌ఫిల్టర్డ్ సంభాషణలు, ఎక్సయిటింగ్ యాక్టివిటీస్‌లో పాల్గొంటారు. నవంబర్ 23 నుంచి 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో ప్రసారం కానున్న ది రానా దగ్గుబాటి షో ప్రతి శనివారం ఒక కొత్త ఎపిసోడ్ ఎక్స్‌క్లూజీవ్‌గా ప్రైమ్ వీడియోలో విడుదల అవుతుంది. ఇండియాలో అత్యంత ఇష్టపడే ఎంటర్ టైన్మెంట్ డెస్టినేషన్ ప్రైమ్ వీడియోతన ఫస్ట్ ఎవర్ టాక్ షో ది రానా దగ్గుబాటి షో ట్రైలర్‌ని లాంచ్ చేసింది. రానాదగ్గుబాటి స్వయంగా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ హోస్ట్ చేస్తున్న ఈ ఎనిమిది ఎపిసోడ్ సిరీస్‌లో ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొంటారు. దుల్కర్ సల్మాన్, నాగచైతన్య, నాని, రిషబ్ శెట్టి, సిద్ధూ జొన్నలగడ్డ, శ్రీలీల, ఎస్.ఎస్. రాజమౌళి, రామ్ గోపాల్ వర్మ వంటి అనేక మంది ప్రత్యేక అతిథులు ఇందులో ఉంటారు. భారతదేశం సహ ప్రపంచ వ్యాప్తంగా 240 దేశాలు, ప్రాదేశిక ప్రాంతాల్లో నవంబర్ 23 నుంచి ది రానా దగ్గుబాటి షో, ప్రతీ శనివారం కొత్త ఎపిసోడ్ ప్రైమ్ వీడియోలో ఎక్స్ క్లూజీవ్‌గా విడుదల కానుంది. రానా దగ్గుబాటి షో ట్రైలర్ సాంప్రదాయ చాట్ షోల మూసని బ్రేక్ చేస్తూ అభిమానులకు వారి అభిమాన తారల జీవితాల్లోకి ప్రత్యేకమైన కోణాల్ని అందించింది. దుల్కర్‌తో కలిసి టీ తాగడం, నాగ చైతన్యతో కార్లలో సూప్ చేయడం, సిద్ధు జొన్నలగడ్డ, శ్రీ లీలతో పిజ్జాలు కాల్చడం, రాజమౌళి అవుట్‌డోర్ షూట్ సర్ ప్రైజ్.. ఇలా అతిథుల మునుపెన్నడూ చూడని కోణాన్ని రివిల్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో షో హోస్ట్, క్రియేటర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ రానా దగ్గుబాటి మాట్లాడుతూ, అందరినీ నమస్కారం. ఇది వరకు నేను కొన్ని టాక్ షోలు చేశాను. కానీ ప్రైమ్ వీడియోలో చేస్తున్న ఈ షో చాలా డిఫరెంట్. అందుకే దీనికి రానా దగ్గుబాటి షో అని పేరుపెట్టాం. ఇది ఆర్డినరీ టాక్ షో కాదు! వెరీ ఆథెంటిక్, అన్ ఫిల్టర్డ్, అన్‌స్క్రిప్టెడ్ షో. షోలో కనిపించే సెలబ్రిటీల రియల్, ఫిల్టర్ చేయని జీవితాల్లోకి హైలీ ఎంటర్‌టైనింగ్, ఇంటరాక్టివ్‌విండో. వారితో, ఇండస్ట్రీతో నా కనెక్షన్ ఫ్యామిలీ లాంటిది. మా మాటలు, మేము పంచుకునే సమయాన్ని మరింత సరదాగా సహజంగా ప్రజెంట్ చేస్తుంది. సెలబ్రిటీలు ఇంట్లో వున్నటుగానేహానెస్ట్‌గా, నేచురల్‌గా ఉండేలా చేసే ఒక రకమైన హ్యాంగ్ అవుట్ స్పాట్. సెలబ్రిటీల రియల్,యూనిక్ పర్సనాలిటీని ప్రజెంట్ చేస్తుంది. సెలబ్రిటీల గురించి చాలా కొత్త విషయాలని డిస్కవరీ చేసేషోఇది. చాలా మెమరబుల్ మూమెంట్స్‌ని అందిస్తుంది.



# మేకప్ వీడియోలతో ఫోర్బ్స్ జాబితాలోకి !




ప్రయత్నించాలన్న తపన, వీక్షకుల అభిరుచి పసిగట్టగల నేర్పు ఉంటే చాలు... సామాజిక మాధ్యమాల్లో కంటెంట్ క్రియేటర్‌గా మారిపోవచ్చు. పేరుతో పాటు డబ్బులూ సంపాదించొచ్చు. అలాంటి వందమందిని ఫోర్బ్స్ 'డిజిటల్ స్టార్స్'గా ఎంపిక చేసింది. వారిలో తెలంగాణకు చెందిన కొమ్మిరెల్లి ఆకాంక్ష ఒకరు. బ్యూటీ, ఫ్యాషన్‌రాణిస్తోన్న ఆమె ఏం చెబుతున్నారంటే. ప్రతిభ ఏ ఒక్కరి సొత్తూ కాదు... మనం దాన్ని నిరూపించుకునే ప్రయత్నం చేస్తే చాలు... గుర్తింపు అదే వస్తుందని నా నమ్మకం. మా స్వస్థలం నార్కట్పల్లికి దగ్గర్లోని యడవెల్లి. నాన్న కొమ్మిరెల్లి అనంతరెడ్డి రియల్‌ఎస్టేట్, ఆటోమొబైల్ రంగంలో పనిచేస్తున్నారు. అమ్మ మమత గృహిణి. వారికి మేం ముగ్గురం కూతుళ్లం. మమ్మల్ని బాగా చదివించి స్థిరపడేలా చేయాలి... పాతికేళ్ల క్రితమే హైదరాబాద్ వలసొచ్చేశారు. ఇక్కడే ఇంటర్ వరకూ చదివా. పుణెలోని సింబయాసిస్‌లో బీటెక్ చేశా. చదువయ్యాక ఓ ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం వచ్చింది. కానీ, నాకు మాత్రం రొటీన్‌గా ఉండే ఉద్యోగాలు కాకుండా కాస్త భిన్నంగా ఉండేదేదైనా ప్రయత్నించాలనిపించేది. దాంతో 2019లో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్లో వీడియోలు చేయడం ఆరంభించా. ఆరునెలలు ఎవరూ చూడలేదు.. ఆ సమయంలోనే కొందరు విదేశీ బ్యూటీవ్లాగ్స్ నన్ను ఆకర్షించాయి. మనదగ్గర అలాంటివేమైనా ఉన్నాయేమో చూస్తే ఇతర భాషల్లో కొన్ని కనిపించాయి. దాంతో తెలుగులో మేకప్ టిప్స్, ప్రొడక్ట్స్, బ్యూటీకేర్... వంటి విషయాలు చెబుతూ పలు వీడియోలు చేసి అప్‌లోడ్ చేసేదాన్ని. మొదట ఆరునెలల్లో ఇన్నా, యూట్యూబ్ యూనివర్సిటీకీ కలిపి 200 మందిని మించి ఫాలోవర్లు లేరు. ఉన్నవాళ్లు కూడా బంధువులూ, స్నేహితులే వీడియోలకీ పెద్దగా ఆదరణ దక్కలేదు. అయినా నేనేం నిరాశపడలేదు. నెమ్మదిగా వ్యూయర్‌షిప్ని పెంచుకునే టెక్నిక్స్ తెలుసుకున్నా. వీక్షకులకు నచ్చే కంటెంట్‌ని పెంచా. మరో రెండు నెలలకు పాలోవర్లు 30,000లకు పెరిగారు. ఇప్పుడా సంఖ్య రెండింట్లోనూ మూడులక్షలకు పైగానే.

**జీతం కంటే ఎక్కువే...** నా వీడియోలకు వ్యూయర్‌షిప్ పెరగడంతో అమెజాన్, మింత్రా, నైకా, లారియల్ వంటి... ఫ్యాషన్, బ్యూటీ పరిశ్రమలు, ఈకాస్ వెబ్‌సైట్లు తమ ఉత్పత్తులకు ప్రచారకర్తగానూ నియమించుకున్నాయి. వాణిజ్య సంస్థలతోనూ ప్రత్యేక రేషన్ వీడియో చేశా. ఈమధ్య ముంబయిలో గార్నియర్ బ్రాండ్ కోసం బిల్‌బోర్డ్‌లోనూ కనిపించింది. ఇలా ప్రకటనలు, ప్రచారాలతో ఉద్యోగం చేసి సంపాదించిన దానికంటే ఎక్కువే అందుకుంటున్నా. హీరోయిన్లతోనూ పనిచేశా. అయితే, ఈ ప్రయాణంలో చాలా రోజులు నేనేం చేస్తున్నానో అమ్మానాన్నలకు తెలియదు. ఆ తరవాత తెలిసినా కాదనకుండా ప్రోత్సహించారు. నా అనుభవాల్ని పంచుకునే అవకాశం టెడెక్స్ ఇచ్చింది. ఆ వీడియో చూసి ఎంతోమంది అమ్మాయిలు మీ నుంచి స్ఫూర్తి పొందాం అంటే గర్వంగా అనిపిస్తోంది. తాజాగా ఫోర్బ్స్ డిజిటల్ స్టార్ జాబితాలో 86వ స్థానంలో చోటు దక్కించుకోవడం ఆశ్చర్యంగానూ, ఆనందంగానూ ఉంది. పాలోవర్స్ స్పందన ఆధారంగా ఈ జాబితాను సిద్ధం చేస్తారు. మూడులక్షలకు పైగానే.

జీతం కంటే ఎక్కువే... నా వీడియోలకు వ్యూయర్‌షిప్ పెరగడంతో ఆమెజాన్, మింత్రా, నైకా, లారియల్ వంటి... ప్యాషన్, బ్యూటీ పరిశమలు, ఈకామర్స్ వెబ్‌సైట్లు తమతులకు రకరగానూ ఉన్నాయి. □

# అమెరికా ఇంటెలిజెన్స్ అధిపతిగా తులసి




**తులసి గబ్బార్డ్.. అమెరికా, భారత్‌లోనే కాదు, ప్రపంచమంతా ఇప్పుడు ఈమె గురించే చర్చ. ఎవరీ తులసీ, ట్రంప్ ఎందుకు ఈమెను అంతలా విశ్వసిస్తున్నారని!**

ఏ రాజకీయ పదివికైనా అర్హతలూ, సమీకరణాలూ అవసరం అవుతాయి. కానీ ఇంటెలిజెన్స్ అధిపతిగా ఎంపికవ్వాలంటే.. అత్యున్నత స్థానంలో ఉన్నవారి విశ్వాసాన్నీ పొందాలి. చాలా కొద్ది వ్యవధిలోనే ఆ ఘనత సాధించారు తులసి గబ్బార్డ్. ట్రంప్ 2.0 ప్రభుత్వంలో నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతిగా బాధ్యతలు స్వీకవరించనున్నారీమె. ఒక హిందువు ఈ పదివిని దక్కించుకోవడం ఆ దేశ చరిత్రలో ఇదే తొలిసారి. పేరునుబట్టి ఈమె భారత మూలాలున్న మహిళ అనుకుంటే పొరపాటే. ఈమె తల్లి కరోల్ పోర్టర్ గబ్బార్డ్. హిందూ మతం స్వీకరించారు. తన పిల్లలకు భక్తి, జయ్, ఆర్యన్ తులసి, వృందావన్.. అని పేర్లు పెట్టారు. ఆవిడ దారిలోనే కొనసాగిన తన పెళ్లినీ హిందూ పద్ధతిలో వేదమంత్రాల సాక్షిగానే చేసుకున్నారు. ప్రస్తుతం డైరెక్టర్ ఆఫ్ నేషనల్ ఇంటెలిజెన్స్ హోదాలో అమెరికా, కళ్లూ చెవులూ తులిసినే కానున్నారు. అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు ఆమె పర్యవేక్షణలో పనిచేస్తాయి. కీలకమైన సిఐఎ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ సమాచారాన్ని అధ్యక్షుడికి అందిస్తారు. 43 ఏళ్ల తులసి.,. 21 ఏళ్ళకే 2002లో హవాయి రాష్ట్ర చట్టసభకు ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఏడాదికి హవాయి నేషనల్ ఆర్మీగార్డ్స్‌లో చేరారు. 2004-05లో ఇరాక్ యుద్ధ క్షేత్రంలో మెడికల్ యూఏనిట్‌లో, ఆపై కువైట్‌లో ఉగ్రవాద వ్యతిరేక శిక్షణ యూనిట్‌లో పనిచేశారు. 2012లో హవాయి నుంచి డెమోక్రటిక్ పార్టీ తరపున హౌస్ ఆఫ్ రిప్రజెంటేటివ్స్‌కు ఎన్నికయ్యారు. ప్రతినిధుల సభకు ఎన్నికైన తొలి హిందువుగా రికార్డు సృష్టించారు. భగవద్గీత సాక్షిగా ప్రమాణం చేసి సభలో అడుగుపెట్టారు. 2019లో డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడ్డారు. కానీ తర్వాత బైడెన్ మద్దతు పలికారు. రష్యా ఉక్రెయిన్ యుద్ధంలో అమెరికా పరోక్షంగా తలదూర్చడాన్ని తప్పుబట్టారు. దీనితో పార్టీ పెద్దలు ఆమెను దూరం పెట్టారు 2022లో డెమోక్రటిక్ పార్టీపై ఘాటుగా విమర్శలు రాజీనామా చేసిన తులసి.. ఆపై టీవీలో రాజకీయ విశ్లేషకురాలిగా మారారు 2004 ఎన్నికల్లో ట్రంప్‌కు మద్దతు ప్రకటించారు. పోలింగ్‌కు కొన్ని వారాల ముందు రిపబ్లికన్ పార్టీలో చేరారు. భారత్‌ను అమితంగా అభిమానించే తులసిది.. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించని నైజం. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని అన్నారు. 2021లో బంగ్లాదేశ్‌లో హిందూ మైనార్టీల సంరక్షణ గురించి అమెరికా కాంగ్రెస్‌లో తీర్మానం ప్రవేశపెట్టారు.

**నేను కర్మయోగిని :** 'అమెరికా దేశీ పాలసీల్లో చాలా మార్పులు రావాలి. ఆరోగ్యసంరక్షణపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఇళ్ల ధరలు అందుబాటులోకి రావాలి. పర్యావరణపైనా దృష్టి పెట్టాలి. 2019లో డెమొక్రటిక్ పార్టీ తరఫున క్యాంపెయిన్‌లోభాగంగా ఇలా మాట్లాడుతున్నారు తులసి. లోపల ఆమె మాటలకు తులసి..తులసి అంటూ నినాదాలు పోటెత్తాయి. వేదిక బయట కొందరు ఆమెకు వ్యతిరేకంగా ఫ్లకార్డులు పట్టుకుని మరీ నినాదాలు చేస్తున్నారు. వాళ్లు ఆమె సూచించిన పాలసీల గురించో.. అమెరికా యుద్ధాలపై ఆమె మాట్లాడిన తీరుకో వ్యతిరేకత చూపట్లేదు. ఆర్ఎస్ఎస్‌కు అనుకూలంగా ఉంటున్నారని ఆ వ్యతిరేకత. ఆమెను 'ఆర్ఎస్ఎస్ యువరాణి'గానూ సంబోధించారు వాళ్లు. ఆమె మాత్రం నేను సైనికురాలిని. శాంతివైపు నిల్చున్నాను. నమ్మిన ధర్మాన్ని పాటిస్తున్నాను. అని బహిరంగంగానే ఒప్పుకొన్నారు. ప్రధాని మోడీతో ఆవిడకు స్నేహముంది. మోడీ అమెరికాకు వెళ్లినప్పుడే కాదు.. తులసి భారత్‌కి వచ్చినప్పుడూ ఆయన్ని కలిశారు. చిన్నప్పట్నుంచీ తన దగ్గర దాచుకున్న భగవద్గీతను ఆయనకు కానుకగా కూడా ఇచ్చారు. అమెరికాలో నిర్వహించే 'సంఫ్ పరివార్' కార్యక్రమాల్లో తప్పక పాల్గొంటారు తులసి. నేను కర్మయోగిని. కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతాను. అందరినీ కలుపుకొని వెళ్లాలి. ద్వేషానికి వ్యతిరేకంగా పోరాడాలి అన్నదే నా తత్వం. అలాగని నేను భారతీయ మహిళను కాదు. కాని హిందును అంటూ తన నమ్మిన ధర్మం గురించి బహిరంగానే చెబుతూ అభిమానులనీ పెంచుకున్నారు తులసి. □



# చింతగింజలతో ఎన్నో లాభాలు!



**చింతపండు.. రెగ్యులర్‌గా వంటల్లో వాడేస్తుంటాం. పులుసు తీసి చారుల్లో, కూరల్లో ఉపయోగించినా..** గింజల్ని మాత్రం పడేస్తుంటారు. అయితే, చింతగింజల్లోనూ అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

చింతగింజల పొడి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. సాఫ్ట్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల దంతాల మీద ఒక రకమైన పొర ఏర్పడుతుంది. చింత గింజల పొడితో పళ్ల మీద రుద్దడం వల్ల ఈ పొర తొలగిపోతుంది. చిగుళ్లూ ఆరోగ్యంగా మారుతాయి.

అజీర్ణాన్ని తగ్గించడంలో చింతగింజల రసం దివ్యౌషదమే! ఇందులోని డైటరీ ఫైబర్.. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను మెరుగు పరుస్తుంది. పాంక్రియాస్‌ని రక్షించే గుణం చింతగింజల్లో ఉంది. ఈ పొడి నీరు తాగితే రక్తంలో చక్కెర స్థాయులు నియంత్రణలో ఉంటాయి. ఇందులోని పొటాషియం.. అధిక రక్తపోటు, ఇతర గుండె సంబంధిత వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తుంది.

చింతగింజల్లో యాంటి బ్యాక్టీరియల్ లక్షణాలు ఎక్కువ. ఇవి చర్మ సమస్యలను తగ్గిస్తాయి. అయితే, చింత గింజల పొడి ఎలా వాడాలో నిపుణు ల సలహా తీసుకోవ డం అవసరం. □

## ఉల్లిపాయ కదలదిక..



కాపింగ్ బోర్డు మీద చాకుతో ఉల్లి పాయలు, కూరగాయలు కోస్తున్నప్పుడు ఒక్కోసారి ఎగిరి చుట్టుపక్కల చెల్లాచెదురుగా పడుతుంటాయి. అలా కిందపడ్డ వాటిని పారేయడంతో వృథా కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇలాంటి ఇబ్బందులేవీ లేకుండా చేస్తుందీ హోల్డర్. దీన్ని ఉల్లిపాయలకు గట్టిగా గుచ్చి పట్టుకోవడంతో ఎటూ కదలకుండా ఉంటాయి. అలాగే నిమ్మకాయలు, కీరాలనూ పలుచగా, చక్రాల్లా కోసుకోవచ్చు కూడా. □

# మరమరాల రుచులు

కొంచెం కారంగా.. కొంచెం పుల్లగా
కాస్త పుల్లగా ఉన్నవి ఏమైనా తింటుంటే భలే ఉంటుంది కదా..
అలాగని వాటిని తయారుచేయడానికి ఎక్కువ సమయం పట్టకుండా
వెంటనే చేసుకోగలగాలి. రుచి మాత్రం అదరిపోవాలి అనందే అనుకుంటున్నారా?
అయితే ఓ సారి ఈ మరమరాల రుచులను ప్రయత్నించండి

## స్వీట్ ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, బెల్లం పొడి కప్పు, కాచి చల్లార్చిన పాలు ఒక గ్లాసు, జీడిపప్పు, పల్లీలు గుప్పెడు చొప్పున, నెయ్యి రెండు టీస్పూన్లు, యాలకుల పొడి చిటికెడు.

తయారీ: వెడల్పాటి పాత్రలో మరమరాలు జీడిపప్పు, పల్లీలను వేయించుకోవాలి, చల్లారిన తర్వాత మిక్సీలో వేసి పిండి చేయాలి. పాలల్లో బెల్లం పొడివేసి కరగనివ్వాలి. తర్వాత మరమరాలు, యాలకుల పొడి వేసి ఉండలు లేకుండా గట్టిగా కలపాలి. ఈ మిశ్రమాన్ని నెయ్యి రాసిన గిన్నెలో వేసుకుని ముక్కలు కోసుకోవాలి. ఈ స్వీటు చేసుకునేటప్పుడు కొంచెం పిండిని పక్కన పెట్టుకుంటే మంచిది. మిశ్రమం పల్చగా అయితే దాన్ని కలపొచ్చు. పిండి అయితే బాగా పాలు పోసుకోవచ్చు. కొబ్బరి తురుము వేసుకున్నా రుచిగా ఉంటుంది. బెల్లంతోనే కాకుండా పంచదార పొడితోనూ చేసుకోవచ్చు..

## ముంత మసాలా ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, కార్న్ ఫ్లేక్స్ అరకప్పు, పల్లీలు పావుకప్పు, ఉల్లిపాయ ఒకటి, టొమాటో ఒకటి, పచ్చిమిర్చి రెండు, కొత్తమీర తురుము రెండు టేబుల్ స్పూన్లు, కారం రెండు టీస్పూన్లు, ధనియాల పొడి టీస్పూన్, వేయించిన జీలకర్ర పొడి టీస్పూన్ , చాట్ మసాలా టీస్పూన్, నూనె వేయించడానికి సరిపడా, ఉప్పు తగినంత, నిమ్మరసం టీస్పూన్.

**తయారీ:** ఉల్లిపాయ, టొమాటోలను సన్నగా తరిగి పక్కన పెట్టుకోవాలి. కడాయిలో మరమరాలు వేసి మంటను మధ్యస్థంగా ఉంచి.. రెండు నిమిషాలపాటు వేయించి పక్కన ఉంచాలి. ఇలాచేస్తే మరమరాలు కరకరలాడుతూ ఉంటాయి. కడాయిలో నూనె పోసి వేడిచేసి కార్న్ ఫ్లేక్స్ వేయించి టిష్యూ పేపర్ మీద పెట్టుకోవాలి. బాగా వేడెక్కిన తర్వాత నూనెను వేయించాలి. సరిగ్గా కాకపోతే ఎక్కువ నూనె పీల్చేస్తాయి. ఇప్పుడు పల్లీలు కూడా వేసి వేయించాలి. వేయించి పెట్టుకున్న మరమరాల్లో కార్న్ ఫ్లేక్స్, పల్లీలు, ఉల్లిపాయలు, టొమాటో ముక్కలు కలపాలి. తర్వాత పచ్చిమిర్చి, కొత్తిమీర తరుగు, ధనియాల పొడి, వేయించిన జీలకర్ర పొడి, కారం, ఉప్పు, కొద్దిగా నూనె: వేయించి పెట్టుకున్న పల్లీలు వేయాలి. చివరగా ఉల్లిపాయ ముక్కలు, కొద్దిగా కొత్తిమీర తరుగు వేసి బాగా కలిపి పైననిమ్మరసం చల్లుకుంటే చాలా బాగుంటుంది. చట్నీతో తింటే ఇవి చాలా బాగుంటాయి.

## దోశ ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, బొంబాయి రవ్వ కప్పు, పెరుగు అరకప్పు, బేకింగ్ పౌడర్ అర టీస్పూన్, ఉప్పు రుచికి సరిపడా, నూనె తగినంత.

తయారీ: మరమరలను నీళ్లలో, బొంబాయి రవ్వను పెరుగులో పదినిమిషాల చొప్పున నానబెట్టాలి. తర్వాత మరమరలను ఫిల్టర్‌లో వేసి నీళ్లు లేకుండా వడకట్టాలి. ఇప్పుడు మరమ రాలు, పెరుగులో నానబెట్టిన బొంబాయి రవ్వలో కొన్ని నీళ్లు పోసి మిక్సీలో వేసి మెత్తగా పిండి పట్టాలి. దీంట్లో ఉప్పు, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. బేకింగ్ పౌడర్ లేకపోతే బేకింగ్ సోడానైనా తీసుకోవచ్చు. బేకింగ్ పౌడర్ను నీళ్లలో కలిపితే పిండిలో బాగా కలుపుతుంది. ఇప్పుడు పెనానికి నూనె రాసి గరిటెడు పిండితో దోశ పోసి పైన మూత పెట్టాలి. ఒకవైపు ఎర్రగా వేగిన తర్వాత తీసేయాలి. దోశ కరకరలాడుతూ ఉండాలంటే పిండిని మరింత పల్చగా చేసుకోవాలి. ఈ పిండితో స్పాంజి లా మెత్తగా లేదా కరకరలాడేలా దోశ వేసుకోవచ్చు. ముందు రోజు మిన ప్పప్పు, బియ్యం నానబెట్ట డం లాంటివి ఏమీ లేకుండా ఇలా. సులువుగా దోశల ను సిద్ధం చేసు కోవచ్చు. పల్లీ లేదా కొబ్బరి

## మిక్చర్ ..



**కావలసినవి:** మరమరాలు రెండు కప్పులు, పసుపు పావు టీస్పూన్, పల్లీలు అరకప్పు, నూనె వేయించడానికి సరిపడా, ఉప్పు తగినంత, కారం టేబుల్ స్పూన్, కరివేపాకు నాలుగు రెబ్బలు, వేయించిన జీలకర్ర పొడి అరటీస్పూన్, నిమ్మరసం టేబుల్ స్పూన్, =ది పంచదారపొడి పావుటీస్పూన్ ,

**తయారీ:** కడాయిలో నూనె పోసి వేడిచేసి పసుపు తర్వాత మరమరాలు వేసి ఎక్కువ మంట మీ కరకరలాడేలా వేయించాలి. వీటిని తీసి పక్కన పెట్టుకుని అదే నూనెలో పల్లీలు వేసి వేయించాలి. ఇప్పుడు కరివేపాకును వేయించి పక్కన పెట్టుకోవాలి. వెడల్పాటి గిన్నెలో మరమరాలు, పల్లీలు, జీలకర్రపొడి, కారం, ఉప్పు, నిమ్మరసం, కరివేపాకు, పంచదార పొడి వేసి బాగా కలపాలి. వేయించిన జీలకర్ర పొడి, పంచదార పొడుల వల్ల సరికొత్త రుచి వస్తుంది. ఇష్టమైతే దీంట్లో వేయించిన కొబ్బరి ముక్కలను కూడా కలపొచ్చు. గాలిచొరబడని డబ్బాలో పెట్టుకుంటే వారం రోజుల వరకూ నిల్వ ఉంటుంది.

## ఉగ్గాని..



**కావలసినవి:** మరమరాలు పావుకేజీ, ఉప్పు తగినంత, పచ్చిమిర్చి మూడు, కరివేపాకు రెండు రెబ్బలు. పొడి కోసం: మూడు ఎండుమిర్చి, వేయించిన శెనగపప్పు పావుకప్పు, ఎండుకొబ్బరిపొడి రెండు టేబుల్స్పూన్లు. తాలింపు కోసం: ఆవాలు, జీలకర్ర రెండు టీస్పూన్ల చొప్పున, ఎండుమిర్చి మూడు, ఉల్లిపాయలు తరుగు పావు కప్పు, టొమాటో తరుగు అరకప్పు, కారం అర టీస్పూన్, కరివేపాకు రెబ్బ ఒకటి, కొత్తమీర తరుగు గుప్పెడు.

**తయారీ:** మరమరలను నీళ్లలో వేసి నిమిషం తర్వాత పిండి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడే ఉప్పు కలిపితే మర మరలకు బాగా పడుతుంది. ఎండు మిర్చి, శెనగపప్పు, ఎండుకొబ్బరిపొడిని మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. పచ్చిమిర్చి, కరివేపాకును కచ్చాపచ్చాగా దంచుకోవాలి. పచ్చిమిర్చిని చిన్నముక్కల్లా కోయకుండా దంచితే రుచిగా ఉంటుంది. కడాయిలో నూనె పోసి వేడిచేసి ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి వేసి వేయించాలి. తర్వాత ఉల్లిపాయ తరుగు, కరివేపాకు జతచేసి రెండు నిమిషాలు వేయించాలి. ఇప్పుడు టొమాటో తరుగు, పసుపు వేయాలి. టొమాటో తరుగు మెత్తబడి, నూనె పైకి తేలేంతవరకూ వేయించి కారం కలపాలి. నానబెట్టిన మరమరాలు, తయారుచేసి పెట్టుకున్న పొడి, కొత్తమీర తురుము ఉప్పు కలిపి కాసేపు వేయించాలి. చివరిగా మిర్చీ లేదా అరటికాయబజ్జిని చిన్న ముక్కల్లా కోసుకుని కలిపితే రాయలసీమవాసులు ఎంతో ఇష్టంగా తినే ఉగ్గాని సిద్ధమవు తుంది. □

# దేవుడు తోడుగా ఉన్నాడు..

అంతర్వాణి



**'నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము,** దిగులుపడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడైయుండును' (యెహోషువ 1:9). ఈలోకంలో మనకెన్నో భయాలున్నాయి. నిత్యం ఏదో ఒక భయం మనల్ని వెంటాడుతూనే ఉంటుంది. లోకంలో పాపం రోజురోజుకు పెరిగిపోతున్నది. ఈ పాపపు లోకంలో మనల్ని మనం పరిశుద్ధపరచుకుంటూ జీవించడం నిజంగా ఒక సవాలుతో కూడిన విషయమే. ఎక్కడ చూసినా అవినీతి, అన్యాయం, మోసం, నేరాలు, ఘోరాలు, ప్రకృతి విపంతులు, యుద్ధాలు, పోరాటాలు..ఇలా ఒక్కటేమిటి నెమ్మదిగా జీవించే పరిస్థితులు కనిపించడం లేదు. అయినా మన దృష్టి దానిపై కాదుకాని, మనల్ని పిలిచిన నమ్మదగిన దేవుడివైపు ఉంచి, విశ్వాసంలో ముందుకు సాగిపోవాలి. మన దృష్టి అంతా భక్తిలో ఎదిగే విషయంలో తప్ప మరెందులోనూ ఉండకూడదు. ఎందుకంటే దేవుడే మనకు వాగ్దానం ఇచ్చాడు కదా! 'భయపడవద్దు', 'నిబ్బరంగా ఉండు', 'నేను నీకు తోడై ఉన్నాను' అని. దేవుడు ఎప్పుడు మనకు తోడై ఉంటాడు? మనం మన ఇష్టానుసారంగా జీవిస్తూ, దేవుడికి ఏమాత్రం ప్రాధాన్యత ఇవ్వకుండా ఉండే దేవుడు మనకు తోడుగా ఉండడు. మనం దేవుడిపై ఆధారపడి, ఆయన చిత్తానుసారంగా, దేవుడితో సహవాసం కలిగి జీవిస్తున్నప్పుడు తప్పకుండా దేవుడు మనకు తోడై ఉంటాడు. ఆయన తోడుగా లేకపోతే మనం చేస్తున్న ఏ పనిలోనూ విజయాన్ని సాధించలేం. లోకంలో మనకంటే జ్ఞానులు, ధన వంతులు, అందమైనవారు, గొప్ప వారెందరో ఉన్నారు. దేవుడు మనల్ని రక్షించాడు అంటే అది ఆయన కృప, కనికరం తప్ప మరొకటి లేదు. కాబట్టి విశ్వాసంగా జీవిస్తున్నవారు, దేనివిషయంలోనూ గర్వించకుండా, అందరిగురించి ప్రార్థించాలి. పరిస్థితులను బట్టి అధైర్యపడకుండా, తోడుగా ఉండే దేవుడికే మన విన్నపాలను తెలుపుతూ, పరిశుద్ధంగా జీవించేందుకు పోరాడాలి. మన పోరాటం బాహ్యమైనవాటి గురించి కాదుకానీ, ఉన్నత విలువలుగల ఆధ్యాత్మిక జీవితాన్ని కొనసాగించేందుకు పోరాడేవారంగా ఉండాలి. అట్టి కృపను దేవుడు మనకు అనుగ్రహించుగాక..

-పి.వాణిపుష్ప

## చెలి చిట్కాలు

★ బలహీనముగా వున్నవారు రాత్రిపూట వేడి అన్నములో వేడిపాలు పోసి తెల్లపాయలు ముక్కలుగాచేసి వేసి తోడుపోసి ఉదయాన్నే తినవలెను.

★ వేడి ఎక్కువగా వున్నవారు ఖర్జూరవుకాయ (ఎండినవి) కొట్లో దొరికేవి ప్రతిరాత్రి కాయలను ఒకగ్లాసుడు నీటిలో నానబెట్టి ఉదయమునసే ఆ నీరు త్రాగితే వేడి తగ్గును గుజ్జు తినండి.

★ మజ్జిగలో కలకండ మిరియాల చూర్ణము కలిపి పుచ్చుకొనిన ఉదర రోగములు తగ్గును.

★ వెల్లుల్లిపాయల రసమును ఒక పెద్ద ఉల్లిపాయను మెత్తగానూరి తేనెతో తాగించిన ఊపిరి గొట్టునొప్పి తగ్గును.

# ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ రద్దు




## పాకిస్థాన్ వక్రబుద్ధికి దిమ్మతిరిగే షాక్

### భారత్ అభ్యంతరంతో ఐసిసి కీలక నిర్ణయం

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీలో విషయంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ విషయంలో పాకిస్థాన్‌కు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) దిమ్మతిరిగే షాకిచ్చింది. భారత్ అభ్యతరాలతో పాక్ కుటిల యత్నాలకు చెక్ పెట్టింది. పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే) లో పాక్ క్రికెట్ బోర్డు (పిసిబి) నిర్వహించ తలపెట్టిన ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను క్యాన్సిల్ చేసింది. పాకిస్తాన్ వక్రబుద్ధిపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సంప్రదించడంతో ఐసిసి కీలక నిర్ణయం తీసుకుంది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీ అధికారిక షెడ్యూల్‌ను ఐసిసి ఇంకా ప్రకటించనప్పటికీ ఈ ట్రోఫీకి సంబంధించిన టూర్‌ను మాత్రం పాకిస్థాన్ మొదలు పెట్టింది.

ఈ క్రమంలోనే ట్రోఫీని ముందుగా పాకిస్తాన్‌కు పంపగా, పాక్ క్రికెట్ బోర్డు దేశ వ్యాప్త టూర్ షెడ్యూల్‌ను ప్రకటించింది. శనివారం (ఈ నెల 16వ తేదీ) నుండి ఇస్లామాబాద్‌లో ట్రోఫీ టూర్ ప్రారంభం కానున్నట్లు ప్రకటించింది. అయితే ఈ టూర్ షెడ్యూల్‌లో పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని స్కర్దు, హుంజా, ముజఫరాబాద్ ప్రాంతాలను పాక్ చేర్చడం వివాదానికి దారి తీసింది. భారత్‌ను కవ్వించేందుకే ఈ పిఓకె ప్రాంతంలో ట్రోఫీ టూర్‌ను నిర్వహిస్తోందనే అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.

కాగా ఛాంపియన్స్ ట్రోఫీ నిమిత్తం దాయాది దేశంలో టీమిండియా పర్యటించేది లేదని బిసిసిఐ ఇప్పటికే స్పష్టం చేసిన నేపథ్యంలో పాకిస్థాన్ ఈ రూపంలో తన వక్రబుద్ధిని బయటపెట్టింది. దీంతో పాకిస్థాన్ కుటిల యత్నాలపై భారత్ అలెర్ట్ అయింది. పాక్ దుర్భిద్దిని గుర్తించిన భారత్ సత్వరమే స్పందించి ఐసిసి ముందు అభ్యంతరాలను వ్యక్తం చేసింది.

దీనికిపై వెంటనే రియాక్ట్ అయిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ టూర్‌ను రద్దు చేసింది. దాంతో అంతర్జాతీయ వేదికలపై పాకిస్థాన్ పరువు పోయినట్లయింది. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను పాకిస్థాన్‌లోని లాహోర్, రావల్పిండడి, కరాచీ వేదికగా నిర్వహించాల్సి ఉంది. అయితే సరిహద్దు తగాదాలు, ఘర్షణ వాతావరణ నేపథ్యంలో భారత్ ప్రభుత్వం పాక్ పర్యటనకు అనుమతి నిరాకరించడంతో ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేదే లేదని ఐసిసికి బిసిసిఐ తేల్చి చెప్పింది. అదే సమయంలో హైబ్రిడ్ పద్దతిలో నిర్వహిస్తే టోర్నీలో పాల్గొనేందుకు సిద్ధంగా ఉన్నామని బిసిసిఐ స్పష్టం చేసింది.

అయితే పాకిస్థాన్ ప్రభుత్వ సలహాతో హైబ్రిడ్ పద్దతి అంగీకరించేది లేదని పిసిబి మొండిగా వ్యవహారిస్తోంది.

ఫలితంగా ఛాంపియన్స్ ట్రోఫీ షెడ్యూల్ ప్రకటనలో జాప్యం జరుగుతోంది.



## చిత్తుగా ఓడిన పాకిస్థాన్

### మరో మ్యాచ్ ఉండగానే టి20 సీరిస్ ఆస్ట్రేలియా కైవసం

**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌ను ఆస్ట్రేలియా మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకుంది. తొలిమ్యాచ్‌లో నెగ్గిన ఆసిస్ శనివారం జరిగిన రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. సిడ్నీ వేదికగా జరిగిన ఈ రెండో టీ20లో ఆస్ట్రేలియా 13 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 147 పరుగులు చేసింది. మాథ్యూ షార్ట్ 32 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, జేక్ ప్రేజర్ 20 పరుగులు, మ్యాక్స్‌వెల్ 21 పరుగులు, స్టోయినిస్ 14 పరుగులు, టీమ్ డేవిడ్ 18 పరుగులు, ఆరోన్ హార్డీ 28 పరుగులతో రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ బౌలర్లలో హారీస్ రౌఫ్ 4/22, అబ్బాస్ అఫ్రిది 3/17, సూఫియాన్ ముఖీమ్ 2/21తో ఆసిస్ పతనాన్ని శాసించారు. అనంతరం నామమాత్రపు లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన పాకిస్థాన్ 19.4 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటై లక్ష్యానికి 14 పరుగుల దూరంలో నిలిచిపోయింది. ఆసిస్ బౌలర్ స్పెన్సర్ జాన్సన్ 5 వికెట్లు తీసి పాక్ ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చాడు. మరో ఎండ్‌లో జంపా 4 ఓవర్లలో కేవలం 19 పరుగులు మాత్రమే ఇచ్చాడు. బార్ట్‌లెట్ 4 ఓవర్లలో 18 పరుగులిచ్చి ఓ వికెట్ తీశాడు. ఇక పాకిస్థాన్ ఇన్నింగ్స్‌లో ఉస్మాన్ ఖాన్ 52 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, ఇర్ఫాన్ ఖాన్ 37తో నాటౌట్‌గాను, మొహమ్మద్ రిజ్వాన్ 16 రుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు. బాబర్ అజమ్ 3 పరుగులు, ఫర్హాన్ 5 పరుగులు, అబ్బాస్ అఫ్రిది 4 పరుగులు, హారీస్ రోఫ్ 2 పరుగులకే ఔట్‌కాగా, నసీం షా, అఘా సల్మాన్, షాహీన్ అఫ్రిది, నసీం షా, సుఫియాన్ ముఖీమ్‌లు ఒక్కటి కూడా చేయకుండా ఔటయ్యారు. ఈ గెలుపుతో ఆస్ట్రేలియా 2-0 తేడాతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. ఇక నామమాత్రపు మూడో టీ20 హోబర్ట్ వేదికగా ఈ నెల 18న జరగనుంది.

## చివరి లీగ్‌లో గెలిచిన
# బోపన్న, ఎబ్డెన్ జోడీ



**న్యూఢిల్లీ:** భారత్ టెన్నిస్ దిగ్గజం రోహన్ బోపన్న 2024 సీజన్‌ను విజయంతో ముగించాడు. సీజన్ ముగింపు టోర్నమెంట్ అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి) ఫైనల్స్‌లో బోపన్న- ఆస్ట్రేలియాకు చెందిన మాథ్యూ ఎబ్డెన్ జోడీ తమ చివరి లీగ్ మ్యాచ్‌లో గెలిచింది. బాబ్ బ్రయాన్ గ్రూప్‌లో వరుసగా 2 మ్యాచ్‌ల్లో ఓడి సెమీ ఫైనల్స్ రేసు నుండి నిష్క్రమించిన బోపన్న-ఎబ్డెన్ ద్వయం ఈ మ్యాచ్‌లో 7-5, 6-7 (6/8), 10-7తో సూపర్ టైబ్రేక్‌లో జర్మనీకి చెందిన కెవిన్ క్రావిట్జ్-టిమ్ ప్యూట్జ్ జంటను ఓడించింది. ఈ క్రమంలో బోపన్న ఎటిపి ఫైనల్స్ టోర్నీలో విజయం సాధించిన అతి పెద్ద వయస్కుడిగా (44 ఏళ్ల 8 నెలలు) రికార్డు నెలకొల్పాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో నెగ్గిన క్రావిట్జ్-ప్యూట్జ్ జోడీ ఇప్పటికే సెమీ ఫైనల్‌కు చేరుకుంది.

## బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ..
### టీమిండియా తుది జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో భారత్ ఈ నెల 22 నుండి తొలి టెస్టు ఆడనుంది. పెర్త్ వేదికగా జరగనున్న ఈ టెస్టు మ్యాచ్‌కు భారీ హైప్ నెలకొంది. విదేశాల్లో కుర్రాళ్లతో మ్యాచ్ ఆడుతుండటంతో భారత్ మాజీ హెడ్‌కోచ్ రవి శాస్త్రి తన స్లేయింగ్ 11ను ప్రకటించాడు. రోహిత్ శర్మ తొలి టెస్టుకు దూరం కావడంతో ఓపెనర్లుగా శుభమాన్ గిల్, యశస్వి జైస్వాల్‌ను ఎంపిక చేశాడు. ఫాస్ట్ బౌలర్లుగా బుమ్రా, ఆకాశ్‌దీప్, సిరాజ్‌లను ఎంపిక చేశాడు. కాగా ఆస్ట్రేలియాతో తలపడే టీమిండియా తుది జట్టులో శుభమన్ గిల్, యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా/ వాషింగ్టన్ సుందర్, నితీశ్‌రెడ్డి, జస్ప్రిత్ బుమ్రా, ఆకాశ్‌దీప్, మహ్మద్ సిరాజ్ ఉన్నారు.

# చెస్ టోర్నీలో రన్నరప్‌గా ప్రజ్ఞానంద



**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ ఇండియా ర్యాపిడ్ టోర్నమెంట్ ఓపెన్ విభాగంలో భారత్ గ్రాండ్ మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద రన్నరప్‌గా నిలిచాడు. 10 మంది గ్రాండ్ మాస్టర్ల మధ్య 9 రౌండ్ల పాటు జరిగిన ఈ టోర్నీలో ప్రజ్ఞానంద, అమెరికాకు చెందిన సో వెస్లీ 5.5 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచారు. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్స్‌ను వర్గీకరించగా, ప్రజ్ఞానందకు 2వ స్థానం, సో వెస్టీకి 3వ స్థానం లభించాయి. నార్వే దిగ్గజం మాగ్నస్ కార్లసన్ 7.5 పాయింట్లతో ర్యాపిడ్ టోర్నీ ఛాంపియన్‌గా నిలిచాడు. అలాగే భారత్ గ్రాండ్ మాస్టర్లు నిహాల్ సరీన్ 4 పాయింట్లుతో 6వ ర్యాంక్‌లో, ఇరిగేసి అర్జున్ 3.5 పాయింట్లతో ఎనిమిదో ర్యాంక్‌లో, విదిత 3 పాయింట్లతో 9వ ర్యాంక్‌లో, ఎస్ఎల్ నారాయణన్ 3 పాయింట్లుతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు. ఇక ఇదే టోర్నమెంట్ మహిళల ర్యాపిడ్ విభాగంలో భారత్ యువ క్రీడాకారిణి వంతిక అగస్వాల్ 5 పాయింట్లతో 3వ స్థానంలో నిలిచింది. 7.5 పాయింట్లతో రష్యాకు చెందిన అలెక్సాండ్రా గొర్యాక్‌చినా ఛాంపియన్‌గా అవతరించింది. 5.5 పాయింట్లతో జార్జియాకు చెందిన నానా జాగ్ నిడ్జే 5.5 పాయింట్లతో రన్నరప్‌గా నిలిచింది. భారత్‌కే చెందిన ద్రోణవల్లి హారిక 4.5 పాయింట్లుతో 5వ ర్యాంక్‌లోను, దివ్యవ దేశ్‌ముఖ్ 3.5 పాయింట్లతో 7వ ర్యాంక్‌లో, వైశాలి 3.5 పాయింట్లతో 8వ ర్యాంక్‌లోను, కోనేరు హంపి 3 పాయింట్లతో చివరిదైన 10వ ర్యాంక్‌లో నిలిచారు.

# గంటకు రూ.225 కోట్ల పన్ను వసూళ్లు


**న్యూఢిల్లీ, నవంబరు 16:** దేశంలోని పన్ను చెల్లింపుదారులందరూ తమ బాధ్యతను చక్కగా నిర్వర్తిస్తున్నారు. ప్రతి సంవత్సరం పన్ను చెల్లింపు దారులు పన్నులు చెల్లించే విషయంలో నిరంతరం రికార్డులు సృష్టిస్తున్నారు. లెక్కల విషయానికొస్తే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 224రోజుల్లో ప్రతి గంటకు సగటున 225 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. అలా ఆ 7నెలల 10రోజుల్లో 12 లక్షల కోట్లకుపైగా పన్ను జమ అయింది. ఇందులో రూ.5 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ పన్ను, రూ.6.50 లక్షల కోట్లకు పైగా నాన్‌కార్పొరేట్ పన్నులు ఉన్నాయి. ఈ సంవత్సరం ప్రభుత్వ ఖజానాలో ఎన్ని రూపాయలు జమ అయ్యాయో తెలుసుకుందాం. ఈయేడాది పన్ను వసూళ్లు 15శాతానికిపైగా పెరిగాయి.




ఈ సంవత్సరం ఏప్రిల్ 1, నవంబర్ 10మధ్య, భారతదేశంలో నికర ప్రత్యక్షపన్ను వసూళ్లు 15.41శాతం పెరిగాయి. అంటే, ఇది 12.11 లక్షల కోట్ల రూపాయలకు చేరుకుంది. సెంట్రల్‌బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సిబిడిటి) అందించిన సమాచారం ప్రకారం, ఇందులో నికర కార్పొరేట్ పన్ను రూ. 5.10 లక్షల కోట్లు. అలాగే నాన్‌కార్పొరేట్ పన్ను రూ. 6.62 లక్షల కోట్లు. అంటే వ్యక్తులు, హెచ్‌యుఎఫ్‌లు, సంస్థలు చెల్లించే పన్నులు ఉన్నాయి. గణాంకాల ప్రకారం, ఏప్రిల్ నుండి నవంబర్ 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 21.20 శాతం పెరిగి రూ.15.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ కాలంలో రూ.2.92 లక్షల కోట్ల రీఫండ్‌లను ప్రకటించారు. ఇది ఏడాది క్రితం కంటే 53 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత, నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు (కార్పొరేట్, నాన్‌కార్పొరేట్, ఇతర పన్నులతో కలిపి) దాదాపు రూ. 12.11 లక్షల కోట్లు. 10.49 లక్షల కోట్లు అంటే గత ఆర్థిక సంవత్సరం కంటే 15.41 శాతం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం రూ. 22.12 లక్షల కోట్లు వసూలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం కంటే ఇది 13 శాతం ఎక్కువ. 2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం మొత్తం పన్ను ఆదాయాన్ని రూ.34.4 లక్షల కోట్లకు ప్రభుత్వం సవరించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ అంచనా కంటే దాదాపు 1 లక్ష కోట్ల రూపాయలు ఎక్కువ. 2025 ఆర్థిక సంవత్సరానికిగాను ప్రభుత్వం 11.7 శాతం పెరుగుదలతో 38.4 లక్షల కోట్ల బడ్జెట్‌ను రూపొందించింది. పన్నుల ద్వారా రాబడి లక్ష్యం ఆదాయపు పన్నులో 16.1 శాతం పెరుగుదలను నమోదు చేసింది.

# ఎలక్ట్రిక్ వాహనాల సేల్స్ రయ్..రయ్

**ముంబై, నవంబరు 16:** ఎలక్ట్రిక్ వాహనాలు భారత్‌మార్కెట్లో తమదైన ముద్ర వేయడం ప్రారంభించాయి. గత అక్టోబరులో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ స్కూటర్ లేదా మోటార్ సైకిల్ ఎలక్ట్రిక్ వాహనాలు భారత మార్కెట్లో తమదైన ముద్ర వేయటం ప్రారంభించాయి. గత అక్టోబర్‌లో పండుగ సీజన్‌లో ఎలక్ట్రిక్ వాహనాలు రికార్డుస్థాయిలో అమ్మకాలు, ఎలక్ట్రిక్ కార్ లేదా ట్రైసైకిల్, ఎలక్ట్రిక్ కమర్షియల్ బ్యాటరీతో నడిచే వాహనాలు విస్తృతంగా కొనుగోలు చేస్తున్నారు. అందుకే గత నెలలో దాదాపు 2.18 లక్షల ఎలక్ట్రిక్ వాహనాలు అమ్ముడయ్యాయి. గత నెలలో 1.39 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్మకాలు అక్టోబర్ 2024లో, భారతదేశంలో ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల విభాగంలో 1,39,159 వాహనాలు విక్రయాలు జరిగాయి. యేడాది క్రితం అక్టోబర్ 2023 లో విక్రయించిన 75,165 యూనిట్లతో పోలిస్తే ఇది 85 శాతం పెరిగింది. అదే సమయంలో సెప్టెంబర్ 2024లో భారత మార్కెట్లో 90 వేల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు విక్రయించారు. అంటే వారి విక్రయాల్లో నెలవారీ 55 శాతం పెరుగుదల భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ఎలక్ట్రిక్ స్కూటర్లను విక్రయిస్తున్నాయి కంపెనీలు. గత నెలలో పండుగ సీజన్‌లో భారత మార్కెట్‌లో 67,171 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు అమ్ముడయ్యాయి.




ఇది ఏటా దాదాపు 18 శాతం పెరగడం గమనార్హం. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు దాదాపు 7 శాతం పెరిగాయి. ఈ యేడాది సెప్టెంబర్‌లో 62,899 ఎలక్ట్రిక్ త్రీవీలర్లు విక్రయించబడ్డాయి. గత అక్టోబర్‌లో భారతదేశంలో 864 ఎలక్ట్రిక్ వాణిజ్య వాహనాలు విక్రయాలు జరిగాయి. ఇది ఏటా 50 శాతం పెరుగుదల. అదే సమయంలో, నెలవారీ అమ్మకాలు 1 శాతం పెరిగాయి. గత నెలలో భారత మార్కెట్లో 10,609 ఎలక్ట్రిక్ కార్లు అమ్ముడయ్యాయి. అక్టోబర్ 2023లో 7626 యూనిట్ల కంటే ఇది 39 శాతం ఎక్కువ. అదే సమయంలో సెప్టెంబర్‌లో కేవలం 5,873 ఎలక్ట్రిక్ కార్లు విక్రయించగా, గత నెలలో ఎలక్ట్రిక్ కార్ల అమ్మకాలు దాదాపు 81 శాతం పెరిగాయి.

# మైక్రోసాఫ్ట్‌ను టార్గెట్ చేసిన మస్క్..


**వాషింగ్టన్, నవంబరు 16:** చాటీపీటీని మాతృసంస్థ ఓపెన్ ఏఐ (ఓపెన్ అల్) సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ (సామ్ ఆల్ట్‌మన్)పై దావా వేసిన టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తాజాగా అందులోకి మైక్రోసాఫ్ట్‌ను లాగారు. గతంలో దావా వేసి ఉపసంహరించుకున్న ఆయన తాజాగా మైక్రోసాఫ్ట్ పేరు కూడా జోడించి మరోసారి దావావేసినట్లు. ఈ మేరకు కథనాలు వెలువడుతున్నాయి. ఎఐ మార్కెట్లో గుత్తాధిపత్యం సాధించేందుకు మైక్రోసాఫ్ట్, ఓపెన్ ఎఐ రెండు కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. మైక్రోసాఫ్ట్‌తో పాటు లింక్ సహ వ్యవస్థాపకుడు రీడ్ హాఫ్‌మన్, ఓపెన్ ఉఐ మాజీ బోర్డ్ మెంబర్, మైక్రోసాఫ్ట్ పీవీ డీ టెంపుల్టన్ పేర్లు చూపిస్తున్నాయి. 2022 నవంబరులో వచ్చిన ఓపెన్ ఎఐకి చెందిన చాట్‌జీపీటీ ఆరు నెలల్లోనే ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఆదరణ సంపాదించిన సంగతి తెలిసిందే. అయితే, 2015లో ఓపెన్ ఏఐను శామ్ అలమన్ బృందం స్థాపించినప్పుడు మాస్క్ అందులో పెట్టుబడులు పెట్టారు. 2018లో కంపెనీని వీడారు. ఆ తర్వాత 2019లో మైక్రోసాఫ్ట్ ఓపెన్ ఏఐలో 14 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టింది. ఈ మార్చి యేడాదిలో తొలిసారిగా శామ్ ఆల్ట్‌మాన్‌పై మాస్క్ దావా వేశారు. కంపెనీ స్థాపించినప్పుడు రాసుకున్న ఒప్పందాలను ఉల్లంఘిస్తున్నారంటూ అందులో భాగంగా జూన్‌లో ఆ దావాను ఉపసంహరించుకున్నారు. తాజాగా మరోసారి ఆ దావాను ప్రారంభించారు. మైక్రోసాఫ్ట్ పేరును కూడా చేర్చారు. ఈ రెండు కంపెనీలు పరస్పర ఒప్పందాలతో ఎఐ రంగంలో పోటీ లేకుండా చేయాలని చూస్తున్నాయి. దీంతో ఇతర కంపెనీలకు నిధులు కూడా రావడం లేదని తెలుస్తోంది. తన సొంత ఏఐఐ సంస్థ ఎక్స్‌ప్రెస్ఏఐకి కూడా నిధులు లభించడం కష్టంగా మారిందని తెలిసింది. ఈ యేడాది అక్టోబర్‌లో ఓపెన్ ఏఐ 6.6 బిలియన్ డాలర్ల నిధులు అందుకోగా మాస్క్ తన ఎక్స్‌ఐకు ఈ యేడాది మార్చిలో 6 బిలియన్ డాలర్ల సొంత నిధులను సమకూర్చారు.



# వాణిజ్యం

# వెయ్యి మందికి జనరల్ మోటార్స్ ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 16:** ప్రముఖ కార్ల తయారీ సంస్థ జనరల్ మోటార్స్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1,000 మంది ఉద్యోగుల నుండి తొలగించబడింది. ఉద్యోగాల కోటను ధ్రువపరుస్తూ జనరల్ మోటార్స్ ప్రకటన విడుదల చేసింది. కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఉంది. విద్యుత్ వాహనాల వృద్ధి కొనసాగుతుండడంతో ఈ అదనపు పెట్టుబడులు అవసరం. ఈ నేపథ్యంలో ఖర్చులు తగ్గించేందుకు కంపెనీ ప్రయత్నించిందని స్పష్టం చేసింది. భవిష్యత్తులో విద్యుత్ వాహనాలకు భారీ గిరాకీ ఏర్పడనుంది. వాటి తయారీ, వాడే సాఫ్ట్‌వేర్‌కు అధికంగా ఖర్చు చేయాల్సి ఉంటుంది. వచ్చే ఏడాదిలోపు కంపెనీ వ్యయాలను రెండు బిలియన్ డాలర్లు (రూ.16,884 కోట్లు) నుంచి నాలుగు బిలియన్ డాలర్లు(రూ.33,768 కోట్లు) వరకు తగ్గించుకోవాలని నిర్ణయించుకున్నాం. ఈ పోటీలో గెలవాలంటే వేగంగా వాటిని అమలు చేయాలి. నిర్వహణ వ్యయాలను తగ్గించుకుని, సామర్థ్యాల వినియోగాన్ని పెంచుకోవాలి. ఖర్చుల తగ్గింపులో భాగంగానే ఉద్యోగుల తొలగింపు నిర్ణయం తీసుకున్నాం అని కంపెనీ ప్రకటనలో విడుదల చేసింది. ఆగస్టులో ఉద్యోగుల క్రమబద్ధీకరణ పేరుతో సాఫ్ట్‌వేర్‌తో పనిచేసి



1,000 కంటే ఎక్కువ మంది సిబ్బందిని గతంలో జనరల్ మోటార్లు తొలగించారు. సెప్టెంబర్‌లో కాన్సాస్ తయారీ కర్మాగారంలో దాదాపు 1,700 మంది ఉద్యోగులకు లేఆఫ్స్ ప్రకటించింది. 2023లో దాదాపు ఐదుమంది ఉద్యోగులను తొలగించారు.

# భారత్‌లో సిఎల్ఎస్ఏ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, నవంబరు 16:** అంతర్జాతీయ బ్రోకరేజీసంస్థ సీఎల్ఎస్ఏ భారత్లో పెట్టుబడులు పెంచేందుకు ఆసక్తి చూపుతోంది. అక్టోబర్‌లో చైనా మార్కెట్లో దాదాపు ఐదు శాతం ఇన్వెస్ట్‌మెంట్ పెంచినట్లు కంపెనీ ప్రకటించింది. అదే సమయంలో భారత్‌లో 20 శాతంగా ఉన్న పెట్టుబడులను 10 శాతం తగ్గించింది. కానీ రానున్న రోజుల్లో భారత్‌లో తిరిగి పెట్టుబడులను పెంచబోతున్నట్లు సీఎల్ఎస్ఏ ఊహించింది. అమెరికాఅధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విజయం సాధించడంతో అమెరికాచైనా వాణిజ్య సంబంధాలు పరిమితంగానే ఉంటాయని సీఎస్ఎస్ఏ అంచనా వేస్తుంది. దాంతో చైనాకు ఇబ్బందులు తప్పవనే వాదనలు న్నాయి. కాబట్టి చైనాలో పెట్టుబడులు పెట్టడానికి అంతగా ఆసక్తి చూపించడం లేదు. చైనా ఆర్థిక వృద్ధిలో ఎగుమతులే ప్రధానపాత్ర పోషిస్తాయి. అలాంటిది ట్రంప్ రాకతో వీటిపై తీవ్ర ప్రభావం పడుతుందని సీఎల్ఎస్ఏఏ విశ్లేషిస్తుంది. అమెరికా-చైనాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రతరం కావొచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దానితో అక్కడి కంటే మెరుగైన ఆర్థిక వాతావరణ పరిస్థితులు భారత్వపు సీఎల్ఎస్ఏ మొగ్గు చూపుతుంది. ఇటీవలి కాలంలో విదేశీ మదుపర్లు భారత స్టాక్ మార్కెట్ల నుంచి రోజు సరాసరి రూ.3000 కోట్లు ఉపసంహరించుకుంటున్నారు. గత నెల నుంచి దాదాపు రూ.1.14 లక్షల కోట్ల పెట్టుబడులను వెనక్కి తీసుకున్నారు. ఈ నేపథ్యంలో భారత మార్కెట్లు కొంత ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఇది సీఎల్ఎస్ఏ వంటి పెట్టుబడిదారులు భారత మార్కెట్ పై ఆసక్తి చూపేందుకు అవకాశం కల్పిస్తారని నిపుణులు అంచనా వేస్తున్నారు.



# పండుగల్లో 42,88,248 వెహికిల్ సేల్స్

**ముంబై, నవంబరు 16:** దేశవ్యాప్తంగా పండుగల సీజన్‌లో వాహనాల అమ్మకాలు జోరుగా సాగాయి. ఈ యేడాది 42 రోజులపాటు సాగిన ఫెస్టివల్ పీరియడ్‌లో అన్ని విభాగాల్లో కలిపి ఏకంగా 11.76శాతం వృద్ధితో 42,88,248 యూనిట్లు రోడ్డెక్కాయి. పండుగల సీజన్‌లో కస్టమర్లకు చేరిన వాహనాల సంఖ్య 3837,040 యూనిట్లు, పెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ (ఎస్ఏడీఏ) ప్రకారం, ఒడిశాలో తుఫాను, దక్షిణాదిన అకాల వర్షాలతో పరిశ్రమల అంచనాలను చేరుకోలేకపోయింది. అన్నీ అనుకూలిస్తే పండుగల సీజన్‌లో పరిశ్రమ 45 లక్షల యూనిట్ల మార్కును చేరుకుంటుందని భావించింది. కాగా, ఈ ఏడాది పండుగల సీజన్‌లో సాక్షియంజర్ వాహనాల రిటైల్ విక్రయాలు 7 శాతం పెరిగి 6,03,009 యూనిట్లు నమోదయ్యాయి. బలమైన గ్రామీణ డిమాండ్ నేపథ్యంలో టూవీలర్స్ అమ్మకాలు 14 శాతం దూసుకెళ్లి 33,11,325 యూనిట్లను తాకాయి. వాణిజ్య వాహనాల రిటైల్ సేల్స్ ఒకశాతం పెరిగి 1,28,738 యూనిట్లు, త్రిచక్ర వాహనాలు 7 శాతం అధికమై 1,59,960 యూనిట్లకు ఎగశాయి. ట్రాక్టర్ల విక్రయాలు 2 కాలం క్షీణించి 85,216 యూనిట్లకు పడిపోయాయి అని ఫెడరేషన్ వివరించింది. క్యాలెండర్ సంవత్సరం ముగియడానికి ఇంకా ఒకటిన్నర నెలలు మిగిలి ఉన్నందున 2024 స్టాకు విక్రయించడంపై దృష్టి పెట్టాలని తయారీ సంస్థలను ఏడీఏ కోరింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.